శుక్రవారం
10-05-2024
విజయవాడ ప్రచురణ
సంపుటి : 72, సంచిక : 318
పేజీలు : 16+టాబ్లాయిడ్, వెల: రూ.5.00
Simultaneously published from Vijayawada, Hyderabad, Visakapatnam, Kurnool, Tirupathi, Karimnagar, Khammam

www.visalaandhra.com
స్థాపితం : 1952

విశాలాంధ్ర

VISALAANDHRA Regd No.VJ/042/2021-23
అక్షరాక్షరం అభ్యుదయం

ఫలితాలు మోదీకి అర్థమయ్యాయి: పవార్

ముంబై: లోక్‌సభ ఎన్నికల్లో తొలి మూడు దశల పోలింగ్ అనంతరం ప్రధాని నరేంద్ర మోదీకి పరిస్థితి పూర్తిగా అర్థమైందని శరద్ పవార్ అన్నారు. మూడు దశల పోలింగ్‌లో ప్రతికూల పవనాలను మోదీ పసిగట్టారని, అందుకే ఆయన ప్రచార పర్వంలో మార్పు కనిపిస్తోందని చెప్పారు. మహారాష్ట్రలో ఎంవీఏ కూటమికి 30 నుంచి 35 స్థానాలు లభిస్తాయని పవార్ ఆశాభావం వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని సతారాలో పవార్ గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లోక్‌సభ పోరులో కాషాయ పార్టీకి భంగపాటు తప్పదని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎంవీఏ అభ్యర్థులు మంచి మెజారిటీతో ఘన విజయం సాధిస్తారని పేర్కొన్నారు. కాషాయ కూటమికి ఈ ఎన్నికల్లో భంగపాటు తప్పదని జోస్యం చెప్పారు.

తప్పనిసరిగా ఓటు వేద్దాం.. ధృడమైన ప్రజాస్వామ్యానికి బాసటగా నిలుద్దాం..
ఓటు వేయడం మనందరి బాధ్యత
పి.వి. సింధు
బ్యాడ్మింటన్ ఒలింపిక్ క్రీడాకారిణి
రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్

ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడానికి
QR కోడ్‌ను స్కాన్ చేయండి
ఎన్నికల పర్వం దేశానికి గర్వం
ఎన్నికల తేది : 13 మే, 2024
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

కేజ్రీవాల్ బెయిల్‌పై ఉత్కంఠ

- ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కు కాదన్న ఈడీ
- నేడు సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ: మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ జారీపై సుప్రీంకోర్టు శుక్రవారం ఉత్తర్వులు వెలువరించనుంది. అయితే, కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వాలనడాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) వ్యతిరేకించింది. ఎన్నికల ప్రచారం ప్రాథమిక హక్కు కాదని తెలిపింది. ఈ మేరకు ఈడీ డిప్యూటీ డైరెక్టర్ భానుప్రియ గురువారం కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేశారు. 'ఎన్నికల

- మిగతా 2 లో

ఏపీలో హోరా హోరీ

- పతాకస్థాయికి ఎన్నికల ప్రచారం
- అన్ని పార్టీల అగ్ర నేతల విస్తృత పర్యటనలు
- వైసీపీ, ఎన్‌డీఏకు ముచ్చెమటలు పట్టిస్తున్న ఇండియా కూటమి
- నేడు విజయవాడ, గుంటూరు నగరాల్లో 'ఇండియా' సభలు
- హాజరుకానున్న ఖర్గే, రాజా, ఏచూరి
- నేడు ఒకేరోజు 5 సభల్లో చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో–అమరావతి : సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి ముగింపు ఘడియలు సమీపిస్తుండటంతో రాష్ట్రంలో ఆయా పార్టీల అభ్యర్థుల ప్రచారం పతాకస్థాయికి చేరింది. ఇంటింటి ప్రచారాలు, ప్రదర్శనలు, ఆయా పార్టీల అధినేతల రోడ్ షోలు, బహిరంగ సభలు, మోటారు సైకిళ్ల ర్యాలీలు, మైకుల ధ్వనితో ప్రచారం హోరెత్తుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున సీఎం జగన్ రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు నిర్వహిస్తున్నారు. తనను చూసి ఓటెయ్యాలని, మీ ఇంట్లో మేలు జరిగిందని భావిస్తే దీవించాలని కోరుతున్నారు. 2019 ఎన్నికల మేనిఫెస్టో 99 శాతం అమలు చేసి ధైర్యంగా ఓటు అడుగుతున్నానని చెబుతున్నారు. మరోపక్క గతంలో ఏ ఒక్క వాగ్దానాన్నీ అమలు చేయకుండానే, మరలా ఇప్పుడు అలవికాని హామీలతో మిమ్మల్ని మోసగించేందుకు వస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఎన్‌డీఏ కూటమి తరపున టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్

- మిగతా 2 లో

చలో ఆంధ్రా!

- తరుముకొస్తున్న ఎన్నికల గడువు
- ఎన్‌ఆర్‌ఐలు, ఇతర రాష్ట్రాల ఓటర్ల క్యూ
- విమాన, బస్సుల సదుపాయం
- ముందస్తు హోటళ్ల బుకింగ్
- ఎన్‌డీఏ, వైసీపీ పోటాపోటీగా ఏర్పాట్లు

2లో

మత విభజనకు మోదీ కుట్ర

ఈఏసీ-పీఎం పత్రంపై డి.రాజా విమర్శ

న్యూఢిల్లీ: జనాభాపై ఈఏసీ–పీఎం పత్రం ద్వారా మతపరమైన విభజన సృష్టించేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా విమర్శించారు. 1950–2015 మధ్య భారతదేశంలో హిందువుల జనాభా వాటా తగ్గిందని పేర్కొన్న నివేదికను అడ్డుపెట్టుకొని... బీజేపీ మతపరమైన విభజనకు ప్రయత్నిస్తోందని ఆయన గురువారం అన్నారు. జన గణన చేపట్టనందుకు కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తూ... ప్రధానమంత్రి ఆర్థిక

- మిగతా 2 లో

ఎర్రదండు కదిలింది

- తిరుపతిలో సీపీఐ భారీ రోడ్ షో
- మురళిని గెలిపించాలని నేతల విజ్ఞప్తి

విశాలాంధ్ర–తిరుపతి: తిరుపతిలో ఎర్రదండు కదిలింది. వందలాది మంది ఎరుపు రంగు దుస్తులు ధరించి ముందుకు సాగుతుంటే... వీధులన్నీ అరుణార్ణవమయ్యాయి. ఈ ఎరుపును చూసిన తిరుపతివాసులు ప్రజల్లో ఇంత చైతన్యం వచ్చిందా అని నివ్వెరపోయారు. కంకి, కొడవలి గుర్తు ఉన్న ఎర్రజెండాలు చేతబట్టి... గజ్జె కట్టి... డప్పు కొడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సభ్యులు విప్లవ గీతాలు ఆలపిస్తుంటే...మనమూ వారితో కలుద్దామా అనే భావన ఏర్పడింది. ఈ ఎరుపు మార్పునకు సంకేతంగా ప్రజలు అభివర్ణించారు. ఇండియా కూటమి అభ్యర్థిగా భారత కమ్యూనిస్టు పార్టీ తరపున పి.మురళి తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. మురళి విజయాన్ని కాంక్షస్తూ సీపీఐ అధ్వర్యంలో తిరుపతి నగరంలో గురువారం భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన అన్నారావు కూడలి నుంచి ప్రారంభమైంది. టీటీడీ పరిపాలన భవనం, వీవీమహల్ రోడ్, పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మీదుగా కొర్లగుంట కూడలి వరకు ఈ ప్రదర్శన నిర్వహించారు. తిరుపతి వాసులతో పాటు కమ్యూనిస్టు పార్టీ నేతలు వందలాది మంది ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథరెడ్డి

- మిగతా 2 లో

మోదీ మైండ్‌గేమ్ రాజకీయాలు

- ఇండియా కూటమితోనే రాజ్యాంగ పరిరక్షణ
- అవినీతిపరుడు జగన్ ను అరెస్టు చేయాలి
- మోదీ, చంద్రబాబు, జగన్ ముగ్గురూ దొంగలే
- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

విశాలాంధ్ర–తిరుపతి: "ఓటమి భయంతోనే నరేంద్రమోదీ మైండ్ గేమ్, దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడు. అయోధ్య రాముని వదలి... మంగళసూత్ర రాజకీయాలకు తెరదీశాడు. 400సీట్లు ఇస్తే భారత రాజ్యాంగం మార్చేందుకు మోదీ కుట్ర చేస్తున్నాడు. భారత రాజ్యాంగ పరిరక్షణ ఇండియా కూటమితోనే సాధ్యం. జగన్ పెద్ద అవినీతి పరుడని ప్రధానమంత్రి హోదాలో చెప్పారు. అలాంటపుడు జగన్ ను ఎందుకు అరెస్టు చేయలేదు? జగన్ ను అరెస్టయినా చేయాలి... లేదా మోదీ ఆయనకు క్షమాపణ అయినా

- మిగతా 2 లో

లోక్‌సభ ఎన్నికల్లో అమెరికా జోక్యం

2లో

ఇదీ లోకం!

ముస్లింలకు అండగా ఉంటా

4 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

వైసీపీ అధినేత వైఎస్ జగన్

విశాలాంధ్ర- కర్నూలు సిటీ/రాజంపేట: ఆరు నూరైనా, నూరు ఆరైనా మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఉండి తీరాల్సిందేనని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పునరుద్ఘాటించారు. గురువారం కర్నూలు ఎస్టీబీసీ కళాశాల రోడ్డులో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మైనార్టీ రిజర్వేషన్ల అంశంపై సీఎం జగన్ స్పందించారు. బీజేపీ మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పిన తర్వాత బాబు ఎన్డీఏలో ఎందుకు కొనసాగుతున్నారని సీఎం జగన్ నిలదీశారు. మైనార్టీలకు రిజర్వేషన్లు కొనసాగిస్తామని మోదీ సమక్షంలో చంద్రబాబు మాట్లాడగలరా? అని సవాల్ చేశారు. రాజకీయం స్వార్థకోసం మైనార్టీల జీవితాలతో ఆడుకోవటం దుర్మార్గమని, ఎన్ఆర్సీ, సీఏఏ ఏదైనా సరే మైనార్టీల గౌరవానికి ఎల్లప్పుడు అండగా ఉంటానని ఆయన చెప్పారు. చంద్రబాబు రాజకీయం ఊసరవెల్లి రాజకీయమన్నారు. ఒకపక్క రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న బీజేపీతో జత కడతారని... మరోవైపు ముస్లింలను మోసం చేసేందుకు దొంగ ప్రేమ నటిస్తారని చెప్పారు. నాలుగు శాతం రిజర్వేషన్లు మతం

- మిగతా 2 లో

నవ మోసాలు

- వైసీపీపై చంద్రబాబు విమర్శలు
- గిరిజన సమస్యలు పరిష్కరిస్తానని హామీ

విశాలాంధ్ర–కురుపాం /పార్వతీపురం/విజయనగరం/చీపురుపల్లి: ఈ ఎన్నికల్లో వైసీపీ ఫ్యాన్ ముక్కలవడం ఖాయం అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం, విజచనగరం జిల్లా చీపురుపల్లిలో నిర్వహించిన ప్రజాగళం సభల్లో మాట్లాడారు. టీడీపీ-బీజేపీ- జనసేన కూటమి విజయం తథ్యమన్నారు. వైసీపీవి నవరత్నాలు కాదు...నవమోసాలని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలతో ముందుకొస్తున్నామని చెప్పారు. "రాష్ట్రానికి మంచి రోజులు రాబోతున్నాయి. దళిత, గిరిజన ద్రోహి.. జలగ జగన్. ఓటేసిన వారిని కాటేసే రకం ఆయనది. ఏకలవ్య మోడల్ స్కూళ్లను నిర్వీర్యం చేశారు. లేటరైట్ ముసుగులో బాక్సైట్‌ను దోచుకున్నారు. విద్యుత్ ఛార్జీలతో పాటు అన్ని ధరలనూ

- మిగతా 2 లో

డీబీటీ కోడ్ ఉల్లంఘనే

- పోలింగ్ తర్వాత ఓకే: ఈసీ
- హైకోర్టు తీర్పు రిజర్వుడు

విశాలాంధ్ర బ్యూరో–అమరావతి: సార్వత్రిక ఎన్నికల సమయంలో డీబీటీ ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేస్తే...కోడ్ ఉల్లంఘటన కిందకు వస్తుందని ఈసీ తేల్చిచెప్పింది. డీబీటీ పథకాలకు అనుమతి ఇవ్వలేమని స్పష్టం చేసింది. డీబీటీ కేసుపై హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. పోలింగ్ తర్వాతే లబ్ధిదారులకు నగదు బదిలీ చేసుకోవచ్చని ఈసీ తెలిపింది. ఎన్నికలకు

- మిగతా 2 లో

బలపరీక్ష నిర్వహించండి

హర్యానా గవర్నర్‌కు దుష్యంత్ చౌతాలా లేఖ

చండీగఢ్: హర్యానాలో బీజేపీ ప్రభుత్వంలో రాజకీయ సంక్షోభం కొనసాగుతోంది. దీంతో బీజేపీ ప్రభుత్వం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకోవాలని జేజేపీ అధినేత దుష్యంత్ చౌతాలా డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్‌కు ఆయన గురువారం లేఖ రాశారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వానికి మెజారిటీ లేకపోతే హర్యానాలో రాష్ట్రపతి పాలన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముగ్గురు స్వతంత్ర

- మిగతా 2 లో

ప్రపంచ యుద్ధం జరగబోనివ్వం: పుతిన్

మాస్కో: ప్రపంచ యుద్ధాన్ని నివారించేందుకు రష్యా అన్ని ప్రయత్నాలు చేస్తుందని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. విక్టరీ డే మిలిటరీ పరేడ్‌లో పాల్గొన్న ఆయన దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. తమ దేశం ఎటువంటి బెదిరింపులను సహించబోదన్నారు. రష్యా మిలిటరీ అన్ని వేళలా అప్రమత్తంగా ఉంటుందని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధ జ్ఞాపకాలను పశ్చిమ దేశాలు మరిచిపోవాలనుకుంటున్నాయని, కానీ మాస్కో, లెనిన్‌గ్రాడ్ వద్ద జరిగిన యుద్ధాలతో ఎదురైన నష్టాన్ని ఎవరూ మరిచిపోలేరన్నారు. రష్యా ఓ క్లిష్టమైన దశను ఎదుర్కొంటోందని, ప్రతి పౌరుడి మీద దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు.

ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్ సందర్భంగా విక్టరీ డే సంబరాలు జరుపుకుంటున్నామని, ఫ్రంట్‌లైన్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ హీరోలేనని, వాళ్ల పట్టుదల, త్యాగం ముందు తలవంచుతామని, రష్యా మొత్తం మీతోనే ఉందని పుతిన్ అన్నారు. నాజీలకు వ్యతిరేకంగా, ఉక్రెయిన్‌పై పోరాడి ప్రాణాలు కోల్పోయిన వారిని ఆయన గుర్తు చేశారు. వారి స్మారకంగా ఓ నిమిషం మౌనం పాటించారు.

లోక్‌సభ ఎన్నికల్లో అమెరికా జోక్యం

పన్నూన్ హత్య కుట్ర కేసులో భారత్‌కు రష్యా మద్దతు

మాస్కో: తమ దేశంలో సిక్కు వేర్పాటువాద నాయకుడు, ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌పై జరిగిన హత్యాయత్నం కుట్రలో భారత గూఢచార సంస్థ 'రా' ప్రమేయం ఉందంటూ అమెరికా చేసిన ఆరోపణలపై మాస్కో తాజాగా స్పందించింది. ఈ మేరకు భారత్‌కు మద్దతిస్తూ... అమెరికా ఆరోపణలు తీవ్రంగా ఖండించింది. ఈ కేసులో భారత పౌరుల ప్రమేయంపై వాషింగ్టన్ నమ్మదగిన సాక్ష్యాలను ఇంతవరకూ అందించలేదని పేర్కొంది. ఈ మేరకు రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి మారియా జఖరోవా మాట్లాడుతూ 'ఇప్పటి వరకూ మాకు అందిన సమాచారం ప్రకారం పన్నూన్‌పై హత్య కుట్ర వెనుక భారత్ ప్రమేయం గురించి వాషింగ్టన్ నమ్మదగిన సాక్ష్యాలను ఇంతవరకూ అందించలేదు. సాక్ష్యం లేనప్పుడు ఈ అంశంపై ఊహాగానాలు ఆమోదయోగ్యం కాదు' అని పేర్కొన్నారు. అదేసమయంలో అగ్రరాజ్యంపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భారతదేశ పార్లమెంటరీ ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భారతదేశ జాతీయ మనస్తత్వం, చరిత్రపై అమెరికాకు సరైన అవగాహన లేదన్నారు. మత స్వేచ్ఛకు సంబంధించి అమెరికా నిరాధార ఆరోపణలు చేస్తోందన్నారు. భారత్‌లోని అంతర్గత రాజకీయ పరిస్థితులను అసమతుల్యత చేయడానికి, లోక్‌సభ ఎన్నికలను క్లిష్టతరం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

డీబీటీ కోడ్ ఉల్లంఘనే

(మొదటిపేజీ తరువాయి)

రెండు రోజుల ముందు నగదు బదిలీ ఉల్లంఘన కిందకే వస్తుందని వివరించింది. రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యా దీవెన నిధులు విడుదల చేసేందుకు ఈసీ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ విద్యార్థులు, రైతులు హైకోర్టులో పిటిషన్ వేశారు. ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందుగా అమల్లో ఉన్న పథకాలు చాలా రాష్ట్రాల్లో కొనసాగుతున్నాయని పిటిషనర్లు తెలిపారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే దీనికి విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని వివరించారు. దీనిపై హైకోర్టులో ఐదు గంటలపాటు సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. పిటిషనర్ల తరపున న్యాయవాదులు వాదిస్తూ సాంకేతికంగా 59 నెలలుగా ఈ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ఎన్నికల కోడ్ పేరుతో పథకాలను అడ్డుకోవడం సరికాదని వివరించారు. కోడ్ వచ్చాక కొనసాగుతున్న పథకాలకు, కొత్త పథకాలకు ఒక్కటే నిబంధన వర్తిస్తుందని ఈసీ పేర్కొంది. కోడ్ వచ్చాక నిధులు విడుదల చేస్తే అది ఓటర్లపై ప్రభావం ఉంటుందని స్పష్టం చేసింది. వాదోపవాదనలు ముగిసిన అనంతరం తీర్పును హైకోర్టు రిజర్వుడు చేసింది. అటు డీబీటీ పథకాలు నిలిచిపోవడానికి టీడీపీ, జనసేన, బీజేపీలే కారణమని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సంఘానికి రకరకాలుగా ఫిర్యాదులు చేయడంతోనే పథకాలు నిలిచిపోయాయని ధ్వజమెత్తుతున్నారు. ఎన్నికల సంఘంపై కేంద్ర ప్రభుత్వంతో ఒత్తిడి పెంచి ప్రజలకు సంక్షేమం అందకుండా చేశాయని సీఎం జగన్ సైతం విమర్శిస్తున్నారు. గతంలో పెన్షన్ల పంపిణీకి అడ్డంకులు సృష్టించారని, ఇప్పుడు డీబీటీలకు అడ్డంకులు సృష్టిస్తున్నారని వైసీపీ నేతలు మండిపడుతున్నారు.

కేజ్రీవాల్ బెయిల్‌పై ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి)

ప్రచారం చేసే హక్కు అనేది... ప్రాథమిక, రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన హక్కు కిందకు రాదు. మాకు తెలిసినంతవరకు ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకుడికి ప్రచారం కోసం మధ్యంతర బెయిల్ ఇవ్వలేదు. చివరకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికైనా...ఆ వెసులుబాటు లభించలేదు. గతంలో మేం సమన్లు జారీ చేసిన సమయంలోనూ కేజ్రీవాల్ ఇలాంటి కారణాలే చూపించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల పేరు చెప్పి విచారణకు రాలేదు. గత మూడేళ్లలో 123 ఎన్నికలు జరిగాయి. సంవత్సరమంతా ఏదో ఒకచోట... ఏవో ఒక ఎన్నికలు ఉంటూనే ఉన్నాయి. ఇలా ప్రచారం కోసం మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే ఏ రాజకీయ నేతను అరెస్టు చేయలేం.

జ్యుడీషియల్ కస్టడీలో ఉంచలేం' అని ఈడీ తమ అఫిడవిట్‌లో పేర్కొంది. ప్రచారం కోసం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరుచేయడం అనేది చట్టపరమైన పాలన, సమానత్వానికి విరుద్ధమని ఈడీ అభిప్రాయపడింది. నేరాలకు పాల్పడే నేతలు ఎన్నికల ముసుగులో విచారణ నుంచి తప్పించుకునేందుకు ఇదో అవకాశంగా మారుతుందని పేర్కొంది. అంతేగాక... ప్రజల్లోకి తప్పుడు సందేశం వెళుతుందని తెలిపింది. రాజకీయ నాయకులు సామాన్య పౌరుల కంటే ఎక్కువ కాదని, చట్టం ముందు అందరూ సమానమేనని అఫిడవిట్‌లో పేర్కొంది. మద్యం కేసులో తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణకు సమయం పట్టే అవకాశం ఉన్నందున... ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చే అంశంపై ధర్మాసనం విచారణ జరిపింది. ఒకవేళ బెయిల్ మంజూరు చేస్తే సీఎంగా అధికారిక విధులు నిర్వహించకూడదని తెలిపింది. దీంతో బెయిల్‌పై ధర్మాసనం సానుకూలంగా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ పిటిషన్‌పై శుక్రవారం తీర్పు వెలువడనుంది.

ఎర్రదండు కదిలింది

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ... తిరుపతి నగరం వామపక్ష భావజాలం గల ఎంతో మంది నేతలను అందించిందన్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ వీధులు ఇలా ఎరుపెక్కి తిరుపతి రాజకీయాల్లో వణుకు పుట్టించాయన్నారు. శ్రమజీవులు ఏకమైతే ఎలా ఉంటుందో ఈ ప్రదర్శనే సాక్ష్యమన్నారు. ధనస్వామ్య రాజకీయాలు పెత్తనం చేసే వేళ... పేదలు ఏకమై కమ్యూనిస్టు పార్టీకి అండగా నిలవడం అభినందనీయమన్నారు. తిరుపతి సీపీఐ అభ్యర్థి మురళి ఎన్నో ఏళ్లుగా కార్మికవర్గ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ వారి మనసులు గెలుచుకున్నారన్నారు. మురళిని గెలిపిస్తే తిరుపతిలో పేదల తలరాతలు మారతాయన్నారు. ఇక పోలింగ్ తేదీ దగ్గర పడటంతో ప్రధాన రాజకీయ పార్టీలైన వైసీపీ, జనసేన ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నాయని హరినాథరెడ్డి ఆరోపించారు.

ఓటర్లు ఎవరూ ఈ ప్రలోభాలకు లొంగకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుపతి అభివృద్ధి, పేదల అభ్యున్నతి కోసం కంకి, కొడవలి గుర్తుపై ఓటు వేసి మురళిని గెలిపించాలని హరినాథరెడ్డి కోరారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, నగర కార్యదర్శి విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, రాధాకృష్ణ, ప్రభాకర్, శశి, నదియా, చలపతి, చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాంగటి గోపాల్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి నాగరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శనలో ప్రజానాట్యమండలి కళాకారులు గుర్రప్ప, నాగరాజు, కాలయ్య, సూరి, శేఖర్, బృందం ఆట పాట నగర ప్రజలను ఆకట్టుకుంది.

మత విభజనకు మోదీ కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

సలహా మండలి (ఈఏసీ-పీఎం) రూపొందించిన నివేదికను కలహాలు సృష్టించడం ద్వారా ఓట్లు పొందే ప్రయత్నంగా పేర్కొన్నారు. నివేదికకు సంబంధించిన సమయాన్ని రాజా ప్రశ్నిస్తూ...'దేశం ఎన్నికలకు వెళుతున్న సమయంలో ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ నివేదికను ఎందుకు బయటపెట్టింది? ప్రధానమంత్రి ఇప్పటికే ముస్లింల పేరుతో ప్రజలను విభజించడానికి ప్రయత్నిస్తున్నారు. రామమందిర తాళాలు ముస్లింలకు అప్పగించడం గురించి మాట్లాడుతున్నారు. అటువంటి అంశాలన్నింటినీ ఆయన తీసుకుంటున్నారు. అంటే ఇలాంటి వివరాలు బయటకు తీసుకొచ్చి ప్రజలను విభజించే ప్రయత్నం జరుగుతోంది. ఇలాంటి నివేదికల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి' అని అన్నారు. 'ఇది 1950-2015 మధ్య జరిగిన అధ్యయనం. 2014లో మోదీ అధికారంలోకి వచ్చారు. ఈ ప్రభుత్వం ఎటువంటి జనగణన నిర్వహించలేదు. కోవిడ్ కారణంగా మరణించిన వారి గురించి ఎటువంటి వివరాలు ఇవ్వలేదు. వారు వలస కార్మికులు లేదా ప్రబలంగా ఉన్న పేదరికంపై ఎటువంటి వివరాలు అందించలేదు. అయితే ఈ వివరాలు ఎలా సేకరించారు?' అని రాజా ప్రశ్నించారు. ఆర్‌జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ ఈ నివేదికపై మాట్లాడుతూ విద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని అన్నారు. '2020-21లో జరగాల్సిన జనాభా గణన ఇప్పటి వరకు జరగలేదు.

ఇది 2024... వారి లక్ష్యం దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడం, విద్వేషాన్ని వ్యాప్తి చేయడం మాత్రమే. ఇదీ ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ అజెండా. పదేళ్లుగా ఈ దేశ ప్రజలను మోసం చేశారు, మళ్లీ అదే చేయాలని చూస్తున్నారు' అని ఆరోపించారు. కేంద్ర మంత్రి, బీజేపీ నాయకుడు గిరిరాజ్ సింగ్ అదే సమయంలో కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకోవడానికి ఈ నివేదికను ఉపయోగించారు. దాని బుజ్జగింపు రాజకీయాల వల్ల దేశంలో హిందూ జనాభా తగ్గిపోయిందని ఆరోపించారు.

చలో ఆంధ్రా!

తరుముకొస్తున్న ఎన్నికల గడువు

ఎన్ఆర్ఐలు, ఇతర రాష్ట్రాల ఓటర్ల క్యూ

ఎన్డీఏ, వైసీపీ పోటాపోటీగా ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: సార్వత్రిక ఎన్నికలకు గడువు తరుముకురావడంతో అదే దిశగా ప్రధాన రాజకీయ పార్టీలు ఓట్ల ఆకర్షణపై దృష్టి పెట్టాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఓట్లు నమోదు చేసుకుని, ఇతర దేశాలు, రాష్ట్రాల్లో ఉన్న వారిని ఎన్నికలకు రెండు రోజుల ముందుగా రాష్ట్రానికి తరలించేలా ఏర్పాట్లు చేపట్టాయి. ఈ నెల 13న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో 11వ తేదీన వారి తరలింపునకు ఏర్పాట్లు చేపడుతున్నారు. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, ఒడిశా రాష్ట్రాల నుంచి తెలుగు వారిని తరలించేందుకు ప్రత్యేక విమానాలు, బస్సులు, కారుల సదుపాయం కల్పించినట్లు తెలిసింది. ఇందుకోసం వైసీపీ, ఎన్డీఏ కూటమి అధ్వర్యంలో వెయ్యికిపైగా బస్‌లను బుకింగ్ చేసినట్టు సమాచారం. తెలంగాణలో హైదరాబాద్‌తోపాటు ఖమ్మం తదితర రాష్ట్ర సరిహద్దు జిల్లాలు, అనేక పట్టణాల్లో ఆంధ్రులు అక్కడ నివసిస్తూ, ఏపీలో ఓటర్లుగా ఉన్న వారందరి జాబితాను వడబోత పోశారు. వాటి ఆధారంగా ప్రాంతాల వారీగా అక్కడ ప్రత్యేక నేతలను ఏర్పాటు చేసి, వారిని బస్సుల ద్వారా తరలించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఓట్లు వేసిన అనంతరం అదే బస్సులో వారిని తిరిగి స్వస్థలానికి చేర్చేలా వారికి ప్రధాన హామీ ఇస్తున్నారు. వచ్చిన ఓటర్లకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు టిఫెన్, భోజనం, ఓటు వేసినందుకు కొంత డబ్బును ముట్టజెప్పేందుకు సిద్ధమయ్యారు. ఇదే పద్ధతిని ఒక్క తెలంగాణ రాష్ట్రమే కాకుండా, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు అమలు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో తెలుగు రాష్ట్రాలకు పెద్దఎత్తున రాకపోకలు కొనసాగుతాయి.

2019 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుంటే... ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వేర్వేరు తేదీల్లో ఎన్నికలు జరిగాయి. ఆంధ్రా కంటే తెలంగాణలో ముందుగా అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించారు. అక్కడి ఆంధ్రులంతా అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జరిగే ఎన్నికలకు తరలివచ్చారు. ఇప్పుడు ఆంధ్రా, తెలంగాణలో ఒకే రోజు ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రాలో అసెంబ్లీ, లోక్‌సభ, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు ఏకకాలంలో ఈనెల 13న నిర్వహించనున్నారు. చాలా మంది తెలంగాణలో అసెంబ్లీ ఓటును వినియోగించుకుని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకుని ఆంధ్రప్రదేశ్‌లో నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించలేదు. చాలా మంది తెలంగాణలో ఓటు వేసిన వారంతా ఏపీలో అసెంబ్లీ ఓట్లను నమోదు చేసుకోలేకపోయారు. ప్రత్యేకంగా ఆంధ్రాలో ఓటు కోసమే ఉన్న వారంతా తెలంగాణలో వినియోగించుకోలేదు. అలాంటి వారి జాబితాను వైసీపీ, ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పార్టీ అయిన టీడీపీ గుర్తించి, ప్రత్యేక పార్టీ బృందాల ద్వారా వారితో సంప్రదింపులు చేయిస్తున్నది. అందులో భాగంగా హైదరాబాద్‌తోపాటు జిల్లాలు, నియోజకవర్గాల వారీగా ఆంధ్రా ఓటర్లను వైసీపీ, టీడీపీ అభ్యర్థులు కలిసి, వారితో ప్రత్యేక సమావేశాల్ని నిర్వహించారు. జనసేన పార్టీకి చెందిన ఆంధ్రా ఓటర్లను రాష్ట్రానికి తరలించేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. ఎన్డీఏ కూటమికి చెందిన టీడీపీ ఎన్ఆర్ఐ, వైసీపీ అనుబంధిత ఎన్ఆర్ఐ విభాగాలు ఇప్పటికే ప్రచారంలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గాలు, గ్రామాలవారీగా విభజించుకుని ప్రచారం చేపడుతున్నారు. వైసీపీ ఎన్ఆర్ఐల అధ్వర్యంలో నాలుగు బస్సులతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. మిగిలిన విదేశాల్లోని ఎన్ఆర్ఐలను ఏపీకి తరిలించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఇందుకోసం వారికి ప్రత్యేక విమానాల సదుపాయాలను కల్పిస్తున్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి ఏపీకి ఓటర్లు తరలివచ్చే వారికి కోసం విశాఖ, విజయవాడ, గుంటూరు, తిరుపతి తదితర నగరాల్లోని హోటళ్లు బుకింగ్ చేస్తున్నారు. కొందరు వారి స్వగ్రామాలకే వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం రాజకీయ పార్టీల నుంచి ప్రత్యేకంగా వలంటీర్లను ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా ఉండగా, తిరిగి అధికారం దక్కించుకునేందుకు టీడీపీ తపనపడుతున్నది. దీంతో ఆయా పార్టీలు ప్రచారం నుంచి విభిన్న వ్యూహాలు రచిస్తున్నాయి. ఎన్నికల ఘట్టం తుది దశకు చేరుకోవడంతో ఇక ఓట్లు మరల్చుకునేందుకు దృష్టి పెట్టాయి.

మోదీ మైండ్‌గేమ్ రాజకీయాలు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పాలి. మోదీ, చంద్రబాబు, జగన్ ముగ్గురూ దొంగలే" అంటూ సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ తీవ్రంగా విమర్శించారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్ లో గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు దేశానికి కీలమైనవన్నారు. దేశ భవిష్యత్తు ఓటర్ల చేతిలో ఉందన్నారు. ఎంతో మంది మేధావులతో కలసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చడానికి బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. బీజేపీ పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ తన మేనిఫెస్టో అమలు చేయలేదన్నారు. రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలు అమలు చేయనపుడు... మన దేశంలోని ఎన్నికల వ్యవస్థకు ప్రశ్నించే అధికారం లేకపోవడం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. అయోధ్యలో రామాలయం పూర్తి కాకుండానే ప్రారంభించడం రాజకీయాల్లో భాగమేనని నారాయణ అన్నారు. అయోధ్య కాపాడలేదనే ఉద్దేశంతో మోదీ గ్యారంటీ అనే నినాదం తెచ్చారన్నారు. అది కూడా పని చేయకపోవడంతో మతాల మధ్య చిచ్చు పెట్టడానికి మోదీ మంగళసూత్రం రాజకీయాలు తెరమీదకు తెస్తున్నాడని ధ్వజమెత్తారు. ఇండియా కూటమి గెలిస్తే ముస్లింలు హిందువుల ఇళ్లకు వెళ్లి మంగళసూత్రాలు తెంచుతారంటూ నరేంద్రమోదీ ప్రచారం చేయడం మతాల మధ్య విద్వేషం పెంచడమేనన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన ప్రధానమంత్రే రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకంగా మాట్లాడటం బాధాకరమన్నారు. ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేయడానికి బీజేపీ కుట్ర పన్నుతోందన్నారు. ప్రజాస్వామ్యంలో నియంతలా వ్యవహరించడానికి మోదీ ప్రయత్నిస్తున్నారని నారాయణ పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తుల నుంచి దేశాన్ని కాపాడుకోవాలనే ఆశయంతో 26 పార్టీలు కలసి ఇండియా కూటమి ఏర్పాటు చేశామన్నారు. ఇక మోదీ, చంద్రబాబు, జగన్ కలసి అమరావతి ప్రాంత రైతులకు సుమారు రూ.1.50లక్షల కోట్లు నష్టం చేశారన్నారు. వీరు ముగ్గురూ దొంగలేనని ఆయన చెప్పారు. అమరావతి రైతులకు వీరు ముగ్గురూ క్షమాపణ చెప్పాలని నారాయణ డిమాండు చేశారు. మోదీ, చంద్రబాబు, జగన్ కలసి ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా చేశారన్నారు. మూడు రాజధానుల పేరుతో జగన్ ఏపీ ప్రజలను మోసం చేశాడన్నారు. ఇక జాతీయ స్థాయిలో ఇండియా కూటమి తప్పకుండా అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమికి 150సీట్లు కూడా రావన్నారు. ఇండియా కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుపతి నుంచి ఇండియా కూటమి బలపర్చిన సీపీఐ అభ్యర్థి మురళిని ఎమ్మెల్యేగా... కాంగ్రెస్ అభ్యర్థి చింతామోహన్ ను ఎంపీగా గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక భూ హక్కు చట్టంతో రైతులకు అన్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రైతుల పాసుపుస్తకాలపై జగన్ ఫోటో ఎందుకు ముద్రించారని ప్రశ్నించారు. చెల్లని పాస్ పుస్తకాలు రైతులకు ఇచ్చి సీఎం ఫోటోను ప్రచారం చేసుకోవడానికా అని ఆయన నిలదీశారు. ధరణి వల్ల కేసీఆర్ ఓడిపోయాడని... భూ హక్కు చట్టంతో జగన్‌మోహన్ రెడ్డి ఓటమి ఖాయమన్నారు. జగన్ బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి ఐదేళ్లు అవుతున్నప్పటికీ చర్యలు లేవన్నారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి బాబాయ్ హత్య నిందితులను గుర్తించలేదన్నారు. ఇంట్లో దొంగలను పెట్టుకుని ఆరోపణలతోనే సరిపెడుతున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల కమిషను సైతం నిష్పాక్షికంగా వ్యవహరించడం లేదన్నారు. విచ్చలవిడిగా డబ్బు రవాణా, పంపిణీ అవుతున్నా ఈసీ చర్యలు తీసుకోక పోవడం బాధాకరమన్నారు. ఇక నగరిలో మంత్రి రోజాను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి రోజా ప్రధాన అనుచర వర్గం అంతా రోజాను విడిచి వెళ్లారన్నారు. నగరిలో మంత్రి రోజా ఏకాకి అయిందని నారాయణ చెప్పారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఇండియా కూటమికి ప్రజలందరూ అండగా నిలవాలని నారాయణ కోరారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, తిరుపతి నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బలపరీక్ష నిర్వహించండి

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేల మద్దతు ఉపసంహరణ, బీజేపీ సంకీర్ణంలో రాజకీయ తిరుగుబాటు కారణంగా చౌతాలా ఈ లేఖ రాశారు. 'ఇటీవలి రాజీనామాలు, మద్దతు ఉపసంహరణతో అధికార బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం మైనార్టీలో పడిపోయింది. మెజారిటీని నిర్ణయించడానికి వెంటనే సభలో బలపరీక్షకు పిలుపునిచ్చేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను' అని గవర్నర్ బండారు దత్తాత్రేయకు రాసిన లేఖలో చౌతాలా పేర్కొన్నారు. ఇటీవల ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు బీజేపీ వర్గం నుంచి కాంగ్రెస్ వర్గానికి మారడంతో బలపరీక్ష నిర్వహించవలసిందిగా డిమాండ్ వచ్చింది. మంగళవారం రోహ్‌తక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు సోంబిర్ సంగ్వాన్ (దాద్రీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు), రణధీర్ సింగ్ గొల్లెన్ (పుంద్రి నుంచి), ధరంపాల్ గొండర్ (నిలోఖేరి) బీజేపీ ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించారు. వీరితో పాటు అసెంబ్లీలో ప్రతిపక్ష నేత భూపిందర్ సింగ్ హుడా, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్ భాన్ కూడా ఉన్నారు. బీజేపీకి మాజీ మిత్రపక్షంగా ఉన్న జననాయక్ జనతా పార్టీ (జేజేపీ) నాయకుడు దుష్యంత్ చౌతాలా హర్యానాలో బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చడం కోసం కాంగ్రెస్‌కు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. 'రెండు నెలల కిందట ఏర్పడిన ప్రభుత్వం ఇప్పుడు మైనారిటీలో ఉంది. ఎందుకంటే వారికి మద్దతిచ్చిన ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒకరు బీజేపీ నుంచి, మరొకరు స్వతంత్ర ఎమ్మెల్యే రాజీనామా చేశారు. అలాగే బీజేపీకి మద్దతు ఇస్తున్న ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు తమ మద్దతును ఉపసంహరించుకున్నారు. ఈ ప్రభుత్వంపై విశ్వాస తీర్మానం ప్రవేశపెడితే, వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవాలా? వద్దా? అన్నది కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించుకోవాలి' అని పేర్కొన్నారు. 'మేము దాని గురించి గవర్నర్‌కు కూడా లేఖ రాశాము. ఇప్పుడు బలపరీక్ష కోరుతూ కాంగ్రెస్ ఈ చర్య తీసుకోవలసి ఉంది. ప్రభుత్వానికి బలం ఉందో లేదో తెలుసుకోవడానికి బలపరీక్షకు ఆదేశించే అధికారం గవర్నర్‌కు ఉంది. మెజార్టీ లేనట్లయితే వెంటనే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను అమలు చేయాలి' అని ఆయన కోరారు.

ఏపీలో హోరా హోరీ

(మొదటిపేజీ తరువాయి)

విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజాగళం పేరిట వీరు ఉమ్మడిగా బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. పలమనేరులో మార్చి 27న ఎన్నికల ప్రచారం మొదలుపెట్టిన చంద్రబాబు ఇప్పటికే 82 నియోజకవర్గాల్లో ప్రచారం పూర్తి చేశారు. శనివారం ఒక్కరోజే ఐదు నియోజకవర్గాల్లో ఉండి, ఏలూరు, గన్నవరం, మాచర్ల, ఒంగోలు సభల్లో పాల్గొననున్నారు. ప్రచార గడువు ముగిసేనాటికి 90 నియోజవర్గాలు పూర్తవనున్నాయి. అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా జనసేన పోటీ చేసే స్థానాలతో పాటు బీజేపీ, టీడీపీ అభ్యర్థులు పోటీ చేసే కొన్ని కీలక నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. వీరితో పాటు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కూడా ఎన్‌డీఏ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ వేర్వేరుగా రాష్ట్రంలో ప్రచారం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, అవినీతి, అక్రమాలను ఎన్‌డీఏ నేతలు వివరిస్తున్నారు. మరోవైపు, 2019 ఎన్నికల్లో 22 మంది ఎంపీలను గెలిపించినా విభజన అంశాల్లో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయించలేకపోవడం, అమరావతి విధ్వంసం, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేకపోవడం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోవడం, ఏపీ అప్పును రూ.13 లక్షల కోట్లకు చేర్చడం, సొంత బాబాయి వివేకా హత్య కేసును నీరుగార్చిన తీరు, సీఎం సొంత చెల్లెల్లు షర్మిల, సునీతే ఆయనకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తుండటం, అన్నింటికి మించి రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడటం, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు, పోలీసుల అరాచకాలు తదితర అంశాలపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రజలకు వివరిస్తూ, మళ్లీ వైసీపీ గెలిస్తే రాష్ట్రం సర్వనాశనమవుతుందని హెచ్చరిస్తున్నారు. సూపర్ సిక్స్ పేరుతో ఎన్‌డీఏ కూటమి అమలు చేయనున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు.

'ఇండియా' అభ్యర్థుల ప్రచారానికి విశేష స్పందన

ఇండియా కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం అధికార, ప్రతిపక్ష పార్టీలకు ధీటుగా సాగుతోంది. ఎర్రని జెండాలు, గొడుగులు, ప్రజానాట్య మండలి కళాకారుల గేయ బృందాలతో సాగుతున్న వీరి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రచారంలో కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్‌తో పాటు ఆయా పార్టీల ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, వాటి అనుబంధ సంఘాలకు చెందిన శ్రేణులు ఇండియా కూటమి అభ్యర్థుల విజయం కోసం ఎవరికి వారే స్వచ్ఛందంగా విస్తృత ప్రచారం చేపడుతున్నారు. చట్ట సభల్లో కమ్యూనిస్టులు లేకపోవడం వల్ల జరిగే నష్టాలను ఓటర్లకు వివరిస్తూ వారిని చైతన్యపరుస్తున్నారు. వైసీపీ, టీడీపీ, జనసేన అభ్యర్థులకు ఓట్లు వేస్తే బీజేపీకి వేసినట్టేనని, ఈ దేశంలో ప్రజాస్వామ్య రక్షణకు, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి 'ఇండియా' అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. సీపీఐ, సీపీఎం చెరో 8 అసెంబ్లీ, ఒక్కొక్క పార్లమెంటు నియోజకవర్గాల్లో పోటీ చేస్తుండగా, మిగిలిన నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రంగంలో ఉన్నారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడప పార్లమెంటు నియోజకవర్గానికే ఎక్కువగా పరిమితమై ప్రచారం నిర్వహిస్తుండగా, సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తదితరులు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ ఇండియా కూటమి అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తున్నారు. ఈ నెల 10వ తేదీన గుంటూరు, విజయవాడ నగరాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. వీటికి ముఖ్య అతిథులుగా సీపీఐ, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శులు డి.రాజా, సీతారాం ఏచూరి, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో పాటు రాష్ట్ర నేతలు హాజరవుతున్నారు. 'ఇండియా' అభ్యర్థులు రాష్ట్రంలోని వైసీపీ, ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులకు గట్టి పోటీ ఇస్తూ వారికి ముచ్చెమటలు పట్టిస్తున్నారు. అనేక నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ నెలకొంది. మొత్తానికి ఎన్నికల ప్రచారానికి ఇక 48 గంటల గడువు మాత్రమే మిగిలి ఉండడంతో రాష్ట్రంలో ఎటు చూసినా ఎన్నికల ప్రచారం కోలాహలంగా సాగుతోంది.

నవ మోసాలు

(మొదటిపేజీ తరువాయి)

పెంచేశారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపుల్లేవు. ఆ డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్‌కు పోతోంది. ఉద్యోగాల్లేక యువత రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. జగన్ మీ బిడ్డ కాదు.. రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ. జాబు రావాలంటే కూటమి అధికారంలోకి రావాలి" అని చంద్రబాబు అన్నారు. గిరిజన ప్రాంతమైన కురుపాం ఎస్టీ నియోజకవర్గంలో సాధారణ గిరిజన మహిళ తోయక జగదీశ్వరిని నిలబెట్టామని, ఆమెతోపాటు ఎంపీగా ఎన్డీఏ కూటమి బలపర్చిన బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీతలను గెలిపించాలని పిలుపునిచ్చారు. గిరిజన ద్రోహి, దళితద్రోహి, బీసీలద్రోహి....అందరిని మోసంచేసిన జలగ జగన్ ను ఇంటికి పంపించాలని, ఎన్నికలలో ఫ్యానును ముక్కలు ముక్కలుగాచేసి... ఎన్నికలయ్యాక చెత్త బుట్టలో వేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం మేనిఫెస్టోకు అనూహ్యస్పందన లభిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గిరిజనల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం చూపుతామని చంద్రబాబు చెప్పారు. ఏనుగుల సమస్యను పరిష్కారం చేస్తానని, గుమ్మడి గెడ్డ నిర్మాణం చేస్తామని, పామాయిల్ రైతుల సమస్యల్ని పరిష్కారం చేస్తానని, డ్రిప్ ఇరిగేషన్ అందజేస్తానని, పూర్ణపాడు వంతెన నిర్మాణం పూర్తి చేస్తానని, గుమ్మలక్ష్మీపురంలో జీడిపిక్కల పరిశ్రమ ఏర్పాటుచేస్తామని, సాగునీరు, త్రాగునీటి సమస్యలు పరిష్కారంచేస్తానని, రోడ్ల నిర్మానాలు చేపడతామనిచెప్పారు. చీపురుపల్లిలో బొత్స కూడా చిత్తు చిత్తుగా ఓడిపోతారన్నారు. ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీకి కంచుకోటని చెబుతూ... చీపురుపల్లి లో కళా వెంకటరావు ఎమ్మెల్యేగా, ఎంపీగా కలిశెట్టి విజయం ఖాయమన్నారు. బొత్స గుండెల్లో రైళ్లు పరిగెత్తించాలన్నారు. ఇప్పటి వరకు 80 సభల్లో పాల్గొన్నానని... చీపురుపల్లి లో 81వ సభని చెప్పారు. ప్రజలనుంచి బ్రహ్మాండమైన స్పందన ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక బ్రాండనీ, వంద సంక్షేమ పథకాలనిచ్చామని చంద్రబాబు చెప్పారు. తాము సూపర్ సిక్స్ మేనిస్టో ఇస్తే జగన్ పాతవే చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని, మద్యం ధరలు కూడా విపరీతంగా పెంచారన్నారు. మద్యపాన నిషేధం చేయకపోతే ఓటడగనన్న పెద్ద మనిషి ఈ రోజు ఏ ముఖం పెట్టుకుని ఓట్లడుగుతున్నారని విమర్శించారు. చీపురుపల్లి సభలో ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు, చీపురుపల్లి అసెంబ్లీ అభ్యర్థి కిమిడి కళావెంకటరావు మాట్లాడారు. తెలుగు దేశం పార్టీ పేదల పక్షాన నిలుస్తుందని చెప్పారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు అండగా ఉంటా

(మొదటిపేజీ తరువాయి)

ప్రాతిపదికన ఇచ్చింది కాదని, ముస్లింలలో ఉన్న సయ్యద్, మొగల్స్, పటాన్స్‌కు ఇవ్వడం లేదన్నారు. కేవలం వెనుకబాటు తనం కారణంగానే ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించారన్నారు. అన్ని మతాల్లో ఓసీలు, బీసీలు ఉంటారని, మైనార్టీలను మాత్రమే వేరుగా చూడడం సరికాదని, వాళ్ల నోటిదాకా వెళ్తున్న కూడును లాగడం ఎంతవరకు సబబని వైయస్ జగన్ ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో ఉర్దూ భాషకు ప్రత్యేక గుర్తింపు, మైనార్టీ సోదరులకు ఉప ముఖ్యమంత్రి ఇవ్వడం జరిగిందని జగన్ చెప్పారు. కర్నూలు అసెంబ్లీ బరిలో నిలిచిన వైసీపీ అభ్యర్థి ఏఎండి ఇంతియాజ్‌ను, కర్నూలు పార్లమెంటు వైసీపీ అభ్యర్థి బీవై రామయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైయస్ జగన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు హాఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు అహమ్మద్ అలీ ఖాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారం కోసం ఎన్ని అబద్ధాలైనా...

రాజంపేట పట్టణ కేంద్రంలో జరిగిన సిద్ధం బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ... టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తన 14 ఏళ్ల ముఖ్యమంత్రి పదవీ కాలంలో ప్రజలకు చేసింది శూన్యమని, అధికారం లోకి రావడానికి బాబు ఎన్ని అబద్ధాలైనా చెబుతాడన్నారు. 2014 లో ముఖ్యమైన హామీలతో కూడిన కరపత్రాలపై బాబు సంతకం చేసి ప్రజలను నమ్మించి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. రాయచోటి జిల్లా కేంద్రంగా ఉంచుతూనే మదనపల్లి, రాజంపేట లను జిల్లా కేంద్రాలు చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు బూటకపు మాటలు ప్రజలు విశ్వసించరని అన్నారు.

తన 59 నెలలపరిపాలనలో వివక్షకు తావు లేకుండా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా సుపరిపాలన అందించామని, ఈ సంక్షేమం ఇలానే కొనసాగాలంటే తమకు మళ్లీ అధికారం ఇచ్చి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ని, పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని రాజంపేట ప్రజలు ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట పార్లమెంటు అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ తంబెళ్ళ వేణుగోపాల్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఆకే పాటీ అనిల్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి మురళి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి,గంటా నరహరి, వైసిపి ముఖ్య నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawl of candidature and upto two days before the date of poll

ANNEXURE - 47

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September,2018,of Hon'ble supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors.Vs.Union of India &Anr.)

Name and address of Candidate: **UMA MAHESWARA RAO BONDA, D.No: 43-10-100, P & T Colony, Near Smile Hospital, Ajith Singh Nagar, Vijayawada – 15.**

Name of Political Party: **TELUGU DESAM PARTY**

(Independent candidate should write "independent" here)

Name of Election : **LEGISLATIVE ASSEMBLY ELECTION 2024**

*Name of Constituency: **VIJAYAWADA CENTRAL**

I **UMA MAHESWARA RAO BONDA**(name of candidate), a candidate for the abovementioned election,declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl.No.	Name of Court	Case No. and dated	Status of case (S)	Section (S) of Acts concened and brief description of offence (S)
1	PRINCIPAL JUNION CIVIL JUDGE -CUM-METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA	FIR No.141/2024, AJIT SINGH NAGAR POLICE STATION, VIJAYAWADA	Under Investigation	SECTION 153(A), 505 (2) OF IPC CAUSING PREJUDICIAL TO MAINTENANCE OF HARMONY AND STATEMENTS CONDUCTING TO PUBLIC MISCHIEF.
2	VI Additional Metropolitan Magistrate Court, Vijayawada	FIR No.133/2023 Nunna Police Station, Vijayawada	Under Investigation	Section 188, 341 r.w.s 34 of IPC and Section 32 of Police Act DISOBEDIENCE OF PUBLIC SERVANT ORDERS, WRONGFUL RESTRAINT, PENALTY FOR DISOBAYING ORDERS
3	VI Additional Matropolitan Magistrate Court, Vijayawada	FIR No.133/2023 Nunna Police Station, Vijayawada	Under Investigation	Section 183, 34, 341 of IPC and Section 32 of Police Act, 1861 PERFORMED SANKRANTI CELEBRATIONS WITHOUT PERMISSION RESISTING PUBLIC AUTHORITY WRONGFUL RESTRAINT PENALTY FOR DISOBAYING ORDERS
4	III ADDITIONAL CHIEF METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA	FIR No.85/2023 SN PURAM POLICE STATION, VIJAYAWADA CITY	Under Investigation	SECTION 143, 341,188,290 of IPC PROTEST AGAINST ACTS OF GOVERNMENT WRONGFUL RESTRAINT, UNLAWFULL ASSEMBLY, MISCHIEF CAUSING DAMAGE TO PUBLIC PROPERTY
5	VI Additional Metropolitan Magistrate Court, Vijayawada	FIR No.152/2022 Nunna Police Station, Vijayawada	Pending Trial	Section 341, 143, 149, 188 and 290 of IPC PROTEST AGAINST RAPE CASE ACCUSED, WRONGFUL RESTRAINT, UNLAWFUL ASSEMBLY, DISODEDIANCE OF AN ORDER ON PUBLIC SERVENT, PUBLIC NUISANCE
6	III Additional Chief Metropolitan Magistrate Court, Vijayawada	FIR No.93/2022, Governorpet Police Station, Vijayawada City	Under Investigation	Section 143,341,353,427 R/W 149 of IPC& sec 3/PDPP ACT PROTEST AGAINST RAPE CASE ACCUSED, WRONGFUL RESTRAINT, UNLAWFUL ASSEMBLY, DETERING PUBLIC SERVENT FROM DISCHARGE OF DUTY, MISCHIEF CAUSING DAMAGE
7	Additional Judicial I Class Magistrate Court, Gudivada	FIR No.47/2022, Pamarru Police Station, Pamarru	Under Investigation	Section 120B , 353 r.w.s. 34 of IPC ACTS OF GOVERNMENT CONSPIRACY, RESTRAINT OF PUBLIC SERVENT FROM DISCHARGE OF HIS SERVICE, ACTS OF COMMON INTENTION
8	V Additional Junior Civil Judge- Metropolitan Magistrate Court, Guntur	FIR No.676/2021, Arundalpet Police Station, Guntur	Under Investigation	Section 504, 505, 506, 153 (A), 294(b) of IPC PROTEST AGAINST ACTS OF GOVERNMENT INTENTIONAL INSULT, PUBLIC MISCHIEF, HATRED, CRIMINAL INTIMIDATION, PREJUDICIAL TO MAINTENANCE OF HARMONY, ONSCENCE SONGS
9	Principal Junior Civil Judge Cum Metropolitan Magistrate Court, Vijayawada	FIR No. 645/2021 Ajith Singh Nagar Police Station, Vijayawada City	Under Investigation	Section 188,143 r.w.s. 149 of IPC & Section 30 of Police Act PROTEST AGAINST ACTS OF GOVERNMENT, DISOBEDIENCE TO ORDER DULY PROMULGATED BY PUBLIC SERVENT, UNLAWFUL ASSEMBLY, GATHERING
10	Addl Junior Civil Judge-Metropolitan Magistrate Court, Macherla	FIR No.33/2020, Macherla Police Station, Macherla	Under Investigation	Section 337 of IPC CAUSING ENDANGERING OF LIFE OR PERSONAL SAFETY OF OTHERS, CUASING HURT
11	I ADDITIONAL CHIEF METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA	FIR No.20/2020, MACHAVARM POLICE STATION, VIJAYAWADA	Under Investigation	SECTION 353, 506, 188, 34 OF IPC AND SECTION 32 OF POLICE ACT PROTEST AGAINST ACTS OF GOVERNEMNT, RESTRAINT OF PUBLIC SERVENT FROM DISCHARGE OF HIS SERVICE, CRIMINAL INTIMIDATION, DISOBEDIENCE TO ORDER DULY PROMULGATED BY PUBLIC SERVENT, ACTS OF COMMON INTENTION, NOT FOLLOWING RULES.
12	PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA	FIR NO.140/2019, AJIT SINGH NAGAR POLICE STATION, VIJAYAWADA	Under Investigation	SECTION 143, 506 R.W.S. 149 OF IPC MEMBER OF AN UNLAWFUL ASSEMBLY AND OFFENCE OF CRIMINAL INTIMIDATION – CASE DISPOSED
13	PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA	FIR NO.135/2019, AJIT SINGH NAGAR POLICE STATION, VIJAYAWADA	Compromised	SECTION 341, 506 OF IPC WRONGFUL RESTRAINT AND CRIMINAL INTIMIDATION – CASE COMPROMISED
14	Principal Junior Civil Judge/ Metropolitan Magistrate Court, Vijayawada	FIR No.126/2019 in CC no.554/2022, Ajit Singh Nagar Police Station, Vijayawada	Pending Trial/Stay in CRLP NO:6165/2023 in high court of Andhra Pradesh	Section 143, 290, 188, 171 (H) of IPC UNLAWFUL ASSEMBLY, CONDUCTING OF POLITICAL RALLY CAUSING INCONVENIENCE TO PUBLIC, DISOBEDIENCE TO ORDER DULY PROMULGATED BY PUBLIC SERVENT, ILLEGAL PAYMENT.
15	IV ADDITIONAL CHIEF METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA	FIR NO.97/2019, SURYARAOPET POLICE STATION, VIJAYAWADA	Quashed by High court of Andhra Pradesh Vide C.R.L.P No:3521/2019 on 03.03.2021.	SECTION 188, 171(H) OF IPC DISOBEDIENCE TO ORDER DULY PROMULGATED BY A PUBLIC SERVANT AND ILLEGAL PAYMENTS IN CONNECTION WITH AN ELECTION. CASE QUASHED BY HIGH COURT OF ANDHRA PRASDESH VIDE C.R.L.P.NO.3521/2019 ON 03.03.2021
16	III ADDITIONAL CHIEF METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA	FIR NO.279/2014, SN PURAM POLICE STATION, VIJAYAWADA	Case was refered as mistake of fact	SECTION 171E, C AND F OF IPC OFFENCE OF BRIBERY, UNDUE INFLUENCE - CASE WAS REFERRED AS MISTAKE OF FACT
17	III ADDITIONAL CHIEF METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA	FIR NO.153/2014, GOVERNORPET POLICE STATION, VIJAYAWADA	Disposed	SECTION 4 AND 5 OF APPDPPOO POSTARS ACT DAMAGED TO PUBLIC PROPERTY CASE DISPOSED
18	III ADDITIONAL CHIEF METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA	FIR NO.2/2014, SN PURAM POLICE STATION, VIJAYAWADA	Mistake of Fact	SECTION 143, 341, 290 R.W.S. 149 OF IPC MEMBER OF AN UNLAWFUL ASSEMBLY, WRONGFUL RESTRAINT, COMMITMENT OF PUBLIC NUISANCE – CASE REFERRED AS MISTAKE OF FACT
19	ADDITIONAL CHIEF METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA	FIR NO.806/2013, MACHAVARAM POLICE STATION, VIJAYAWADA	Referef as False	SECTION 354 OF IPC ASSAULTS OR USES OF CRIMINAL FORCE TO OUTRAGE OF WOMANS MODESTY – CASE REFERRED AS FALSE
20	VI ADDITIONAL CHIEF METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA	FIR NO.316/2013, NUNNA POLICE STATION, VIJAYAWADA	Mistake of Fact	SECTION 143, 341, 188 OF IPC UNLAWFUL ASSEMBLY, WRONGFUL RESTRAINT, DISOBEDIENCE TO ORDER DULY PROMULGATED BY A PUBLIC SERVANT – CASE REFERRED AS MISTAKE OF FACT
21	III ADDITIONAL CHIEF METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA	FIR NO.552/2011, SN PURAM POLICE STATION, VIJAYAWADA	Compromised	SECTION 420, 506 OF IPC CHEATING AND WRONGFUL RESTAINT– CASE COMPROMISED
22	II Additional CHIEF METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA	FIR No.516/2008, Krishna Lanka Police Station, Vijayawada	Closed	SECTION 188 OF IPC DISOBEDIENCE TO ORDER DULY PROMULGATED BY A PUBLIC SERVANT – CASE DISPOSED
23	II ADDITIONAL CHIEF METROPOLITAN MAGISTRATE COURT, VIJAYAWADA CC.679/2007	FIR No.462/2006 KRISHNA LANKA POLICE STATION, VIJAYAWADA	Pending Trial	SECTION 143 OF IPC PERFORMED PROCESSION OF LORD KANAKA DURGA BEYOND PERMITTED TIME

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of orders(s)	Description of offence(s) & punishment imposed		Maximum Punishment Imposed
1	FIR No.210/2019 in CC No.409/2019 VI Metropolitan Magistrate Court, Vijayawada	DISOBEDIENCE OF PUBLIC SERVANT ORDERS (CONDUCTING RALLY)	FINE OF Rs.700	FINE OF Rs.700
	Nil	Nil	Nil	Nil
	Nil	Nil	Nil	Nil

*In the case of election to council of states or election to legislative council by MLAs,mention the election concerned in place of name of constituency.

Sd/- UMA MAHESWARA RAO BONDA

నేడు ఇండియా కూటమి సభ

- ముఖ్య అతిథులుగా రాజా, సీతారాం ఏచూరి, మల్లికార్జున ఖర్గే
- రేపు కడపకు రాహుల్ మాణిక్కం ఠాగూర్

విశాలాంధ్ర బ్యూరో–అమరావతి: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో ఇండియా కూటమి సభ జరుగుతుందని కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్ చెప్పారు. విజయవాడ ఆంధ్రరత్నభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిథులుగా సీపీఐ, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శులు డి.రాజా, సీతారామ్ ఏచూరి, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరవుతారని తెలిపారు. రాష్ట్రంలో జరిగే అవినీతి, అక్రమాలు, ల్యాండ్, శాండ్, భూకబ్జాలు గత ఐదేళ్లలో నరేంద్ర మోదీకి కనిపించలేదా అని ప్రశ్నించారు. బీజేపీతో అంటకాగుతున్న వైసీపీకి మోదీ కొమ్ముకాశారని, ఇప్పుడు అవినీతని గగ్గోలు పెడుతున్నారని, ఇది హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈనెల 11న కడప సభకు రాహుల్ గాంధీ హాజరవుతున్నారని తెలిపారు. పీసీసీ అధ్యక్షురాలు షర్మిల... వివేకా హత్య కేసులో ఆయన కుటుంబానికి న్యాయం జరగాలని పోరాడుతున్నార న్నారు. అనంతరం ఇండియా కూటమి ఎన్నికల కరపత్రాన్ని ఠాగూర్ విడుదల చేశారు. పీసీసీ ఎన్నికల పరిశీలకులు మనోజ్ చౌహాన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.గురునాథం, కొలనుకొండ శివాజి, పీసీసీ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎన్.రాజా, ప్రధాన కార్యదర్శి ఖుర్షీదా, విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

నేడు మంగళగిరి, నగరి, కడపలో జగన్ ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో–అమరావతి: వైసీపీ అధినేత, సీఎం జగన్ శుక్రవారం మూడు నియోజకవర్గాల్లో జరిగే బహిరంగ సభల్లో పాల్గొంటారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురామ్ వెల్లడించారు. ఉదయం 10 గంటలకు గుంటూరు పార్లమెంట్ పరిధిలోని మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్‌లో జరిగే ప్రచార సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30కు చిత్తూరు పార్లమెంట్ పరిధిలోని నగరిలోని పుత్తూరు కార్వేటినగరం రోడ్ కాపు వీధి సర్కిల్‌లోను, మధ్యాహ్నం మూడు గంటలకు కడప నగరంలోని మద్రాస్‌రోడ్ పొట్టి శ్రీరాములు సర్కిల్ ప్రచార సభలో సీఎం పాల్గొంటారని వివరించారు.

శంకరరావు... ఓ పార్టీకి వొత్తాసు సరికాదు: ఎమ్మెల్సీ చంద్రగిరి

బీసీ సంక్షేమ సంఘం నేత కేసన శంకరరావు ఒక పార్టీకి వత్తాసు పలకడం సరికాదని, బీసీ సంక్షేమ సంఘంలో ఎవరి అనుమతి తీసుకుని ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నారంటూ వైసీపీ ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం ప్రశ్నించారు. వైసీపీ తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజకీయాల్లోకి వెళ్లాలనుకుంటే శంకర్రావు బీసీ సంక్షేమ సంఘాన్ని వదిలి వెళ్లాలన్నారు. అలా కాకుండా బీసీ సంఘాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేయాలని చూస్తే సహించబోమన్నారు. టీడీపీ... బీసీలకు ఏం న్యాయం చేసిందని నిలదీశారు. రిజర్వేషన్‌లకు మించి బీసీలకు జగన్ అత్యధిక ప్రాధాన్యతిచ్చారని చెప్పారు.

ఓటమి భయంతోనే దాడులు

విశాలాంధ్ర బ్యూరో–అమరావతి: ఓటమి భయంతో ఎన్డీఏ కూటమి మహిళలపై దాడులకు దిగుతోందని మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘట నలపై ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాసినట్లు తెలి పారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, సాక్షాత్తు హోంమంత్రి తానేటి వనితపై దాడికి ప్రయత్నిం చడంతో దళితులు, మహిళలు భయాందోళనకు గురవుతున్నారన్నారని చెప్పారు. దళిత మహిళ తానేటి వనిత పై దాడి దళితుల పట్ల చంద్రబాబు వైఖరిని తెలియజేస్తుందన్నారు. మహిళలపై టీడీపీ ఆగడాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని ధ్వజమెత్తారు. విజయ వాడలో బోండా ఉమా కుమారుడు మహిళలపై దాడి చేశాడని, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డి కోడలిపై దాడి చేశారన్నారు. ఎన్నికల్లో టీడీపీ కూటమికి మహిళలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

NOTICE

In pursuance of the order S.O. No.2900(E) dated 24.10.2015 issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi, Coimbatore Pioneer Fertilizers Pvt. Ltd. brings to you the following Imported/Indigenous

100% Water Soluble Mixture of Fertilizers

1. NPK 19-19-19, 2. NPK 15-15-30, 3. NPK 13-40-13,
4. NPK 20-10-10, 5. 20-20-20

* Specifications: As per S.O. 2900 (E), dt. 24.10.25 & subsequent amendments. * Suitable to use through drip & Foliar application. * Packing available in 1 Kg to 25 Kg. * Supply & sale of above Water Soluble Mixture of Fertilizers grades will be done after 30 days.

Imported/Manufacture & Marketed by -
COIMBATORE PIONEER FERTILIZERS PVT LTD
Muthugoundanpudur Post, Via Sulur, Coimbatore - 641 402, Tamil Nadu.
Customer care: 0422-2360501, +91 9865166566, Mail: sales@kadir.ag

సంపాదకీయం

అంతులేని మోదీ అబద్ధాలు

వరదన కొట్టుకు పోతున్న వాడికి చిన్న కర్ర ముక్క కూడా ప్రాణ రక్షక ఉపకరణంగా కనిపిస్తుంది. అయితే ఆ కర్ర ముక్క ముంచేదో తేల్చేదో తెలియక పోవచ్చు. అప్పుడు మునిగిపోతున్న ఏ వ్యక్తికైనా సంధి ప్రేలాపనల లాంటివి సహజమే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మానసిక స్థితి ఇప్పుడు సరిగా ఇలాగే ఉన్నట్టుంది. ఒక్కో విడత పోలింగ్ పూర్తి అవుతున్నకొద్దీ మోదీలో ఓటమి భయం అంతకంతకూ పెరుగుతోంది. ఏకఛత్రాధిపత్యం అలవాటైన వ్యక్తి ఓటమిని జీర్ణించుకోవడం కష్టమే. ఇది మోదీ ఎదుర్కొంటున్న బాహ్య పరిస్థితి. అంతర్గత పరిస్థితి ఇంతకన్నా భయంకరంగానే ఉంది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ సీట్లు దక్కకుండా బీజేపీ అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించి ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి ఎదురైతే నితిన్ గడ్కరి, రాజ్‌నాథ్ సింగ్ లాంటి వారు పురి విప్పుతారు. ఆర్.ఎస్.ఎస్. నాయకత్వం కూడా మరింత అనువైన గడ్కరీ లాంటి వ్యక్తిపైనే ఆధారపడొచ్చు. ఆ పరిస్థితి కచ్చితంగా మోదీ ఏకఛత్రాధిపత్యానికి ముగింపే. గత నాలుగు రోజులుగా ఎన్నికల ప్రసంగాల్లో భాగంగా మోదీ ఉపన్యాసాలలో కనిపిస్తున్న అక్కసు చూస్తే ఆయన మానసిక స్థితి చెదిరిపోతోందన్న భావన కలుగుతోంది. అందుకే నిస్సిగ్గుగా అదానీ, అంబానీ టెంపోల నిండా డబ్బు సంచులు పంపుతున్నారని అందుకే రాహుల్ గాంధీ అదానీ, అంబానీ పేరెత్తడం లేదని మోదీ సంపూర్ణంగా నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. మోదీ ఈ మాటలు స్వానుభవంతో చెప్తున్నారని అందుకని అదానీ, అంబానీ పైకి ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్‌ను, సీబీఐని ప్రయోగించవచ్చు కదా అని రాహుల్ గాంధీ ఘాటుగానే సమాధానం ఇచ్చారు. రాహుల్ గాంధీ ఇటీవలి కాలంలో అంబానీ, అదానీ పేరెత్తడం లేదని మోదీ చేసిన వాదన ఆయన వాగ్దానాలలాగే పచ్చి బూటకం. మే మూడో తేదీన మహారాష్ట్ర లోని పుణేలో, మే 5న మధ్యప్రదేశ్‌లోని రత్లాంలో, మే 6న అదే మధ్యప్రదేశ్ లోని ఖర్గోన్ లో, మే ఏడున జార్ఖండ్ లోని లోహార్ దగా నియోజక వర్గంలో భాగమైన కొంబీర్ లో రాహుల్ అదానీ పేరెత్తి తీవ్ర విమర్శలు చేశారు. అంటే మోదీ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే. ఎవరు ఏ మాట చెప్పినా దాన్ని రాహుల్ గాంధీకో, కాంగ్రెస్ కో లేదా ప్రతిపక్షాలకో అంటగట్టే స్వభావం ఉంది. ఎన్నికల సమయంలో ఎజెండా నిర్ణయించవలసింది అధికార పార్టీ. కానీ మోదీ కి నిర్దిష్టమైన ఎజెండా ఏమీ లేదు. గత పదేళ్ల కాలంలో సాధించిన విజయాల గురించి చెప్పుకునే అవకాశమూ లేదు. ఇచ్చిన హామీ నెరవేర్చిన సందర్భమే లేదు. అయోధ్యలో రాముడికి గుడి కట్టించినందుకు హిందువులు ఏక మొత్తంగా మోదీని నెత్తికెత్తుకుంటారన్న ఆశా మిగలలేదు. ప్రధానమైన ఏ అంశాన్నీ అధికార పార్టీ ప్రతిపాదించనందువల్ల ప్రతిపక్షాలు లేవనెత్తే నిరుద్యోగం, ధరల పెరుగుదల లాంటి అంశాలే ప్రజలకు చర్చనీయాం శాలైనాయి. ఈ అంశాలే ఎన్నికల ఫలితాలను నిర్దేశించబోతున్నాయి. రాహుల్ ఈ మధ్య అదానీ, అంబానీ పేరెత్తక పోవడానికి వారి దగ్గర నుంచి టెంపోలకొద్దీ డబ్బు సంచులు అందడమేనని మోదీ అడ్డంగా వాదిస్తున్నారు. గత పదేళ్ల కింద అదానీ పేరు పెద్దగా ఎవరికీ తెలియదు. మోదీ అధికారంలోకి వచ్చిన తరవాతే అదానీ సంపాదించిన లాభాలు, స్వాధీనం చేసుకున్న వనరులు లెక్క లేనంతగా పెరిగిపోయాయి. చాలా మంది డబ్బు ఇచ్చి పుచ్చుకోవడమే, లేదా డబ్బు ఇచ్చి తమకు ప్రయోజనం కలిగించే పనులు చేయించుకోవడమే అవినీతి అనుకుంటారు. కానీ ఉన్నత పదవుల్లో ఉన్న వారి అవినీతి దీనికి అతీతమైంది. అవినీతి కేవలం వ్యక్తులకు, వారి ప్రయోజనాలకు పరిమితమైంది కాదు. లంచం మాత్రమే అవినీతి కాదు. ఒక వర్గం, లేదా గుప్పెడు మంది వ్యాపార ప్రయోజనాలకోసం ప్రభుత్వం రూపొందించే విధానాలను సిద్ధం చేయడం అన్నింటికన్నా పెద్ద అవినీతి. వ్యక్తుల స్థాయిలో అవినీతి వ్యక్తులకే నష్టం కలిగించవచ్చు. కానీ కొంతమంది సన్నిహితుల వ్యాపారాభివృద్ధి కోసం ప్రభుత్వ విధానాలను మెలి పెట్టడం అత్యంత ప్రమాదకరమైన అవినీతి. మోదీకి నా అనే వారు లేరు కనక అవినీతికి పాల్పడవలసిన అగత్యం ఏమిటి అనే ప్రశ్నించే వారిది అమాయకత్వం మాత్రమే కాదు. అవినీతి విస్తృతి దాని దుష్పరిణమాల లోతు పాతులు తెలియనందువల్లే బేలగా ఇలాంటి వాదనలు ముందుకు తోస్తుంటారు. హిందూ మతోన్మాద రాజకీయాలవల్ల మోదీ ఏలుబడిలో జరిగిన నష్టం కన్నా ఆయన అనుసరించిన ఆశ్రిత పెట్టుబడి దారీ విధానంవల్ల కలిగిన నష్టం చాలా ఎక్కువ. అందుకే ఆర్థికాంశాల సారమే రాజకీయాలు అంటారు.

అదానీ బాగోతం వెలికి వచ్చిన దగ్గర నుంచి ప్రతిపక్షాలు, ముఖ్యంగా రాహుల్ గాంధీ ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉన్నారు. అదానీతో మోదీకి ఉన్న సంబంధాన్ని ఎండగడ్తూనే ఉన్నారు. పార్లమెంటులోనూ ఈ అంశం అనేక సార్లు చర్చకు వచ్చింది. అదానీకి మోదీ మద్దతువల్ల జాతీయ ఖజానా, వనరులు ఎలా కొల్లబోతున్నాయో రాహుల్‌తో ప్రతిపక్షాలు అనేక సందర్భాలలో ఆందోళన వ్యక్తం చేశాయి. అదానీ మీద ఎవరెన్ని ఆరోపణలు చేసినా, ఆయనతో ఉన్న సంబంధాన్ని ప్రశ్నించినా ఒక్క సారి కూడా మోదీ పెదవి విప్పి సమాధానం చెప్పలేదు. పదేళ్ల పాటు ఈ విషయంలో మోదీ మౌనం చరిత్రాత్మకమైంది. వినాశకరమైంది. హిండెన్ బర్గ్ నివేదిక వెలువడిన తరవాతనైనా మోదీ ఒక్క మాటైనా మాట్లాడలేదు. ఆరోపణలను ఖండించలేదు. గౌతం అదానీ ప్రైవేటు జెట్ విమానాన్ని మోదీ వినియోగించుకున్న వైనాన్ని రాహుల్ పార్లమెంటు వేదిక మీద ఫొటోలు చూపి నిలదీసినా మోదీ నోరు మెదపలేదు. పేరుకు పరువు నష్టం కేసులో కొద్ది రోజులు రాహుల్ పార్లమెంటు నుంచి బహిష్కృతుడైనా అదానీ అంశాన్ని పదే పదే లేవనెత్తడమే అసలు కారణం. ఎన్నికల వాతావరణాన్ని రాజకీయ విశ్లేషకుల కన్నా, రాజకీయ నాయకులకన్నా రాజకీయ ప్రాపకంపై ఆధారపడ్డ పెట్టుబడిదార్లే కచ్చితంగా అంచనా వేస్తారేమో. అందుకే అదానీ నుంచి మోదీకి డబ్బు సంచులు అందడం ఆగిపోయిందేమో! అదానీ, అంబానీ వ్యాపార ప్రయోజనాలు ఏమిటో మోదీకి క్షుణ్ణంగా తెలిసినట్టే మోదీ నాడి చూసి ఆయన రాజకీయ భవిష్యత్తును నిర్ధారించుకునే సామర్థ్యం అంబానీ, అదానీకే కాదు ఆశ్రిత పెట్టుబడి దారీ వర్గంలో అపారంగా ఉంటుంది. మోదీ అసలు బెంగ ఇదే. అందుకని టెంపోలలో అదానీ, అంబానీ నుంచి డబ్బు ముడ్తున్నందువల్లే రాహుల్ వారి పేరెత్తడం లేదని పెద్ద రహస్యం కనిపెట్టినట్టు మోదీ ప్రచారం చేస్తున్నారు. 2014 ఎన్నికలు జరగడానికీ కొద్ది నెలల ముందు దాకా అంబానీ ఏ పక్షాన ఉండే వారో ఒక్కసారి గుర్తు తెచ్చుకుంటే పెట్టుబడిదార్లకు తమ ప్రయోజనాలు పరిరక్షించుకునే సామర్థ్యం ఎంత బలమైందో అర్థం అవుతుంది.

దేముడా నీవే నా నమ్మకం

రా బావ, ఏంటి ఈరోజు చాలా హుషారుగా ఆనందంగా నవ్వుతూ వస్తున్నావు ఏంటి కథ. అవునయ్యా నిజమె చెబుతాగా యిపుడు ఎందుకు ఏమిటి అని అడక్కుండా నా వెంట రావాలి. ఏమీ చెప్పకుండ రావాలంటె సరె పద బయలుదేరాం గద యిపుడు చెప్పు. నీతో చెబితె వద్దంటావని చెప్పలేదు. మా ఇంటి పక్కవార్ని తీసికెళ్లి నిన్న ఇండిపెండెంట్‌గా నామినేషను వేశా. భలే వాడివయ్యా యింత అనాలోచితంగా చేస్తావనుకోలేదు. ఎందుకు కోట్లు కాకపోయినా అయిదో పదో లక్షలు తగలేసుకోవడం. అంతేనా లేక ప్రధాన అభ్యర్థులు ఇండిపెండెంట్లను కొంటారు గదా అందుకా ఏంటి యింతగా దిగజారిపోయానా నీ దృష్టిలో ముందు పద దుర్గమ్మను, ఆపదమొక్కుల వాడను దర్శించుకొని మొక్కు తీర్చుకున్నాక అప్పుడు చెబుతా. కూర్చుని కొబ్బరి ముక్కలు తింటూ మొదలుపెట్టాడు. చూడు బావ దేముడు మంచివాళ్లను ఆదుకుంటాడా, లేక చెడ్డవాళ్లను ఆదుకుంటాడా. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణా అన్నారు గద. అందుకె నేను జీవితంలో ఎంతోమందికి ఉపయోగపడ్డాను. నా జీవితంలో ఎవరికి అపకారం చేయలేదు. అది నిజమె. ప్రధాన ప్రత్యర్థులు కోట్లు ఖర్చుచేసి లక్షల మందిని పార్టీ రీత్యా ఆకర్షించి పోటీ



చేస్తున్నారు. ఇపుడు నువు ఎలా గెలుస్తావు. అంతయు దైవ మాయ అని తెలిసె గదా అందరూ వెళ్లి మొక్కేది. నా మంచితనం గుర్తించి ఓటర్ల మనసు మార్చలేడా. అది సరెనయ్యా, ఇందుగలడని అందులేడని సందేహం ఏల అని ప్రహ్లాదుడన్నాడు. భగవంతుడు సర్వాంతర్యామి. అణువణువున ఆయన ఉంటాడని తెలుసు గదా. ఇంట్లో ఫొటో పెట్టుకుని పూజ చెయ్యవచ్చు గదా. భలే వాడివయ్యా రోజూ లక్షల మంది తిరుమల వెళ్లే వారికి ఆ మాత్రం తెలియక వెడుతున్నారా పైగా వ్యాపారంలో వాటా యిచ్చి లక్షల నగదు బంగారం హుండీలో వేసేవారంతా పిచ్చివాళ్లా నీ దృష్టిలో బావ. అది కాదయ్యా గతంలో స్త్రీలు యిళ్లకే పరిమితం. దగ్గర బంధువుల యింట్లో శుభకార్యం జరిగితె తప్ప బయటకు వెళ్లేవారు కాదు. సహజంగా పురుషుల కంటె స్త్రీలకు దైవ భక్తి ఎక్కువ అందుకని వూరికొక గుడి కడితె దైవ దర్శనం కోసమైనా యిల్లు విడిచి బయటకు రావడానికి అవకాశం ఉంటుంది కదా అని. అదిసరె భగవంతుడు నిరాకారుడు, నిర్గుణుడు, నిర్వికల్పుడు అంటారు. అంటె ఇలా ఉంటాడు అని ఇక ఆకారం లేదని, పలానా గుణాలు కలవాడని గాని కోరికలు కలవాడుకాదని చెబుతారు గదా. మరి ప్రస్తుతం దేవాలయాల్లో వివిధ రూపాలలో విగ్రహాలు ప్రతిష్ఠించారు. అదేమిటి. అంటె భక్తులు ఎలా ఊహించుకుంటె అలా దర్శనమిస్తాడు కనుక ఒకే ఆకారంలో ఉండడు గనుక నిరాకారుడు. శిష్టులను రక్షించేటపుడు ఒక ఆకారంలో దుష్టులను శిక్షించేటపుడు ఒక ఆకారంలో ఉంటాడు. అలాగె నిర్గుణుడు అంటె శిష్టుల యెడల మంచివాడుగ ఈ దుష్టుల యెడల చెడ్డవాడుగ ఉంటాడు. అలాగె ఆయనకు కోర్కెలు ఉండవని భక్తుల కోర్కెలు తీర్చడమె ఆయన పని గనుక నిర్వికల్పుడు అన్నారు. సరె వేదాంతుల వలె వల్లించావుగాని నేను మంచివాడనని మన వార్డు వారంతా నీతో సహా ఒప్పుకుంటారు గద. శిష్ట రక్షకుడు అయితె ఓటర్ల మనసు మార్చి నన్ను గెలిపించాలి కదా. అదెలా బావ నీకొక పార్టీ లేదు. వెనక వందల మంది కూడ లేరు కదా. భలేవాడివయ్యా అవన్ని ఉంటె ఆయనెందుకు. అయినా మంచి వాళ్లను కాకుండ పార్టీ ఉన్నంత మాత్రాన ప్రజల సొమ్ము దిగమింగి గుడి కట్టిస్తె వారిని గెలిపిస్తె యింకా దేముడెందుకు నాకు. మంచి వాళ్లను కాపాడలేని దేముడు ఎవరి కోసం చెప్పు. దాదాపు అన్ని ప్రధాన పార్టీల అభ్యర్థులంతా ముఖాన మచ్చ ఉన్నవారె నమ్మి గెలిపించిన ప్రజలకు చెప్పకుండ గెలుపు కోసం, సంపాదన కోసం పార్టీలు మారడం మరల గెలవడం, మరల సంపాదించడం. మరి అటువంటి వారి కంటె నేను మంచివాడినె కదా. నన్ను ఎందుకు గెలిపించడం చెప్పు. అదిసరె యిన్ని ప్రశ్నలు మాకనవసరం, సాక్షాత్తు నేనే భగవత్ స్వరూపుడను. నన్ను ధ్యానించి బీజేపీని గెలిపించి మోక్షం పొందండని ప్రధాని మోదీ ప్రవచనాలు పలుకుతున్నాడుగా. అది నిజమైతె అయోధ్యలో వేల కోట్లతో రామాలయం నిర్మించి బాల రాముణ్ణి దర్శించుకొని తన్మయత్వం పొంది హిందువులంతా అయోధ్య రాముణ్ణి దర్శించుకుని ముక్తి పొందండని చెబుతున్నాడుగ. అదె నేననేది అటువంటి అబద్ధాల మోదీని గెలిపించి ప్రధానిని చేసే దేముడు అవసరమా చెప్పు. నిజమె దేవుణ్ని నమ్మేకంటె స్వశక్తిని నమ్మడం మంచిది.

సెల్: 98855 69394

హర్యానాలో పరిణామాలు బీజేపీకి షాక్

జ్ఞాన్ పాఠక్

హర్యానాలో రాజకీయంగా తీవ్రమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం మైనారిటీలో పడి పోవడం, ఆ పార్టీలో రెండుగ్రూపుల మధ్య తగాదాల మూలంగా పెనుమార్పులు జరుగు తున్నాయి. 2024లో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో బీజేపీ పరిణామాలు రాష్ట్రంలోని పది లోక్‌సభ సీట్లను గెలుచుకునే అవకాశాలుండబోవని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మార్చి2వ తేదీన ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను తప్పించి, మరో ముఖ్యమంత్రిగా నయాబ్ సింగ్ సైనీ అధికారం చేపట్టారు. అయితే ఖట్టర్ గ్రూపుకి ఈ మార్పు ఇష్టంలేదు. జననాయక్ జనతాపార్టీతో (జెజెపీ) కలిసి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పుడు ముగ్గురు ఇండిపెండెంట్ ఎంఎల్‌ఏలు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించడంతో సైనీ ప్రభుత్వం మైనారిటీలో పడిపోయింది. జేజేపీ నాయకుడు మాజీ ఉపముఖ్యమంత్రి దుష్యంత్ చౌతాలా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేస్తే తాము మద్దతిస్తామని ప్రకటించారు. అలాగే ముగ్గురు ఇండిపెండెంట్లు కూడా కాంగ్రెస్‌కు తమ మద్దతు తెలిపారు. మార్చి 12న ఎన్‌డీఏలో చీలికలు వచ్చాయి. బీజేపీకి పది అసెంబ్లీ సభ్యులున్నారు. ఈ పరిణామం జరిగి రెండు నెలలు కూడా కాలేదు. తాజా పరిణామం తప్పనిసరిగా తాజా ఎన్నికలపై ప్రభావం ఉంటుంది. మొత్తం సీట్లు గెలుచుకోవాలని ఆశిస్తున్న బీజేపీకి ఈ వ్యవహారం గట్టి దెబ్బ అవుతుంది.

రాష్ట్రంలో గురువారం (9వతేదీ) నామినేషన్ల ఉపసంహరణకు చివరి రోజు. శుక్రవారం నుండి ఎన్నికల ప్రచారం జరగనుంది. అయితే శాసనసభలో, గవర్నరు విశ్వాసపరీక్షను కోరడానికి కొంత సమయం ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ యూనిట్ కోరింది. అసెంబ్లీలో విశ్వాసపరీక్ష జరపాలని బీజేపీ నాయకుడు దుష్యంత్ చౌతాలా కోరినట్లుగా వార్తలు వచ్చాయి. ఈ పరిణామాలకు ముందు రాష్ట్రపతి పాలనకు కాంగ్రెస్ అనుకూలంగా ఉన్నట్లు తెలిసింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం 10 సీట్లు బీజేపీ గెలుచుకున్నది. తాజా పరిణామాల నేపథ్యంలో, ఈసారి బీజేపీ మొత్తం సీట్లు గెలుచుకోవడం కష్టమే. మద్దతు ఉపసంహ రించుకున్న ముగ్గురు ఇండిపెండెంట్‌లు ఎంఎల్‌ఏ ఖట్టర్ తమ నాయకుడని సైనీని తిరస్కరిస్తున్నట్లు మార్చిలో జరిగిన పరిణామాల నేపథ్యంలో చెప్పారు. ఖట్టర్ అధికారంలో లేనందున సైనీ మద్దతు ఇవ్వడంలేదని చెప్పిన ఇండిపెండెంట్లు ఇప్పుడు ఖట్టర్‌పైన కూడా విమర్శలు గుప్పిస్తు న్నారు. గతంలో ఎన్నికల ప్రచారంలో ఖట్టర్ తమను హింసించారని ఇండిపెండెంట్లు ఇప్పుడు చెబుతున్నారు. ఖట్టర్‌కు ప్రజల ఆదరణ తగ్గింది. ఖట్టర్

నామినేషన్‌కు, రోడ్‌షోకు ప్రజలు పెద్దగా ఆసక్తి చూపలేదు. రోడ్‌షోలోనూ అభిమానులు ఎక్కువగా పాల్గొనలేదు. రోడ్డుకిరువైపులా చేరి కూడా ఖట్టర్‌ను చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపలేదు. ఎన్నికలపై కూడా ప్రజలు ఉత్సాహం చూపడంలేదని మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది.

2014లో ఖట్టర్‌ను ప్రధాని మోదీ రాజకీయాల్లోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రిని చేశారు. రాష్ట్రంలో బలంగాఉన్న జాట్‌లలో చీలికలు తేవాలని మోదీ పూనుకున్నారు. బలమైన జాట్ నాయకుడు లేనందున మోదీ తన లక్ష్యాన్ని నెరవేర్చుకున్నాడు. అయితే 2019 ఎన్నికలవ్పటికి బీజేపీ నాయకుడు దుష్యంత్ చౌతాలాకు జాట్‌ల మద్దతు లభించింది. ఈ పరిణామానికి కొన్ని నెలలముందు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పది సీట్లు గెలుచుకున్నది. ఆ తర్వాత బీజేపీకి రాజకీయంగా ప్రజల తోడ్పాటు తగ్గింది. దీంతో బీజేపీని కలుపుకుని ఖట్టర్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఐదేళ్లు గడిచిన తర్వాత 2024లో మోదీ లోక్‌సభ సీట్లను ఎన్‌డీఏలో భాగస్వామిగాఉన్న జేజేపీకి ఇవ్వకూడదని నిర్ణయించుకున్నారు. అంతేకాదు, ప్రభుత్వం నుంచి జేజేపీని బైటకు పంపించాలని ఆ పార్టీని హింసించారు. ఈ సంవత్సరం మార్చిలో జేజేపీతో పొత్తు రద్దయింది. జేజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని, అప్పుడు కాంగ్రెస్, బీజేపీతో సహా త్రికోణ పోటీ జరుగుతుందని తాము పది లోక్‌సభ సీట్లను గెలుచుకోవడం తేలికవుతుందని మోదీ భావించారు. అయితే తాజా పరిణామాలవల్ల ఈ పరిస్థితిలో మొత్తం సీట్లు బీజేపీ గెలుచుకునే పరిస్థితి లేదు.

రాష్ట్రంలోని పంజాబీలు, బీజేపీపై ఆగ్రహంతో ఉన్నారు. మనోహర్‌లాల్ ఖట్టర్ వ్యవహారం పంజాబీలకు నచ్చలేదు. ఖట్టర్‌కూడా పంజాబీనే. అయితే ఖట్టర్‌కు, రాష్ట్రంలో ఓబీసీలకు వైరం ఏర్పడింది. అందుకనే ఖట్టర్‌ను ముఖ్యమంత్రి స్థానం నుంచి తొలగించి ఓబీసీ రాజకీయ నాయకుడైన సైనీని ముఖ్యమంత్రిని చేశారు. అయితే ఇది బీజేపీకి బెడిసికొట్టింది. పంజాబీలు, ఓబీసీలు ఇప్పుడు బీజేపీని ఆదరించడం లేదు. ఈ రెండు వర్గాలు కూడా తమ ఆత్మగౌరవాన్ని నిలుపు కోవాలని నిర్ణయించాయి. ఆత్మగౌరవం నిలుపుకునేందుకే ముగ్గురు ఇండిపెండెంట్‌లు, ఎంఎల్‌ఏలు కూడా ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నారు. రైతుల పట్ల మోదీ అనుసరించిన వైఖరి, పెరిగిన నిరుద్యోగం బీజేపీ పలుకుబడి గణనీయంగా తగ్గిపోయింది. మైనారిటీలో పడిపోయిన బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు తీర్మానం ప్రవేశపెడితే, తాము కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామని దుష్యంత్ చౌతాలా ప్రకటించారు. అసెంబ్లీలో 88(మొత్తం 90) మంది ఎంఎల్‌ఏలు ఉన్నారు. బీజేపీకి 40మంది, కాంగ్రెస్‌కు 30మంది, జేజేపీకి 10మంది ఎంఎల్‌ఏలు ఉన్నారు. 2సీట్లు ఖాళీగా ఉన్నాయి. కర్నల్ నియోజకవర్గం నుంచి ఎంఎల్‌ఏగా ఎన్నికైన ఖట్టర్, రాణియా నియోజకవర్గం నుంచి ఎన్నికైన రంజిత్‌సింగ్ చౌతాలా రాజీనామా చేయడంతో 2సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడు మైనారిటీ బీజేపీ ప్రభుత్వం అలా ఉంటుందా లేక కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందా అని వేచి చూడాలి. రాష్ట్రంలో కాంగ్రెస్, ఆప్‌లు కలిసి లోక్‌సభకు పోటీ చేస్తున్నాయి. ఆప్ కురుక్షేత్ర నుంచి పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ 9 లోక్‌సభ సీట్లకు పోటీ చేస్తోంది. కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానాన్ని అసెంబ్లీలో పెట్టే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన రైతుల పోరాటాన్ని ఖట్టర్ ప్రభుత్వం అత్యంత దారుణంగా అణచివేసింది. ఈ నేపథ్యంలో రైతులంతా బీజేపీపై ఆగ్రహంతో ఉన్నారు. మళ్లీ వారి అనుగ్రహం పొందేందుకు మోదీ ఖట్టర్‌ను తొలగించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 58.21శాతం ఓట్లు లభించాయి. ఆ తరువాత కొద్ది నెలలకు జరిగిన ఎన్నికల్లో 36.49శాతానికి ఓట్లు తగ్గిపోయాయి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 28.51శాతం ఓట్లు లభించాయి. అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 28.08శాతం, జేజేపీకి 14.80శాతం ఓట్లు లభించాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఒంటరిగా పోటీచేసి గతంలో గెలిచినన్ని సీట్లు గెలవడం సాధ్యంకాదు. పైగా రాష్ట్ర బీజేపీలో గ్రూపులు కూడా ఉన్నాయి. ఈ సారి బీజేపీకి ఆశాభంగమే కలుగుతుంది.

‘ప్రజల సమస్యలా... రాజకీయాలా... ఏవి ముఖ్యం?’

బి.లలితానంద ప్రసాద్ (రిటైర్డ్ ప్రొఫెసర్)

ప్రజాస్వామ్యంలో రాజ్యాధికారానికి ఎన్నికలు తప్పనిసరి. ఎన్నికలు రాజకీయాలు అవిభాజ్యం. వీటి పరమార్థం ప్రజల సమస్యల పరిష్కారం. తద్వారా వారి జీవన ప్రమాణాల మెరుగుదల. ముఖ్యంగా అట్టడుగువారి జీవన స్థితిగతుల్ని ఉన్నతంగా ఉండేందుకు ప్రయత్నించడం ఆయా రాజకీయ పక్షాల వారి నేతల ఆలోచనలు, విధానాలు, ఆచరణలు ఈ లక్ష్యం దిశగా ఉండాలి. ఎప్పటిలాగానే గత సంవత్సరం కొన్ని రాష్ట్రాలలో ఎన్నికల ముందు తర్వాత ఇప్పుడు ఈ సాధారణ ఎన్నికలలో సర్వత్రా జరుగుతున్నది ఇందుకు పూర్తిగా భిన్నం. ప్రజలు సమస్యలు పూర్తిగా నిర్లక్ష్యంచేస్తూ కేవలం రాజకీయాల కేంద్రంగా పరిభ్రమిస్తున్నాయి. దీనికి వామపక్షపార్టీలు లాంటివి తప్ప, ఏ రాజకీయ పక్షము మినహాయింపు కాదనేది వాస్తవం. ఆఖరికి ప్రజా ప్రయోజనాలు పరిరక్షించాల్సిన మీడియా సైతం దీనికి అతీతం కాకపోవటం విచారకరం.

మన దేశంలో సమస్యలకు కొదవలేదు. పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, ధరల పెరుగుదల, సరైన పోషకాహారం, విద్య, వైద్యం లాంటి అత్యవసరాలు కొరత, సర్వత్రా నెలకొన్న అవినీతి, అలసత్వం, ద్విగుణీకృతం అవుతున్న ప్రాంతీయ అసమానతలు, మౌలిక సదుపాయాల కొరత, పెరుగుతున్న రుణభారం, వివక్షతలు, సామాజిక జీవనంలో మత ప్రవే యం,స్వేచ్ఛ - సమానత్వం- సౌభ్రాతృత్వము హరించడం, అమాయకులపై నిర్హేతుక దాష్టికం, ప్రభుత్వ అంగాల దుర్వినియోగం, సహజీవనం, సమ భావనలకు తూట్లు పొడవటం, ఆశ్రిత కుబేరులను కాపాడటం, నిష్కారణంగా అమాయకులపై దమన కాండ, నిరంకుశ ఏక వ్యక్తి స్వామ్యం, సమస్త విలువలు నైతికత ప్రమాణాలకు తిలోదకాలు ఇవ్వటం లాంటివి ప్రజల బతుకులను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకిక తత్వం, సమాఖ్య వ్యవస్థలకు ప్రమాదం వాటిల్లుతుందని ఆలోచనా పరులు ఆందోళన చెందుతున్నారు.

అంతర్జాతీయ సర్వేల ప్రకారం, వివిధ రకాల సూచికలలో మన దేశం అట్టడుగున ఉండడం సర్వసాధారణం అయింది. అది మానవ అభివృద్ధి సూచిక అయిన బాలలు- మహిళలకు

సంబంధించిన ఆరోగ్యం - పౌష్టికాహార అందుబాటు, బాలల వయసు- ఎత్తు- బరువుల దామాషాలకు సంబంధించి మీడియా స్వేచ్ఛ, ఆర్థిక అంతరాలకు సంబంధించినా అత్యంత కింది స్థాయి. పర్యవసానంగా తలసరి ఆదాయం/ వినియోగం/ ఉత్పత్తిలలో కూడా ఇదే అధ్వాన్న పరిస్థితి. చిన్న దేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక కన్నా దిగువన ఉండటం శోచనీయం. తలసరి ఆదాయం పరంగా 2022- 23లో 189 దేశాల సరసన మన దేశం 147 వ స్థానంలో నిలిచింది. అయితే ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం, దేశ సంపదలు 40 శాతం అపర కుబేరులు అయిన ఒక శాతం జనాభా దగ్గర పోగు పడింది. కొందరి సంపద అందరిది ఎలా అవుతుంది? సరైన పోషకాహారం లభించక దేశీయంగా ఏటా 17 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు.

పనికి ఉపాధికి ఎలాంటి రక్షణ భద్రత ఆశించిన మేర లేవు. దేశవ్యాప్తంగా నిరుద్యోగులలో 83 శాతం యువతే. ఇటీవల అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐఎల్‌ఓ) వెల్లడించింది. ఇక సంఘటిత రంగంలో కూడా అవసరమైన విద్య, నైపుణ్యాల కొరత కారణంగా అవకాశాలు అనర్హుల మధ్య అంతరాన్ని అంతకంతకు పెంచు తున్నాయి. దేశం మొత్తం మీద కేవలం ఏడు శాతం, కళాశాలలో నూరు శాతం ప్రాంగణ నియమాలకు నోచుకుంటు న్నాయి.

ప్రాంగణ నియామకాలు తగ్గడానికి నైపుణ్యాల కొరత ముఖ్య కారణ మని 66శాతం నియామక సంస్థలు చెబుతు న్నాయి.వీటి ప్రభావం తయారీ రంగంపై పడుతుంది. దేశంలోని ప్రతి నలుగురు ఎంబీఏలలో ఒకరు, ఐదుగురు ఇంజనీర్లలో ఒకరు, ప్రతి పదిమంది పట్టభద్రులలో ఒక్కరే ఉద్యోగ అర్హత కలిగి ఉన్నారంటే వారి నైపుణ్యాలకు ప్రతీకలివి. ఏటా ఉద్యోగాల వేటలో కొత్తగా చేరే కోటి 30 లక్షల మందిలో అత్యధికులు నిరుద్యోగులు గానే మిగిలిపోతున్నారు. 25 ఏళ్లలోపు పట్టభద్రులు 42శాతం పైగా నిరుద్యోగులుగా మిగిలి పోతున్నారని అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యా లయం అధ్యయనంలో మదింపు చేసింది. డిగ్రీలు, స్నాతకోత్సవ పట్టాలతో ఉద్యోగ అర్హతలేని కొత్త తరం సృష్టిలో తప్పు ఎవరిది? 10 కోట్ల ఉద్యోగాలు ఉన్న అందిపుచ్చుకోవడానికి నైపుణ్య యువత లేదని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ) స్వీయ విద్యుక్త ధర్మాన్ని గాలికి వదిలేసింది. రాజకీయాలకు ఇచ్చే ప్రాధా న్యత సమస్యల పరిష్కారానికి ఇవ్వని ప్రభుత్వాల దశాబ్దాల వైఫల్యా లకు తరాలు తరాలు మూల్యం చెల్లిస్తున్నాయి. ఇటీవల యూపీలో ఐదవ తరగతి అర్హత గల పోలీసు ఉద్యోగాలకు 3700 మంది పీహెచ్‌డీలు అప్లై చేశారంటే పరిస్థితి ఎంత భయానకంగా ఉందో తెలుస్తుంది.

ప్రజల కొరకు ప్రజల చేత ప్రజలే నిర్మించుకునేది ప్రజా స్వామ్యం. మన దేశంతో పాటు ఇతర చోట్ల ప్రజల స్థానంలో కార్పొరేట్లు అనేది వాస్తవంలో సర్వత్ర స్థిరపడింది. దశాబ్దం కిందటి స్టాక్ మార్కెట్ ఇండెక్స్ 25 వేల నుండి ఇటీవల 75000 అయింది. అదే దామాషాలో వాటి విలువ అప్పటి 100 లక్షల కోట్ల నుండి 400ల లక్షల కోట్లకు చేరింది. దేశ జీడీపీని మించిపోయింది. సాక్షాత్తు దేశ ప్రధాని మోదీ ఆస్ట్రేలియా, శ్రీలంక లాంటి దేశాల్ని మన దేశంలో ఎవరి నుండి ఏమి కొనాలో బహిరంగంగానే నిస్సంకోచంగా చెప్పారు. ‘హిడెన్ బర్గ్’ నివేదిక ద్వారా ప్రజలందరికీ చెందిన ప్రభుత్వ ఆస్తుల్ని/ సంస్థలని అదానీలాంటి వారికి ప్రభుత్వం పప్పు బెల్లంలా పంచడం తెలిసిందే. ఉదాహరణకు జీవిత బీమా సంస్థ ఈ గ్రూపులో గత మార్చి 31 లో వారి పెట్టుబడులు రూ.38,471 కోట్లుకాగా, ఈ మార్చి 31కి రూ.61,210 కోట్లకు పెంచింది. అంటే రూ.22,378 కోట్లు అదనంగా 59 శాతం పెంపుతో ఇలాంటివి కొల్లలు.

ఎన్నికల బాండ్ల బండారం వీటి నిర్వాహకం ఏ స్థాయిలో ఉందో సభ్య ప్రపంచానికి కళ్ళకు కట్టించింది. దీనిలో అత్యధిక శాతం అధికార పార్టీది. మిగతా అందరివి కలిపిన దానికి సమం కావు. గతంలో పెద్దనోట్ల రద్దు లాగానే ఇక్కడా సలుపు తెలుపు అయింది. నెల నెల పెరుగుతున్న జీఎస్టీ ఆదాయాలు ప్రజల్ని పీల్చి పిప్పి చేస్తున్నవే. ‘వాషింగ్ మిషన్’ ద్వారా ఈ పదేళ్లలో దాదాపు పాతిక మంది పైగా ప్రత్యర్థులు/ పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ తప్పుడు విధానాలను వ్యతిరేకించిన వారిని దర్యాప్తు సంస్థల ద్వారా అధికారపక్ష తీర్థంతో పునీతులయ్యారు. అధికారం ప్రత్యర్థులను పరిమార్చే పరికరంగా అవతరించింది. ప్రభుత్వ అంగాలు అన్నీ కాదన్న వారిని హింసిస్తున్నారు. ‘విశ్వసనీయత’ అనే మాటనే సంపూర్ణంగా పాక్షిక మీడియా విస్మరించింది. ‘నామెప్పిమ్ము’అన్నట్లు ‘మ్యానుఫ్యాక్చరింగ్ న్యూస్’ కర్మాగారాల లాగా తయారయ్యాయి కొన్ని పత్రికలు.

సెల్: 9247499715

డీకే ఆరోపణలకు కుమారస్వామి ఖండన

బెంగుళూరు: ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణ కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణకు చెందిన అశ్లీల వీడియోల విడుదల వెనుక తన హస్తం ఉన్నట్లు కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చేసిన ఆరోపణలను మాజీ సీఎం కుమారస్వామి ఖండించారు. జేడీఎస్ నేత స్పందిస్తూ... అవును ప్రొడ్యూసర్‌ను, డైరెక్టర్‌ను, యాక్టర్‌ను అన్నీ తానేనని కుమారస్వామి వ్యంగ్యంగా చెప్పారు. ఇలాంటి కథలన్నీ సినిమాల్లో ఉంటాయన్నారు. మీదగ్గర ఏదైనా ఉంటే చెప్పండని అడిగారు. ప్రజ్వల్ రేవణ్ణ కథ వెనుక తన పాత్ర ఉన్నట్లు శివకుమార్ ఆరోపిస్తున్నారని, అతనికి తోచింది అతనిని చెప్పనివ్వండని, సరైన సమయంలోనే ఆ విషయంపై స్పందిస్తానని కుమారస్వామి తెలిపారు. వందల మంది మహిళల్ని వేధించినట్లు ప్రజ్వల్ రేవణ్ణపై ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం అతను ఆచూకీలేదు. విదేశాలకు వెళ్లినట్లు సమాచారం. ఇక ఆయన తండ్రి హెచ్‌డీ రేవణ్ణ... ఓ కేసులో అరెస్టు అయ్యారు.

మోదీ కరిష్మా భ్రమే

- దక్షిణాది రాష్ట్రాల్లో కమలానికి రిక్తహస్తమే
- బీజేపీ ఓటమి సాధ్యమే: యోగేంద్ర యాదవ్

న్యూదిల్లీ: ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని అధికారానికి దూరం చేయడం సాధ్యమేనని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు యోగేంద్ర యాదవ్ అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఆ దిశగా సరైన వ్యూహాలతో ముందుకు పోవట్లేదని పేర్కొన్నారు. మోదీ కరిష్మాతో ఈ ఎన్నికల్లో గట్టెక్కవచ్చని కొందరు బీజేపీ నేతలు భావిస్తున్నారని, అయితే, అదంతా ఓ భ్రమ మాత్రమేనని కొట్టిపారేశారు. పశ్చిమ బెంగాల్, బీహార్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల ఫలితాలే దిల్లీలో ఎవరికి అధికారం దక్కబోతున్నదన్న విషయాన్ని నిర్ణయిస్తాయని తేల్చిచెప్పారు. ఈ మేరకు కన్నడ న్యూస్ వెబ్‌సైట్ 'ఈదిన'కు ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఇంటర్వ్యూలో యోగేంద్ర యాదవ్ చెప్పిన కీలక అంశాలను పరిశీలిస్తే... ఈ లోక్‌సభ ఎన్నికల అనంతరం దేశంలో స్పష్టమైన మార్పు వచ్చే అవకాశమున్నదని చెప్పారు. బీజేపీని అధికారం నుంచి దూరం చేయడం సాధ్యమేనని తొలి

రెండు దఫాల్లో జరిగిన పోలింగ్ సరళిని చూస్తే అర్థమవుతున్నదన్నారు. మోదీ కరిష్మాతో ఈ ఎన్నికల్లో నెట్టుకురావొచ్చని బీజేపీ పరివారం అనుకొంటున్నదని, అయితే, అదంతా ఓ భ్రమ మాత్రమేనని, మోదీ మ్యాజిక్ ఈ ఎన్నికల్లో పనిచేసే అవకాశమేలేదని యోగేంద్ర స్పష్టం చేశారు. రామమందిరాన్ని ఎన్నికల ప్రచారాస్త్రంగా బీజేపీ వాడుకోవాలనుకొంటున్నదని, అయితే, మందిరం ఉన్న యూపీలోనే అక్కడి ప్రజలు ఆ విషయాన్ని ఎప్పుడో మరిచిపోయారన్నారు. దేశ ప్రజలను ప్రస్తుతం ఇబ్బందులకు గురిచేస్తున్న సమస్యలపైనే యావత్తు జాతి మాట్లాడుకొంటున్నదన్నారు. గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హర్యానా, చత్తీస్‌గఢ్, దిల్లీ, యూపీ వంటి హిందీ రాష్ట్రాల్లో గరిష్ఠంగా ఎన్ని సీట్లు గెలుచుకోవాలో బీజేపీ 2019లోనే గెలిచిందని, ఇప్పుడు ఆ రాష్ట్రాల్లో కొత్తగా గెలుచుకొనే సీట్లు ఏమీ లేవన్నారు. రైతుల ఆందోళన కారణంగా రాజస్థాన్, హర్యానా సరిహద్దు ప్రాంతాల్లో బీజేపీపై తీవ్ర వ్యతిరేకత పెరిగిపోయిందని, హర్యానాలో బీజేపీ నేతలను అసలు ఊర్లలోనికే రానివ్వట్లేదని యోగేంద్ర చెప్పారు. అంటే ఆ రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయని స్పష్టం చేశారు. ఒడిశా నుంచి కేరళ వరకూ దక్షిణాది తీరప్రాంత రాష్ట్రాల్లో బీజేపీకి వచ్చే సీట్లేమీ లేవన్నారు. బెంగాల్, బీహార్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలే వచ్చే లోక్‌సభ ఎన్నికల ఫలితాలు నిర్ణయిస్తాయన్నారు. ఈ రాష్ట్రాల్లో విపక్షాలు బలంగా ఉండటమే దీనికి కారణమని, ఇక్కడ ప్రతిపక్షాలు మెజారిటీ సీట్లు సాధిస్తే... మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయగలమన్న బీజేపీ ఆశలు నెరవేరే అవకాశమే లేదని ఆయన విశ్లేషించారు.

'ఆయన కుమారుడిని కానందువల్లే'

శరద్ పవార్‌పై అజిత్ విమర్శ

పూణె: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్‌పై మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన కుమారుడిని కానందువల్లే తనకు రాజకీయ అవకాశాలు రాలేదన్నారు. 80 ఏళ్లు దాటిన తర్వాత కొత్తవారికి అవకాశం (పార్టీ పగ్గాలు) ఇవ్వాలన్నారు. బీజేపీతో కలిసి పనిచేసే విషయంపై గతంలో సంప్రదింపులు జరిపినట్లు శరద్ పవార్ అంగీకరించడం గొప్ప విషయమన్నారు. పుణెలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో బాబాయ్‌పై అజిత్ పవార్ ఈ విమర్శలు గుప్పించారు. 'నా వయసు 60 ఏళ్లపైనే. మనకు అవకాశం రావాలా... వద్దా. మనం ఏమైనా తప్పు చేస్తున్నామా... అందుకే ఈ భావోద్వేగం. పవార్ సాహెబ్ కూడా మనకు దైవంతో సమానం. అందులో ఎటువంటి సందేహం లేదు. కానీ, ప్రతి వ్యక్తికీ ఓ సమయం ఉంటుంది. 80 ఏళ్లు దాటిన తర్వాత కొత్తవారికి అవకాశం కల్పించాలి. పవార్ కుమారుడినైతే నాకు అవకాశం వచ్చేదా... అలా అయితే వచ్చి ఉండేది. ఆయన కుమారుడిని కానందువల్లే ఆ పార్టీ పగ్గాలు చేపట్టే అవకాశం రాలేదు. ఇదెక్కడి న్యాయం' అని అజిత్ పవార్ ప్రశ్నించారు. శిరూర్ లోక్‌సభ పరిధిలో ప్రచారం నిర్వహించిన అజిత్... శరద్ పవార్ తీరుపై విమర్శలు చేశారు. బీజేపీతో కలిసి పనిచేయాలని శరద్ పవార్ గతంలో ప్రయత్నించడంపైనా అజిత్ స్పందించారు. తనతోపాటు ప్రఫుల్ పటేల్ సమక్షంలోనే బీజేపీ అధిష్ఠానంతో ఆరుసార్లు భేటీలు జరిగాయన్నారు. దిల్లీ నుంచి ముంబైకి తిరిగి వచ్చిన తర్వాతే పవార్ నిర్ణయం మార్చుకున్నారని, అనంతరం శివసేనతో కలిసి పనిచేయాలని నిర్ణయించారని అన్నారు. ఆ పార్టీతో పొత్తు పెట్టుకునే ఉద్దేశం లేకుంటే చర్చలు ఎందుకు జరిపారని ప్రశ్నించారు. మరోవైపు పూణె జిల్లాలోని బారామతి లోక్‌సభ స్థానం పవార్ కుటుంబానికి కంచుకోటగా ఉంది. మే ఏడున ఇక్కడ పోలింగ్ జరిగింది. అజిత్ భార్య ఇక్కడి నుంచి పోటీ చేయగా... శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే ప్రత్యర్థిగా బరిలో నిలిచారు. ఇదిలా ఉంటే... అజిత్, మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఎన్‌సీపీని వీడి ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన విషయం తెలిసిందే. బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయగా అజిత్ ఉప ముఖ్యమంత్రి అయ్యారు.

అది మీ వ్యక్తిగత అనుభవమా?

అంబానీ, అదానీ అంశంలో మోదీకి రాహుల్ కౌంటర్

న్యూదిల్లీ: 'అంబానీ, అదానీ నుంచి కాంగ్రెస్‌కు ఎంత ముట్టింది' అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. అంబానీ, అదానీలు డబ్బు పంపుతున్నారంటూ వ్యక్తిగత అనుభవంతో మాట్లాడుతున్నారా అని మోదీని రాహుల్ ఎదురు ప్రశ్న వేశారు. కాగా, తెలంగాణలోని వేములవాడలో జరిగిన ఎన్నికల సభలో మోదీ మాట్లాడుతూ 'తెలంగాణ గడ్డ నుంచి నేను ఒకటి అడగాలనుకుంటున్నా. గడచిన ఐదేళ్లుగా అదానీ, అంబానీలపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్... ఎన్నికల ప్రక్రియ మొదలు కాగానే ఎందుకు మౌనం దాల్చిందో స్పష్టం చేయాలి. అదానీ, అంబానీ నుంచి ఎన్ని టెంపో లోడ్ల ధనం ముట్టింది... ఏం ఒప్పందం కుదిరింది... రాత్రికి రాత్రే అంబానీ, అదానీలపై ఆరోపణలు ఆగిపోయాయని మోదీ ప్రశ్నించారు. మోదీ వ్యాఖ్యలను రాహుల్ తాజాగా తిప్పికొట్టారు. అంబానీ, అదానీలు డబ్బు పంపుతున్నారంటూ వ్యక్తిగత అనుభవం దృష్ట్యా మాట్లాడుతున్నారా అని మోదీని ప్రశ్నించారు. 'మోదీ జీ.. మీరు భయపడుతున్నారా..? సాధారణంగా మీరు అదానీ, అంబానీల గురించి అంతర్గతంగా మాట్లాడరు. డోర్లు మూసి ఉన్నప్పుడే వారి గురించి ప్రస్తావిస్తారు. కానీ మొదటిసారి మీరు వారి గురించి బహిరంగంగా మాట్లాడారు. వారు టెంపోల నిండా డబ్బులు పంపుతారని మీకు తెలుసు. అది మీ వ్యక్తిగత అనుభవమా' అని రాహుల్ ప్రశ్నించారు. ఆ ఇద్దరు పారిశ్రామిక వేత్తల వద్దకు కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐలను పంపించి వీలైనంత త్వరగా విచారణ జరిపించండి అంటూ రాహుల్ ఎద్దేవా చేశారు. బీజేపీ అవినీతి టెంపోకు డ్రైవర్ ఎవరో, హెల్పర్ ఎవరో దేశం మొత్తానికి తెలుసునన్నారు. ఈ మేరకు 46 సెకన్ల నిడివిగల వీడియోను రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

సీబీఐని రాష్ట్రాలకు పంపే అధికారం ఎవరిది?

కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీం

న్యూదిల్లీ : కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) పని తీరులో తమ పాత్ర లేదన్న కేంద్రం వాదనను సుప్రీం కోర్టు తిరస్కరించింది. కేసులను విచారించేందుకు దర్యాప్తు సంస్థను రాష్ట్రాలకు పంపే అధికారం ఎవరికి ఉందని సూటిగా ప్రశ్నించింది. 'దర్యాప్తు కోసం సీబీఐ వేరే రాష్ట్రానికి వెళ్లడానికి అధికారం ఇచ్చే అధికారం ఎవరికి ఉంటుంది?' అని న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం... కేంద్రం తరపున హాజరయిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ప్రశ్నించింది. దానికి ప్రతిస్పందనగా, మెహతా చివరకు 'కేంద్ర ప్రభుత్వం' అని చెప్పారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 131 కింద పశ్చిమ బెంగాల్ రాష్ట్రం దాఖలు చేసిన దావాను సుప్రీం కోర్టు విచారణ చేసింది. రాష్ట్ర అధికార పరిధిలోని కేసులలో సీబీఐకి ఏకపక్షంగా దర్యాప్తు చేయడానికి అధికారం ఇవ్వడం ద్వారా కేంద్ర ప్రభుత్వం 'జోక్యం' చేసుకుంటోందని ఆరోపించింది. ఆర్టికల్ 31 కేంద్రం, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య వివాదంలో సుప్రీం కోర్టుకు అసలు అధికార పరిధికి సంబంధించినది. దిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ (డీఎస్‌పీఈ) చట్టం-1946లోని సెక్షన్ 6 ప్రకారం నవంబరు 2018లో రాష్ట్రం తన భూభాగంలో సీబీఐ దర్యాప్తునకు సాధారణ సమ్మతిని ఉపసంహరించుకున్నప్పటికీ, కేంద్రం సీబీఐని నియమించడాన్ని కొనసాగిస్తోందని పశ్చిమ బెంగాల్ పేర్కొంది. పశ్చిమ బెంగాల్‌లో సీబీఐ 15 కేసులు నమోదు చేసింది. దీనిపై స్పందించిన సొలిసిటర్ జనరల్ ఈ దావా కొనసాగించదగినది కాదని, ప్రారంభంలోనే కొట్టివేయాలని వాదించారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కేంద్రాన్ని ఈ దావాలో ప్రతివాదిగా చేసిందని, సీబీఐ 'కేంద్ర పోలీసు దళం' అని పిటిషనర్లు తప్పుగా పేర్కొన్నారని, సీబీఐ ఎక్కడ, ఎలా దర్యాప్తు జరిపిందన్న విషయంలో కేంద్రం పాత్ర లేదని ఆయన వాదించారు. తుషార్ మెహతా వాదనను తోసిపుచ్చుతూ, న్యాయమూర్తి మెహతా డీఎస్‌పీఈ చట్టంలోని సెక్షన్ 5(1) గురించి, ప్రధాన దర్యాప్తు సంస్థను నియంత్రించే శాసనం గురించి కేంద్రం ఏమనుకుంటుందో తెలుసుకోవాలని కోరారు. చట్టంలోని సెక్షన్ 5(1) ప్రకారం, 'కేంద్రపాలిత ప్రాంతం కాకపోయినా, దిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ (సీబీఐ) సభ్యుల అధికారాలు, అధికార పరిధి లేదా ఏదైనా నేరాలు లేదా తరగతుల దర్యాప్తుపై ఒక రాష్ట్రంలోని ఏ ప్రాంతానికి (రైల్వే ప్రాంతాలతో సహా) విస్తరించే ఉత్తర్వులు జారీ చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది' అని వివరిస్తుంది. జస్టిస్ మెహతా చట్టంలోని సంబంధిత సెక్షన్‌ను ప్రస్తావిస్తూ, 'మీరు చెప్పేది నిజమైతే, సెక్షన్ 5(1) కేంద్ర ప్రభుత్వానికి సీబీఐకి ఉన్న అధికారాలు, అధికార పరిధిని నిర్వచించే అధికారం, అధికార పరిధిని ఎందుకు ఇస్తుంది?' అని తుషార్ మెహతాను సూటిగా ప్రశ్నించారు. దీనికి సొలిసిటర్ జనరల్... 'ఎవరైనా చేయవలసి ఉంటుంది' అని అన్నారు. దీంతో న్యాయమూర్తి మెహతా 'ఎవరు?' అని ప్రశ్నించారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ, సీబీఐ డైరెక్టర్ కావచ్చు అని చెప్పినప్పుడు... జస్టిస్ మెహతా సెక్షన్ 5(1) ని మళ్లీ ప్రస్తావించి 'డైరెక్టర్ అంటే కేంద్ర ప్రభుత్వం కావచ్చా' అని అడిగారు. 'డైరెక్టర్, కేంద్ర ప్రభుత్వం ఒకటే అంటున్నారా? సెక్షన్ 5(1) ప్రకారం అధికారం కలిగిన కేంద్ర ప్రభుత్వ శాఖ ఏది?' అని న్యాయమూర్తి ప్రశ్నించారు. సొలిసిటర్ జనరల్ చివరకు అది సిబ్బంది, శిక్షణ విభాగం లేదా హోం మంత్రిత్వ శాఖ కావచ్చునని అంగీకరించారు. దీంతో న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ దాఖలు చేసిన అసలు వ్యాజ్యం నిర్వహణపై కోర్టు తన తీర్పును రిజర్వు చేసింది.

సిబ్బంది మూకుమ్మడి సెలవు.. 30 మందిపై వేటు

న్యూదిల్లీ: టాటా గ్రూప్ అధ్వర్యంలోని ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో నెలకొన్న వివాదం రోజురోజుకూ ముదురుతోంది. సిబ్బంది మూకుమ్మడి సెలవులతో సుమారు 100 విమానాలను ఎయిరిండియా సంస్థ రద్దు చేసిన విషయం తెలిసిందే. దీంతో సెలవులు పెట్టి విమాన సేవలకు అంతరాయం కల్పించిన వారిపై సంస్థ తాజాగా చర్యలకు ఉపక్రమించింది. సుమారు 30 మంది సిబ్బందిపై సంస్థ వేటు వేసింది. ఈ మేరకు బుధవారం రాత్రి 30 మంది సిబ్బందికి సంస్థ తొలగింపు నోటీసులు పంపినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. సర్వీస్ రూల్స్ ఉల్లంఘించిన కారణంగా తక్షణమే వారిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు సంస్థ నోటీసుల్లో పేర్కొంది. సరైన కారణం లేకపోయినా కావాలనే సెలవు పెట్టారని, ముందస్తు ప్రణాళిక ప్రకారమే ఇదంతా చేశారని ఉద్యోగులకు పంపిన నోటీసుల్లో సంస్థ పేర్కొంది. సంస్థ యాజమాన్య విధానాలను నిరసిస్తూ అనారోగ్య కారణాలతో 200 మందికిపైగా క్యాబిన్ సిబ్బంది ఒకేసారి సెలవు పెట్టిన విషయం తెలిసిందే. దీంతో ఏకంగా 100కి పైగా దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు చేయాల్సి వచ్చింది. షెడ్యూల్ ప్రకారం విధులకు హాజరు కావాల్సిన సిబ్బంది చివరి నిమిషంలో సిక్ లీవ్ పెట్టడంతోనే ఈ సమస్య ఉత్పన్నమైందని తెలిపారు. ఫలితంగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ ప్రభావం సుమారు 15 వేల మంది ప్రయాణికులపై పడినట్లు ఆ వర్గాలు తెలిపాయి. మరోవైపు విమానాల రద్దుపై నివేదిక సమర్పించాలని ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ యాజమాన్యాన్ని పౌరవిమానయాన శాఖ కోరింది.

కోటాలో విద్యార్థి అదృశ్యం

కోటా: ఉన్నత చదువులు, ఉద్యోగాల కోచింగ్‌కు ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు, అదృశ్యాలు కలకలం రేపుతున్నాయి. ఒత్తిడి కారణంగా ఇప్పటికే కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. తాజాగా మరో విద్యార్థి ఎవరికీ కనిపించకుండా వెళ్లిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఐదేళ్ల పాటు ఇంటికి దూరంగా వెళ్లిపోతున్నానంటూ తల్లిదండ్రులకు మెసేజ్ చేసి మరీ వెళ్లిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గంగారాంపూర్‌లోని బమన్‌శాస్‌కు చెందిన 19 ఏళ్ల రాజేంద్ర మీనా కోటాలో మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్‌కు సిద్ధమవుతున్నాడు. స్థానికంగా ఉన్న ఓ హాస్టల్‌లో ఉంటూ కోచింగ్ క్లాస్‌లకు హాజరవుతున్నాడు. ఈ క్రమంలో ఈనెల 6వ తేదీన అతడు అదృశ్యమయ్యాడు. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో తాను ఉంటున్న రూమ్‌ను ఖాళీ చేసి వెళ్లిపోయాడు. వెళ్లిపోయేముందు రాజేంద్ర మీనా తన తండ్రి జగదీశ్ మీనాకు ఓ సందేశం పంపాడు. 'నేను ఐదేళ్ల పాటు ఇంటి నుంచి వెళ్లిపోతున్నాను. నా చదువు కొనసాగించాలని అనుకోవడం లేదు. ఇప్పుడు నా వద్ద రూ.8 వేలు ఉన్నాయి. ఫోన్ కూడా అమ్మేస్తున్నాను. నా వద్ద ఉన్న సిమ్‌ను కూడా తీసేస్తున్నా. అమ్మకు చెప్పండి నా గురించి చింతించొద్దని. నేను ఎలాంటి రాంగ్ స్టెప్ తీసుకోను. అందరి నంబర్లూ నా దగ్గర ఉన్నాయి. అవసరమైతే తప్పకుండా కాల్ చేస్తా. ఏడాదికి ఓసారి కచ్చితంగా ఫోన్ చేస్తా' అని తన తండ్రికి సందేశం పంపించాడు. కుమారుడి నుంచి వచ్చిన మెసేజ్ చూసి కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. వెంటనే అతడి కోసం గాలింపు చేపట్టారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. జగదీశ్ మీనా ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు విద్యార్థి ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

నాపై ఎలాంటి అకృత్యాలు జరగలేదు

ఓ మహిళ కేసు వాపస్... సందేశ్‌ఖలీ ఘటనలో కీలక మలుపు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో సందేశ్‌ఖలీ ఆందోళనల వ్యవహారం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఇదంతా బీజేపీ కుట్రేనని ఇటీవల తృణమూల్ కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. ఇప్పుడు ఈ వ్యవహారం మరో మలుపు తిరిగింది. తమపై అకృత్యాలకు పాల్పడ్డారంటూ టీఎంసీ నేతలపై ఫిర్యాదు చేసిన ముగ్గురు మహిళల్లో ఒకరు తాజాగా తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారు. తాను ఎలాంటి వేధింపులకు గురికాలేదని, స్థానిక బీజేపీ కార్యకర్తలు తనతో బలవంతంగా తెల్ల కాగితంపై సంతకం చేయించారని ఆరోపించారు.

'బీజేపీ మహిళా మోర్చా విభాగానికి చెందిన కొందరు నేతలు, ఇతర కార్యకర్తలు కొద్ది రోజుల క్రితం మా ఇంటికి వచ్చారు. పీఎంఏవైలో పేరును చేర్చుతామంటూ తెల్లకాగితంపై నా సంతకం తీసుకున్నారు. ఆ తర్వాత పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి టీఎంసీ నేతలపై లైంగిక వేధింపుల ఫిర్యాదు చేయించారు. నేనెప్పుడూ రాత్రివేళ ఆ పార్టీ కార్యాలయానికి వెళ్లలేదు. నాపై ఎలాంటి అకృత్యాలు జరగలేదు' అని ఆ మహిళ పేర్కొన్నారు. తన వల్ల తప్పు జరిగిందని తెలుసుకుని ఇప్పుడు కేసును వెనక్కి తీసుకున్నానని చెప్పారు. ఈ విషయం తెలిసి కొందరు బీజేపీ నేతలు తనను బెదిరిస్తున్నారని, తనకు రక్షణ కల్పించాలని కోరుతూ పోలీసులకు మరో ఫిర్యాదు చేశారు. ఆ మహిళ ఆరోపణలను బీజేపీ నాయకులు ఖండిస్తున్నారు. ఇదిలా ఉండగా, సందేశ్‌ఖలీ ఘటన బీజేపీ కుట్ర అని ఆరోపించిన టీఎంసీ... ఇటీవల స్టింగ్ ఆపరేషన్‌కు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో విపక్ష నేత సువేందు అధికారి ఉన్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు గంగాధర్ వ్యాఖ్యానించడం ఈ వీడియోలో కనిపించింది. షాజహాన్ షేక్ సహా ముగ్గురు తృణమూల్ నేతలపై అత్యాచార ఆరోపణలు చేసేలా స్థానిక మహిళలను ప్రేరేపించాలని సువేందు తనకు సూచించినట్లు అతడు ఆ వీడియోలో చెప్పారు.

ఈసీని ఆశ్రయించనున్న టీఎంసీ

ఈ నేపథ్యంలో సందేశ్‌ఖలీ వ్యవహారంపై టీఎంసీ కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించనుంది. వీడియో ఆధారంగా బీజేపీ నేత సువేందు, ఇతరులపై ఫిర్యాదు చేస్తామని టీఎంసీ వర్గాలు గురువారం వెల్లడించాయి. ఈసీకి లేఖ రాస్తామని తెలిపాయి. అయితే, ఈ వీడియోను బీజేపీ నేతలు ఖండిస్తున్నారు. అది మార్ఫింగ్ వీడియో అని, కృత్రిమ మేధ (ఏఐ)తో తన స్వరాన్ని రూపొందించి, అందులో పెట్టారని గంగాధర్ ఆరోపించారు. దీనిపై సీబీఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

'సందేశ్‌ఖలీ' బీజేపీ కుట్రే

తృణమూల్ వీడియో విడుదల

కోల్‌కతా: సందేశ్‌ఖలీ ఘటనలు లోక్‌సభ ఎన్నికలకు ముందు పశ్చిమ బెంగాల్ ప్రతిష్ఠకు భంగం కలిగించడానికి బీజేపీ పన్నిన కుట్ర అని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ఈ మేరకు ఓ వీడియోను సామాజిక మాధ్యమాల్లో విడుదల చేసింది. ఈ వ్యవహారంలో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో విపక్ష నేత సువేందు అధికారి ఉన్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు గంగాధర్ వ్యాఖ్యానించడం ఈ వీడియోలో కనిపించింది. షాజహాన్ షేక్ సహా ముగ్గురు తృణమూల్ నేతలపై అత్యాచార ఆరోపణలు చేసేలా స్థానిక మహిళలను ప్రేరేపించాలని సువేందు తనకు సూచించినట్లు అతడు చెప్పారు. సందేశ్‌ఖలీలోని ఒక ఇంట్లో ఆయనే తుపాకులు పెట్టించారని, వాటిని కేంద్ర దర్యాప్తు సంస్థలు స్వాధీనం చేసుకునేలా నాటకమాడించారని ఆయన పేర్కొనడమూ అందులో కనిపించింది. 'డబ్బు ఎరజూపడం ద్వారా సువేందు... స్థానికులతో తప్పుడు ఆరోపణలు చేయించారు. బెంగాల్, సందేశ్‌ఖలీ ప్రతిష్ఠకు భంగం కలిగించాలన్నదే ఆయన ఉద్దేశం. తాజా వీడియో దీన్ని తేటతెల్లం చేస్తోంది. అత్యాచార ఆరోపణల నుంచి ఆయుధాల స్వాధీనం వరకూ అన్నీ బూటకమే. ఇదంతా సువేందు కుట్రే' అని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. ఈ వీడియోపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. బంగ్లాదేశ్ పురోగామి ఆలోచనలు, సంస్కృతి పట్ల బీజేపీకున్న వ్యతిరేకతను ఇది బట్టబయలు చేస్తోందన్నారు. ప్రతి దశలోనూ రాష్ట్రానికి చెడ్డ పేరు తీసుకురావాలన్న తలంపు బీజేపీలో ఉందని ఆరోపించారు. బెంగాల్ వీటిని వమ్ము చేస్తుందన్నారు. ఈ ఉదంతాల వెనుక కమలం పార్టీ ఉందన్న తమ ఆరోపణలను ఇది నిజం చేస్తోందని తృణమూల్ అగ్రనేత అభిషేక్ బెనర్జీ పేర్కొన్నారు. తృణమూల్ ఆరోపణలను సువేందు అధికారి ఖండించారు. ఆ పార్టీ చూపుతోంది నకిలీ వీడియో అని ఆరోపించారు. ఎన్నికల్లో ఓటమి భయంతోనే అందరి దృష్టిని మళ్లించేందుకు తృణమూల్ ఇలా చేస్తోందని దుయ్యబట్టారు. సందేశ్‌ఖలీలో మహిళలు వందల సంఖ్యలో ఫిర్యాదులు చేశారన్నారు. మరోవైపు ఈ వీడియో అంశంపై బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు గంగాధర్... సీబీఐకి ఫిర్యాదు చేశారు. అది మార్ఫింగ్ వీడియో అని, కృత్రిమ మేధ (ఏఐ)తో తన స్వరాన్ని రూపొందించి, అందులో పెట్టారని ఆయన ఆరోపించారు.

బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు...

ఏడుగురు కార్మికుల మృతి

చెన్నై: తమిళనాడులోని విరుదునగర్ జిల్లా శివకాశీ సమీపంలోని చెంగమలపట్టిలో బాణసంచా ఫ్యాక్టరీలో గురువారం పేలుడు చోటు చేసుకున్నది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఐదుగురు మహిళలు ఉన్నారు. ప్రమాదంలో పదిమంది వరకు గాయపడ్డారు. బాణసంచా ఫ్యాక్టరీ పేలుడులో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించడంతో ఏడు గదులు ధ్వంసమయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది గదుల్లో చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల చెంగమలపట్టిలోని బాణసంచా కర్మాగారంలో తరచూ అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దాంతో అందులో చిక్కుకుపోయిన కార్మికులను రక్షించడం అగ్నిమాపక శాఖ, పోలీసులకు సవాల్‌గా మారుతున్నది. ప్రమాద ఘటనపై శివకాశి ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మైనర్ కుమారుడితో బీజేపీ నేత ఓటు 'వీడియో' వైరల్

న్యూదిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నేత తన మైనర్ కుమారుడితో కలిసి ఓటు వేసిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఎన్నికల కమిషన్‌ను బీజేపీ పిల్లల ఆటవస్తువుగా మార్చిందని ధ్వజమెత్తాయి. భోపాల్‌లోని బెరాసియా అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మంగళవారం లోక్‌సభ మూడో విడత పోలింగ్ సమయంలో బీజేపీ పంచాయతీ నేత వినయ్ మెహర్ తన కుమారుడితో కలిసి పోలింగ్ బూత్‌కు వెళ్లారు. ఓటు వేయడం గురించి ఆ బాలుడికి వివరిస్తున్న 14 సెకండ్ల నిడివి కలిగిన వీడియోను ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. బాలుడు, అతని తండ్రి ఈవీఎంలో బీజేపీ చిహ్నంపై ఓటువేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఈ వీడియోపై కాంగ్రెస్ నేత కమల్‌నాథ్ మీడియా సలహాదారు పీయూశ్ బబేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ బూత్‌లోకి మొబైల్ ఫోన్‌ను ఎలా అనుమతించారని, తండ్రితో పాటు బాలుడిని బూత్‌లోకి ఎందుకు పంపారని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్‌ను బీజేపీ పిల్లల ఆటవస్తువుగా మార్చిందని ధ్వజమెత్తారు. ఈ వీడియోపై జిల్లా కలెక్టర్ కౌశలేంద్ర విక్రమ్ సింగ్ విచారణకు ఆదేశించారు. పోలింగ్ బూత్‌లోని ప్రిసైడింగ్ అధికారి, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

యూపీలో పెరుగుతున్న రాజకీయ వేడి

అఖిలేశ్, మాయావతి మాటల యుద్ధం

లక్నో: ఉత్తరప్రదేశ్‌లో ఎన్డీయే, ఇండియా కూటమి మధ్య ప్రధాన పోటీ కొనసాగుతున్న వేళ బీఎస్‌పీ అధినేత్రి మాయావతిని ఎస్‌పీ అధినేత అఖిలేశ్ యాదవ్ లక్ష్యంగా చేసుకున్నారు. మరోవైపు అఖిలేశ్‌పై మాయావతి సైతం ఎదురుదాడికి దిగారు. బీఎస్‌పీ జాతీయ సమన్వయకర్త పదవి నుంచి, ఏడాది క్రితం ఇచ్చిన వారసత్వ బాధ్యతల నుంచి కూడా తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను మాయావతి తప్పించారు. మాయావతి తీసుకున్న ఈ నిర్ణయంపై అఖిలేశ్ యాదవ్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. మాయావతి నిర్ణయాన్ని పార్టీ అంతర్గత అంశంగా పేర్కొంటూనే ఇప్పుడు ఏమి చేసినా లాభం లేదని అఖిలేశ్ వ్యాఖ్యానించారు. ఈ ట్వీట్‌పై మాయావతి అదేస్థాయిలో స్పందించారు. సమాజ్‌వాదీ పార్టీ తన కుటుంబ సభ్యులు, యాదవ సంఘం అభ్యర్థుల పరిస్థితి గురించి ఆందోళన చెందుతోందని, వాళ్ల పరిస్థితి దారుణంగా ఉందని కౌంటర్ ఇచ్చారు. యూపీలో ఏడు దశల్లో 80 స్థానాలకు పోలింగ్ జరగనుండగా... మూడు విడతల్లో 26 లోక్‌సభ నియోజకవర్గాలకు పోలింగ్ ముగిసింది. 54 స్థానాల్లో పోలింగ్ జరగాల్సి ఉంది. ఈ సమయంలో బీఎస్‌పీని ఎస్‌పీ టార్గెట్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. సమాజ్‌వాదీ పార్టీ ఈ ఎన్నికల్లో ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉంది. బీఎస్‌పీ జాతీయ సమన్వకర్త పదవి నుంచి ఆకాశ్‌ను తప్పించడంపై అఖిలేష్ స్పందిస్తూ... అది పార్టీ అంతర్గత విషయమన్నారు. వాస్తవానికి బీఎస్‌పీకి ఒక్క సీటు కూడా రాదనడానికి ఈ మార్పు ఓ కారణమని చెప్పారు. బీఎస్‌పీకి చెందిన చాలామంది సంప్రదాయ మద్దతుదారులు రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఈసారి ఇండియా కూటమికి ఓటు వేస్తున్నారన్నారు. బీఎస్‌పీ దీన్ని పార్టీ వైఫల్యంగా పరిగణిస్తోందని, అందుకే అగ్రనాయకత్వం పెద్దఎత్తున మార్పులు చేర్పులు చేస్తోందన్నారు. ప్రస్తుతం గేమ్ బీఎస్పీ చేతులు దాటి పోయిందని, నిజానికి ఆ పార్టీకి ప్రభావం ఉన్న ప్రాంతాల్లో గత మూడు దశల్లో జరిగిన ఎన్నికల్లో ఒక్క సీటు కూడా దక్కదని అఖిలేశ్ చెప్పుకొచ్చారు. మిగిలిన నాలుగు దశల్లోనూ బీఎస్‌పీకి ఎలాంటి అవకాశం లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మీ ఓటును వృథా చేసుకోవద్దని, బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడేందుకు ముందుండి పోరాడుతున్న ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని, రాజ్యాంగంతో పాటు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అఖిలేశ్ యాదవ్ కోరారు.

చాలా ఉద్యోగాలు కల్పించాం: నిర్మల

రాంచి: దేశంలో పెరుగుతున్న నిరుద్యోగంపై విపక్షాలు, విధాన నిర్ణేతల నుంచి మేధావుల వరకూ ఆందోళన వ్యక్తం చేస్తుంటే కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మాత్రం నిరుద్యోగ సమస్యపై భిన్నంగా స్పందించారు. యువత ఉద్యోగాలు లేక సతమతమవుతుంటే ఆర్థిక మంత్రి మాత్రం అంతా బాగానే ఉందని చెబుతున్నారు. గత పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ పది లక్షల మందికి రోజ్‌గార్ మేళా ద్వారా నియామక పత్రాలు అందచేయలేదా అని ఆమె ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మలా సీతారామన్ గురువారం రాంచిలో విలేకరులతో మాట్లాడారు. పెద్దసంఖ్యలో ప్రజలు ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం ద్వారా తమ వ్యాపారాలకు రుణం తీసుకుని తమ కాళ్ల మీద తాము నిలబడలేదా అని ఎదురు ప్రశ్నించారు. దేశంలో అనేక సోలార్ పార్కులు వచ్చాయని, వీటిలో పెద్దసంఖ్యలో యువత ఉపాధి పొందుతోందని ఆమె వివరించారు.

సమరాంగణం 2024

ఆ మూడు స్థానాలు పక్కా!

సీపీఐ(ఎంఎల్) ధీమా

అర్హా, నలంద, కారకత్ నుంచి పోటీ

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) బీహార్‌లో మరింత బలంగా ముందుకెళుతోంది. తాజా సార్వత్రిక ఎన్నికల్లో మూడు స్థానాల నుంచి పార్లమెంటుకు పోటీ చేస్తోంది. ఆ మూడింటిని కైవసం చేసుకోగలమని ఆశిస్తోంది.

సుమారు మూడు దశాబ్దాల తర్వాత బీహార్ నుంచి పార్లమెంటులో అడుగు పెట్టాలని ఆకాంక్షిస్తోంది. 2020లో బీహార్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో విజయంతో పార్టీకి నూతనోత్సాహం లభించింది. లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ(ఎంఎల్) దూసుకెళుతోంది. 1989లో బీహార్ నుంచి సీపీఐ(ఎంఎల్) ఎంపీ ఎన్నికయ్యారు. అర్హా నుంచి రామేశ్వరప్రసాద్ గెలిచారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 19 స్థానాల్లో పోటీ చేసి 12 స్థానాలను కైవసం చేసుకుంది. రాష్ట్రీయ జనతా దళ్ నేతృత్వ మహాకూటమి నాయకత్వంలోని అతిపెద్ద విపక్ష కూటమిలో భాగస్వామిగా సీపీఐ(ఎంఎల్) ఉంది. అర్హా, నలంద, కారకత్ లోక్‌సభ స్థానాల నుంచి సీపీఐ(ఎంఎల్) పోటీ చేస్తోంది. ఈ స్థానాలకు జూన్ 1న పోలింగ్ జరగబోతోంది. అర్హాలో బీజేపీకి సీపీఐ(ఎంఎల్)కి మధ్య ప్రత్యక్ష పోటీ ఉంది. నలందలో జేడీ(యూ) మీద.. కారకత్‌లో రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాషాపై పోటీ చేస్తోంది.

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లయితే కారకత్ లోక్‌సభ నియోజకవర్గంలో సీపీఐ(ఎంఎల్) గెలవచ్చన్న అంచనా ఉంది. ఈ నియోజకవర్గం పరిధిలోని ఆరు అసెంబ్లీ స్థానాల్లో మహాకూటమి భాగస్వామ్య పార్టీల ఎమ్మెల్యేలు ఉన్నారు. ఐదుగురు ఆర్జేడీ నుంచి, ఒకరు సీపీఐ(ఎంఎల్) నుంచి ఎన్నికయ్యారు.

బీహార్‌లో కులాలకు ప్రాధాన్యత ఎక్కువ. అభ్యర్థులకు కుల ఓట్లు పడుతుంటాయి. అయితే ఎన్డీయే వైపు నుంచి కుష్వాహా ఓటు బ్యాంకు మళ్లుతుండటంతో తమకు గెలుపు అవకాశాలు పెరుగుతున్నట్లు సీపీఐ(ఎంఎల్) నమ్ముతోంది. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమి ప్రదర్శన కంటే కుష్వాహా ఓటర్లపైనే ఎక్కువగా నమ్మకం పెట్టుకున్నది. ఇప్పటికే కుష్వాహా వర్గీయుల ఓట్లు సీపీఐ(ఎంఎల్) తరపున రైతు నాయకుడు రాజా రామ్ కుష్వాహా, బీజేపీ మిత్రపక్షానికి చెందిన ఉపేంద్ర కుష్వాహాకు మధ్య చీలిపోయాయి. రాజా రామ్‌కు ప్రజాదరణ ఉండటంతో ఆయన గెలవచ్చన్న అంచనావున్నది.

కాగా, భోజ్‌పురి గాయకుడు పవన్ సింగ్ రంగ ప్రవేశంతో రాజ్‌పుత్‌లలో కొందరు ఆయనకు మొగ్గు చూపే పరిస్థితి ఉన్నది. కులానికి ప్రాధాన్యత ఉన్నాగానీ ఇప్పుడు జరుగుతున్నది ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటమని తాజా ఎన్నికలనుద్దేశించి రాజా రామ్ కుష్వాహా పేర్కొన్నారు.

ఇదిలావుంటే, పోటీ చేస్తున్న మూడు లోక్‌సభ స్థానాల్లో గెలుపునకు సమాన అవకాశాలు ఉన్నట్లు సీపీఐ(ఎంఎల్) ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య అన్నారు. నలందలో అధికార జేడీ(యూ), సిట్టింగ్ ఎంపీపై ఉన్న వ్యతిరేకత తమకు కలిసివస్తుందని చెప్పారు. 1996 సార్వత్రిక ఎన్నికల నాటి నుంచి ఈ స్థానానికి సమతా పార్టీ ఆ తర్వాత జేడీ(యూ) ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చాయి. నలంద నుంచి సీపీఐ(ఎంఎల్) ఎమ్మెల్యే సందీప్ సింగ్ పోటీ చేస్తున్నారు. 'ఈసారి మేము మాత్రమే కాదు మా కూటమి కూడా మెరుగైన ప్రదర్శన ఇవ్వబోతోంది. బీహార్ ఎన్నికల ముఖచిత్రం 2020 అసెంబ్లీ ఎన్నికలప్పటి నుంచి మారుతోంది. ఈ మూడు లోక్‌సభ స్థానాల్లో గెలుస్తాం' అని భట్టాచార్య అన్నారు.

బీజేపీకి బీ టీమ్ బీఎస్పీ

కాంగ్రెస్-ఎస్పీ ఓట్లు చీల్చేందుకు...

మోదీ-షా ఆదేశాలకు తలొగ్గిన మాయావతి

దళిత ఓటర్లకు తప్పని వెన్నుపోటు



ఉత్తరప్రదేశ్‌లో బీజేపీకి బీటీమ్‌గా బీఎస్పీ ఉన్నది. కాంగ్రెస్-ఎస్పీ ఓట్లు చీల్చడమే లక్ష్యంగా బీజేపీకి లబ్ధి చేకూర్చేలా అభ్యర్థులను బరిలోకి దించింది. నరేంద్రమోదీ-అమిత్‌షా చెప్పుచేతల్లో నడుచుకుంటూ తనను నమ్ముకున్న దళిత కేడర్‌కు అధినేత్రి మాయావతి వెన్నుపోటు పొడిచారు. రాజకీయ వ్యూహాలకు పేరుగాంచిన మాయావతి కమలనాధుల ఒత్తిళ్లకు తలొగ్గాల్సిన పరిస్థితి ఏమిటన్నది ప్రస్తుతం ప్రధాన ప్రశ్నగా మారింది.

తనను తాను విశ్వగురువుగా ప్రకటించుకున్న హిందూత్వ నేత నరేంద్ర మోదీ ఇప్పటికే హిందువుల విశ్వాసాన్ని కోల్పోయారు. అయోధ్యలో రామ మందిరం ప్రాణప్రతిష్ఠతో దేశ హిందువులంతా తన పక్షమే అని చాటుకునే ప్రయత్నాన్ని చేశారు. పదేళ్లుగా కాషాయ పార్టీకి కంచుకోటగా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో హిందువులంతా బీజేపీకి ఓటేస్తారన్నట్లు భ్రమకల్పించారు. వాస్తవానికి మోదీ సృష్టించిన భ్రమలకు పూర్తి విరుద్ధంగా సార్వత్రిక ఎన్నికల తొలి రెండు దశల్లో ఓటింగ్ జరిగింది. రామ మందిరం అనుకూల పవనాలు వీయలేదు. అభ్యర్థులు ఎవరో ఓటర్లకు తెలిసిన తర్వాత కూడా వారిని తప్పించి వేరొకరిని నిలబెట్టేలా మాయావతిపై అమిత్‌షా ఒత్తిడి తెచ్చారు. మరో మాట మాట్లాడకుండా మాయావతి తలాడించారు. దళితులు, తన పార్టీ మద్దతుదారులపై దీని ప్రభావం ఏమేరకు ఉండవచ్చన్నదీ పట్టించుకోకుండా ఆమె వ్యవహరించారు. పట్టున్న ఓటు బ్యాంకులో క్షీణతను విస్మరించారు. ఇతర కులాలు, ఉప కులాలను కలుపుకొనే ప్రయత్నం చేయలేదు. ముస్లిం ఓటర్ల నమ్మకాన్ని కోల్పోయారు.

మాయావతి రెండు దశాబ్దాలుగా తన ఓటు బ్యాంకులో 21శాతాన్ని కోల్పోయారు. యూపీ అసెంబ్లీకి 2007లో జరిగిన ఎన్నికల్లో 30.43శాతం ఓట్లు బీఎస్పీకి వచ్చాయి. బ్రాహ్మణులు, ముస్లింలు, ఓబీసీలు, దళితుల మద్దతుతో మెజారిటీ సాధించింది. 2012లో ఓట్లవాటా 25.95శాతానికి, 2017లో 22.23శాతానికి పడిపోయింది. 2019లో ఎస్పీ, ఆర్‌ఎల్డీతో పొత్తు పెట్టుకున్నాగానీ యూపీలో 19.26శాతం ఓట్లు మాత్రమే బీఎస్పీ పొందగలిగింది. ఇది 2014తో పోల్చుకుంటే 0.51శాతం తక్కువ.

మాయావతి అభ్యర్థులను మార్చేలా అమిత్‌షా ఒత్తిడికి గురిచేయడం ఎందుకు? మాయావతి తలొగ్గడం ఎందుకు? అన్నవి ఇప్పుడున్న ప్రధాన ప్రశ్నలు. రాజకీయాల్లో ఏడాది పూర్తి కాకుండానే మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను తన రాజకీయ వారసుడిగా మాయావతి (2023, డిసెంబరు 10న) ప్రకటించారు. తాజా లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతపై సమీక్షలో ఎన్నికలకు ముందు బీఎస్పీని బలపర్చే బాధ్యత ఆకాశ్‌కు దక్కింది. అయితే దళిత నాయకుడిగా ఆకాశ్‌కు పేరుంది. ఆయన దూకుడు స్వభావం... విశ్లేషణాత్మక ఆలోచన శైలికి ఆదరణ ఉన్నది. దళితులను ముందుండి నడిపించడమే కాకుండా దళిత రాజకీయాలకు కొత్త దిశ ఇవ్వగల సమర్థుడిగా బీఎస్పీ వర్గాలు ఆయనను అభివర్ణించాయి. అయితే అన్‌పార్లమెంటరీ' పదజాలాన్ని వాడారంటూ కేసు నమోదుకు తోడు సీతాపూర్ ర్యాలీలో రెచ్చగొట్టేలా ప్రసంగించారన్న ఆరోపణలతో ఆనంద్ రాజకీయ ఎదుగుదలకు ఆటంకం ఏర్పడింది.

ప్రస్తుతం దళితులు, ఈబీసీల్లో బీజేపీ, మోదీపై వ్యతిరేక ఉంది. అగ్రవర్ణ రాజ్‌పుత్‌ల నుంచి ముప్పు ఎదురైంది. తూర్పు ఉత్తరప్రదేశ్‌లో పార్టీకి కష్టకాలం మొదలైంది. అయితే ఇటువంటి నియోజకవర్గాల్లో తమ బలమైన నేతలను మాయావతి రంగంలోకి దించడం అమిత్‌షాకు మింగుడు పడలేదు. ఆ అభ్యర్థులతో బీజేపీకి ఉన్న అవకాశాలు సన్నగిల్లుతున్నట్లు గ్రహించిన ఆయన వెంటనే అభ్యర్థులను మార్చాలని, బలహీనులను నిలబెట్టాలని మాయావతిని బలవంతపెట్టారు. యోగి ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి రాష్ట్ర రాజకీయ కార్యాచరణను నిర్ణయించేవారుకానీ ఈసారి ఆయనకు బదులు అమిత్‌షాకు నిర్ణయాధికారం ఇచ్చారు.

అమిత్‌షా ద్వారానే బీఎస్పీ అభ్యర్థులు ఖరారైనట్లు పార్టీ వర్గాలు వ్యాఖ్యానించాయి. 48 గంటల్లోగా ఏడుగురు అభ్యర్థులను మాయావతి మార్చారు. ఉత్తరప్రదేశ్‌లోని 80కుగాను 72 లోక్‌సభ స్థానాల్లో బీఎస్పీ పోటీ చేస్తోంది. కాంగ్రెస్, ఇండియా కూటమి ఓట్లు చీల్చేందుకు ఎక్కువ మంది ముస్లింలకు ఈసారి టికెట్లు ఇచ్చారు.

శక్తిమంతమైన నేత, మాజీ ఎంపీ ధనంజయ్ సింగ్ భార్య శ్రీకళా రెడ్డిని తొలుత నిలబెట్టిన మాయావతి... అమిత్ షా ఆదేశాల మేరకు ఆమెను తప్పించి ఆ స్థానంలో సిట్టింగ్ ఎంపీ శ్యామ్ సింగ్ యాదవ్‌ను నిలబెట్టారు. నమామీ గంగే ప్రాజెక్టు మేనేజర్ అభినవ్ సింఘల్ అపహరణ, దోపిడీకి సంబంధించి 2020లో నమోదైన కేసులో ధనంజయ్ సింగ్, ఆయన సహచరుడు సంతోశ్ విక్రమ్‌కు ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ మార్చి 6న జౌన్‌పూర్‌లోని ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు తీర్పునిచ్చింది. బీజేపీ అభ్యర్థికి శ్రీకళా రెడ్డి నుంచి గట్టి పోటీ ఎదుయ్యే పరిస్థితి ఉండటంతో ఆమెను తప్పించారు. అయితే తన అభ్యర్థిత్వం గురించి అర్ధరాత్రి ఒంటి గంటప్పుడు యాదవ్‌కు సమాచారం అందింది.

మరొక డాన్ రాజా భయ్యాకు... తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని మార్చుకోవాలన్న ఆదేశాలు అమిత్‌షా నుంచి వచ్చాయి. జనసత్తా దళ్ (లోకతాంత్రిక్) అధ్యక్షుడు, ఉత్తరప్రదేశ్ కుండా ఎమ్మెల్యే రఘురాజ్ ప్రతాప్ సింగ్ అలియాస్ రాజా భయ్యా వెనక్కు తగ్గడం... ఎప్పుడు ఏ నాయకుడి ఇంటికి వెళ్లని ఆయన హుటాహుటిన బెంగళూరుకు వెళ్లి అమిత్‌షాను కలవడం, ఆ వెంటనే బీజేపీ తరఫున కౌశంబీ స్థానం నుంచి పోటీ చేస్తున్న వినోద్ సోంకర్‌కు మద్దతు ప్రకటించడం అసాధారణ పరిణామంగా నిలిచింది. అప్పటివరకు సోంకర్ అంటే రాజాకు గిట్టేది కాదు. సోంకర్ కూడా రాజా భయ్యాను తరచూ విమర్శించేవారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో చోటుచేసుకున్న తాజా సమావేశంలో సోంకర్ గెలుపునకుగాను అమిత్‌షాకు రాజా భయ్యా హామీనిచ్చారు.

ఈసారి యూపీ నుంచి లోక్‌సభకు పోటీ చేసే బీఎస్పీ అభ్యర్థుల్లో 30శాతం మంది ముస్లింలు ఉన్నారు. 2019 ఎన్నికలతో పోల్చితే ఇది విభిన్న పరిణామం. అప్పట్లో 38 మంది అంటే కేవలం 15శాతం మంది ముస్లింలకు బీఎస్పీ టికెట్లు దక్కాయి.

ఈనెల 7న జరిగిన రెండో దశ ఎన్నికల్లో సంభల్, ఫిరోజాబాద్, బదౌన్, ఇటా స్థానాల నుంచి బీఎస్పీ తరపున ముస్లింలు పోటీ చేశారు. ఏప్రిల్ 19న జరిగిన తొలి దశలో షహరన్‌పూర్, రాంపూర్, మొరాదాబాద్, ఫిలిభిట్ బరిలో ముస్లింలు నిలిచారు. ఏప్రిల్ 26న జరిగిన రెండో దశలో అమ్రోహా స్థానం నుంచి బీఎస్పీ టికెట్‌పై ముస్లిం అభ్యర్థి పోటీ చేశారు.

పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో ముస్లిం జనాభా అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో రాంపూర్ (50.1శాతం), మొరాదాబాద్ (45.7శాతం), షహరన్‌పూర్ (39.1శాతం), ముజఫర్‌నగర్ (38.1శాతం), అమ్రోహా (38శాతం), బహ్రైచ్ (34.8శాతం), బరేలీ (33.9శాతం), మీరట్ (32.6శాతం), కైరానా (30శాతం) ఉన్నాయి.

ఏదిఏమైనా మోదీ-షా ఆదేశాలతో చివరి నిమిషంలో తమ అభ్యర్థులను మాయావతి మార్చడం వల్ల తన పార్టీ బీజేపీకి బీటీమ్ అన్న సంకేతాలను ఇచ్చారు. లేనిపక్షంలో తప్పకుండా అమిత్‌షా ఉత్తర్వులను ధిక్కరించివుండేవారు.

గుజరాత్‌లో ఎన్నికలు బహిష్కరించిన 7 గ్రామాలు

సార్వత్రిక ఎన్నికల మూడవ దశలో భాగంగా గుజరాత్‌లోని సుమారు ఏడు గ్రామాలు ఎన్నికలను బహిష్కరించాయి. నదిపై వంతెన నిర్మాణం, తాగు నీరు సౌకర్యం, రోడ్డు వేయడం తదితర హామీల అమలులో ప్రభుత్వం వైఫల్యానికిగాను ఈ గ్రామాల ప్రజలు మంగళవారం పోలింగ్‌లో పాల్గొనలేదు. కొన్ని గ్రామాలు పూర్తిగా మరికొన్ని ఊర్లు పాక్షికంగా ఎన్నికలను బహిష్కరించాయి. తమ గోడు పట్టనప్పుడు ఓటు వేయడం ఎందుకని ప్రశ్నించారు. అధికారులు, అభ్యర్థుల బుజ్జగింపులకు లొంగలేదు. తమ నిర్ణయానికి కట్టుబడిన మూడు గ్రామాలలో ఒక్క ఓటు పోలు కాలేదు. భరూచ్ జిల్లాలోని కేసర్ గ్రామం, సూరత్ జిల్లాలోని సనాధర, బనాస్కాంతా జిల్లాలోని భఖారి గ్రామాల ప్రజలు పూర్తిస్థాయిలో ఓటింగ్‌ను బహిష్కరించారు. జునాగఢ్ జిల్లాలోని భట్గామ్, మహిసాగర్ జిల్లాలోని బదోలీ, కుంజారా గ్రామాల వారు పాక్షికంగా ఎన్నికలను బహిష్కరించారు. బర్డోలి లోక్‌సభ స్థానం పరిధిలోని సనాధరా గ్రామంలో 320 ఓట్లు ఉండగా, పూర్తిగా ఎన్నికలు బహిష్కరించిన గ్రామాలు కలిపి వెయ్యికిపైగానే ఓట్లు ఉన్నాయి. పటన్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని బక్రీ గ్రామంలోని 300 మంది ఓటర్లు సంయుక్తంగా ఎన్నికలను బహిష్కరించారు.

తమ గ్రామ పంచాయతీ విభజనకు నిరసనగా వారు ఓటు వేయలేదు. భరూచ్ పరిధిలోని కేసర్ గ్రామంలోని 350 మంది ఓటర్లు కూడా ఎన్నికలను బహిష్కరించారు. బదోలీలో 790 మందికిగాను 34 మందే ఓటు వేయగా కుంజారా గ్రామంలో 734 మంది ఓటర్లు ఉంటే ముగ్గురు మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే గ్రామీణ ప్రజలు ఓటింగ్‌ను బహిష్కరించడం గతంలోనూ జరిగింది.

అవును నేను పేదోడిని!!

పేదింటిలో పుట్టాను
పేదరికంలో పెరిగాను
బాల్యంలోనే టీ అమ్మాను
రైలు పట్టాలపై గడిపాను
మూడు పదుల
వయస్సులోనూ
బిచ్చమెత్తాను

అవును నేను పేదోడిని!!
పెళ్లైన ఏడాదికే భార్యను వదిలేశాను
స్వయం సేవక్ అయ్యాను
అడ్డొచ్చిన వారిని అణిచేశాను
ప్రధానిగా ఎదిగాను
సూటు-బూటు సర్కారు నడిపాను

అవును నేను పేదోడిని!!
రోజుకో వేషమేస్తాను
పూటకో మాట మాట్లాడతాను
కట్టిన బట్టలు మళ్లీ కట్టను
దేశాలన్నీ చుట్టొస్తున్నాను
రకరకాల జోళ్లు పెడతాను
తలపాగాల రంగులు మారుస్తాను

అవును నేను పేదోడిని!!
సామాన్యుల సమస్యలు పట్టించుకోను
పేదలు-రైతుల గోడు వినిపించుకోను
మత విద్వేషాలు రెచ్చగొడతాను
కాషాయాన్నే నమ్ముకుంటాను
పదవి ఔన్నత్యాన్ని మరుస్తాను
కమలం కోసం ప్రచారం చేస్తాను

అవును నేను పేదోడిని!!
ఎన్నికలు వచ్చాయంటే
ఫిరాయింపులకు తెరతీస్తాను
ఊర్లు తిరుగుతాను...
ప్రజల మనోభావాలతో
ఆడుకుంటాను
అధికారమే అభిమతం
అంటాను
పదవి కోసం మాయ చేస్తాను
కథలు చెబుతాను
అవసరానికి కన్నీళ్లు కారుస్తాను

అవును నేను పేదోడిని!!
పదవులు ఆశిస్తాను
నియంతలా ఏలాలంటాను
అబద్ధాలు చెబుతాను... మభ్యపెడతాను

అవును నేను పేదోడిని!!
ఎన్నికల తేదీ వచ్చినదంటాను
ఓట్ల పండుగ చేస్తానంటాను
నేతలను కొనేస్తాను
ప్రభుత్వాలను కూల్చేస్తాను

అవును నేను పేదోడిని!!
అందరు ఓటు వేయాలంటాను
వ్యతిరేక ఓట్లను కప్పిపుచ్చేస్తాను
గెలుపు కోసం ఏమైనా చేస్తాను
చెప్పాల్సినదంతా చెప్పాను
ఇక నిర్ణయాన్ని మీ విజ్ఞతకే వదిలేశాను

- షాయిస్తా ఖానూమ్ పఠాన్

ఒడిశా అసెంబ్లీ బరిలో 70 మంది కోటీశ్వరులు

ఒడిశాలో తొలిదశలో ఎన్నికలు నిర్వహించనున్న 28 శాసనసభ నియోజకవర్గాల నుంచి పోటీ పడుతున్న అభ్యర్థుల్లో 70 మంది కోటీశ్వరులు ఉన్నారు. మే 13న జరగనున్న ఎన్నికలకు ఆయా నియోజకవర్గాల నుంచి మొత్తం 243 మంది బరిలో నిలవగా, వీరిలో 29 శాతం మంది కోటీశ్వరులే. ఆస్తులపరంగా మొదటి పది స్థానాలలో అవిభక్త కొరాపుట్ జిల్లా నుంచి ఇందిరానందో (బీజేడీ), తారాప్రసాద్ బాహినీపతి (కాంగ్రెస్) ఉన్నారు. ఒడిశా ఎన్నికల పరిశీలన, ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం (ఏడీఆర్) ఈ వివరాలను వెల్లడించింది. అభ్యర్థుల్లో ఎక్కువ మంది ధనికులు ప్రధాన పార్టీలకు చెందిన వారు కావడం గమనార్హం. వీరిలో ఎన్నికల బరిలో ఉన్న బీజేడీ అభ్యర్థుల్లో 89 శాతం మంది కోటీశ్వరులు కాగా, బీజేపీ, కాంగ్రెస్ నుంచి 50 శాతం మంది ఉన్నారు. ఈ మూడు పార్టీల నుంచి 28 మంది చొప్పున పోటీ పడుతుండగా, బీజేడీ నుంచి 25 మంది, కాంగ్రెస్, బీజేపీ నుంచి 14 మంది చొప్పున రూ.కోట్లకు అధిపతులు ఉన్నారు. ఆప్ తరఫున 11 మంది పోటీలో ఉండగా రూ.కోటి కంటే ఎక్కువ ఆస్తులు ఉన్నవారు ఇద్దరు ఉన్నారు.

రూ.33.36 కోట్ల ఆస్తులతో దిగపాహండి బీజేడీ అభ్యర్థి విప్లవ్ పాత్రో మొదటి స్థానంలో ఉండగా, గోపాల్‌పూర్ బీజేడీ అభ్యర్థి విక్రమ్‌కుమార్ పాండా రూ.15.94 కోట్లు, ధరమ్‌గఢ్ బీజేపీ అభ్యర్థి సుధీర్ రంజన్ జోషి రూ.12.01 కోట్లతో తరువాత స్థానాల్లో ఉన్నారు. తొలి పది స్థానాల్లో ఉన్నవారిలో జునాగఢ్ నుంచి బీజేడీ అభ్యర్థి దివ్యశంకర్ మిశ్రా రూ.11.89 కోట్లు, జయపురం బీజేడీ అభ్యర్థి ఇందిరా నందో రూ.11.46 కోట్లు, చికిటి బీజేడీ అభ్యర్థి చిన్మయనంద శ్రీరూప్‌దేవ్ రూ.10.57 కోట్లు, పరాకిముడి కాంగ్రెస్ అభ్యర్థి విజయ్‌కుమార్ పట్నాయక్ రూ.9.41 కోట్లు, ఖారియార్ బీజేడీ అభ్యర్థి ఆదిరాజ్ మోహన్ పాణిగ్రాహి రూ.7.94 కోట్లు, నవ్‌పడ కాంగ్రెస్ అభ్యర్థి శరత్ పట్నాయక్ రూ.7.31 కోట్లు, జయపురం కాంగ్రెస్ అభ్యర్థి తారాప్రసాద్ బాహినీపతి రూ.6.24కోట్ల విలువైన ఆస్తులు కలిగి ఉన్నారని ఏడీఆర్ తెలిపింది.

జంగాల ప్రచార జోరు

- భారీగా ప్రజాస్పందన
- స్వచ్ఛందంగా తరలివస్తున్న శ్రేణులు

గుంటూరు పార్లమెంట్ బరిలో తొలిసారిగా భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) పోటీలో నిలిచింది. ఆ పార్టీ తరుపున పార్లమెంట్ అభ్యర్థిగా జంగాల అజయ్‌కుమార్ ఎన్నికల బరిలో నిలిచారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కంకి- కొడవలి పోటీలో నిలబడటంతో పార్టీ శ్రేణులతో పాటు కార్మికులు, కర్షకులలో నూతనోత్సాహం నెలకొంది. ఇండియా కూటమి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ తదితర పార్టీలు బలపరిచిన సీపీఐ అభ్యర్థిగా జంగాల అజయ్‌కుమార్ గుంటూరు పార్లమెంట్ పరిధిలో తన ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. పార్టీ శ్రేణులతో పాటు అభిమానులు, సానుభూతిపరులు పెద్దసంఖ్యలో స్వచ్ఛందంగా తరలివస్తున్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ప్రచారం నిర్వహిస్తూ స్థానిక అభ్యర్థులను కలుపుకుంటూ ఇండియా కూటమి విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు జంగాల అజయ్‌కుమార్. తనదైన శైలిలో ఆయన చేస్తున్న ప్రచారం పేద, మధ్యతరగతి ప్రజల నుంచి ఆదరణ చూరగొంటోంది. గుంటూరు నగర సమితితో పాటు ఆయా నియోజకవర్గాలలో నియోజకవర్గ సమితులు, మండల, గ్రామ స్థాయి సమితులు 'జంగాల' విజయానికి విశేష కృషి సల్పుతున్నాయి. కరపత్రాలు పంపిణీ చేయడం, ఆటో ప్రచారంతో గుంటూరు పార్లమెంట్‌లో సీపీఐ గెలుపు అవశ్యకతను ప్రజలకు వివరిస్తూ... ప్రమాదంలో పడిన అంబేద్కర్ రాజ్యాంగాన్ని, దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఇండియా కూటమిని గెలిపించాలని ఓట్లు అభ్యర్థిస్తున్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. మేము సైతం మీ వెంటే... మా ఓటు మీకే అంటూ పేదలు, ముస్లింలు, క్రిస్టియన్, ఇతర మైనారిటీలు స్వచ్ఛందంగా ముందుకు వస్తూ భరోసా ఇస్తున్నారు.

అధినాయకుల ప్రచారం

జంగాల అజయ్‌కుమార్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో ఇండియా కూటమి పార్టీల జాతీయ, రాష్ట్ర నాయకత్వం సైతం పాల్గొని జంగాలకు మద్దతుగా ప్రచారం చేస్తోంది. ఇప్పటికే పార్లమెంట్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో జరిగిన రోడ్ షోలు, బహిరంగ సభలలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జాతీయ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ ఘడి తదితర నాయకులు పాల్గొన్నారు. గుంటూరు పార్లమెంట్‌కు జంగాల అజయ్‌కుమార్ ఎన్నికల గుర్తు కంకి కొడవలిపై, మంగళగిరిలో సీపీఎం అభ్యర్థికి సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై మిగిలిన నియోజకవర్గాలలో హస్తం గుర్తుకు ఓటు వేసి ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నేడు గుంటూరుకు రాజా

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ఉదయం 10 గంటలకు గుంటూరు బ్రహ్మనందరెడ్డి స్టేడియం నుంచి భారీ ర్యాలీ చేపట్టనున్నారు. అనంతరం కొత్తపేటలోని మల్లయ్యలింగం భవన్ పక్కనున్న విజయాటాకీస్ ఆవరణలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు సీపీఐ, సీపీఎం ప్రధాన కార్యదర్శులు డి.రాజా, సీతారాం ఏచూరి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సీపీఎం నాయకులు గఫూర్, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం తదితర పార్టీల రాష్ట్ర నాయకత్వం హాజరుకానున్నారు.

గెలిచినా... ఓడినా... ప్రజల్లోనే

తాను గెలిచినా... ఓడినా... ప్రజల్లోనే ఉంటానంటూ జంగాల అజయ్ కుమార్ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తన జీవితం ప్రజా ఉద్యమాలతో ముడిపడి ఉందంటూ... విద్యార్థి దశ నుంచి తాను కొనసాగించిన పోరాట పటిమను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ధన బలం, సామాజిక సమీకరణం కాదు... ప్రజా సమస్యలపై పోరాటే గళమే... తమ బలమంటూ టీడీపీ, వైసీపీ వంటి ప్రధాన పార్టీల అభ్యర్థులకు సవాల్ విసురుతున్నారు. గుంటూరు... కార్మిక, భూ పోరాటాలకు నెలవని, అనేక కార్మిక సంఘాల నిర్మాణంలో, వివిధ కాలనీల ఏర్పాటులో సీపీఐ కీలకపాత్ర పోషించిందని, త్యాగధనులు, పోరాటయోధులు కదంతొక్కిన ఈ నేలపై గెలుపు తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తూ ప్రచారంలో ప్రధాన అభ్యర్థుల సరసన జంగాల నిలిచారు. వలసవచ్చే వారికి, వ్యాపారస్తులకు గుంటూరు పార్లమెంట్ అడ్డాగా మారిందని, వీరు గెలిస్తే ప్రజలకు అందుబాటులో ఉండే అవకాశాలు తక్కువేనని స్పష్టం చేస్తున్నారు. ప్రజాక్షేత్రంలో ఉంటూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. రాజధాని అమరావతి పోరాటంలో మొదటి నుంచి సీపీఐ కీలక భూమిక పోషించిందని, రైతులు సైతం ఆదరిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ ముందడుగు వేస్తున్నారు. ఏపీ బిల్డ్ పేరుతో అధికార పార్టీ ప్రజా ఆస్తులను వేలానికి పెడితే కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులలో కూడా సీపీఐ ఉద్యమం నిర్వహించి వేలాన్ని అడ్డుకుని విజయం సాధించిన విషయాన్ని ప్రజలకు గుర్తుచేస్తున్నారు.

- విశాలాంధ్ర బ్యూరో-గుంటూరు

మహిళా ఓట్ల కోసం ఆరాటం

- తాయిలాలతో ఆకర్షించే ప్రయత్నాలు
- ఆచరణ సాధ్యంకాని హామీలతో మేనిఫెస్టోలు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఓట్లు కీలకం కానున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాల్లోనూ పురుషుల కంటే మహిళా ఓటర్లే దండుగా ఉన్నారు. ఎన్నికల సంఘం వెల్లడించిన గణాంకాల ఆధారంగా ఏపీలో జనరల్ ఓటర్లు, ఎన్నారై ఓటర్లు కలిపి 4,14,01,887 మంది ఉన్నారు. ఇందులో మహిళలు 2,10,58,615 మంది, పురుషులు 2,03,39,851 మంది ఉన్నారు. అంటే పురుషుల కంటే మహిళా ఓటర్లు 7,18,764 మంది ఎక్కువగా ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 3,421 మంది ఉన్నారు. మహిళా ఓటర్లు కర్నూలు జిల్లాలో అత్యధికంగా 10,40,451 మంది ఉన్నారు. ఆ తర్వాత స్థానాల్లో అనంతపురం జిల్లా (10,20,124 మంది), విశాఖ (10,19,487 మంది) ఉండగా, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో (4,00,034 మంది) ఉన్నారు. మహిళా ఓటర్లను దృష్టిలో ఉంచుకుని తమ మేనిఫెస్టోల్లో మహిళలకు ప్రధాన పార్టీలు అగ్ర తాంబూలమిచ్చాయి. మహిళా ఓట్ల ప్రాధాన్యతను ముందే పసిగట్టిన వైసీపీ... తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలన్నింటిలో మహిళలకే పెద్దపీట వేసింది. అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, చేయూత, ఆసరా, జగనన్న ఇల్లు, డ్వాక్రా తదితర పథకాలన్నీ మహిళలకే అందజేసింది. ప్రధానంగా డీబీటీ ద్వారా సంక్షేమ నిధులను అత్యధిక శాతం మహిళల ఖాతాలోని వేయడం గమనార్హం. తాజా ఎన్నికల కోసం 'నవరత్న' మేనిఫెస్టోను మరింతగా విస్తరించింది. మహిళల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే.... వాటి సొమ్మును గతం కంటే పెంచింది. మహిళా ఓటర్లను ఎలాగైనా ఆకర్షించి తమ వైపునకు తిప్పుకోవాలని యత్నిస్తున్నది. వైసీపీ ప్రభుత్వ తొలి కేబినెట్‌లో హోం మంత్రిగా ఎస్సీ మహిళ మేకతోటి సుచరితకు అవకాశం దక్కింది. రెండో విడత కేబినెట్ విస్తరణలో మరో ఎస్సీ మహిళ తానేటి వనితను హోంమంత్రి పదవి వరించింది. ఆంధ్ర రాష్ట్ర విభజన తర్వాత ఇద్దరు ఎస్సీ మహిళలు హోం మంత్రులయ్యారు. దీంతో మహిళలంతా తమవైపే ఉన్నారని దీమాతో వైసీపీ ఉంది. అయితే మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా మహిళా ఓట్లు ఎటు వెళ్తాయనే ఆందోళన ఆ పార్టీకి ఉంది.

ఎన్డీఏ కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ సైతం మేనిఫెస్టోలో మహిళల కోసం మితిమీరిన వరాలు ప్రకటించాయి. ఎన్డీఏ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని హామీనిచ్చాయి. కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలో మహిళలకు ఉచిత బస్సు హామీతోనే కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. ఆ రాష్ట్రాల కాంగ్రెస్ మేనిఫెస్టోను ఏపీలోని ఎన్డీఏ కూటమి కాపీ కొట్టింది. వైసీపీ ప్రభుత్వ పథకాలను వేర్వేరు పేర్లతో టీడీపీ, జనసేన మేనిఫెస్టోలో చేర్చింది.

2014లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చింది కానీ మహిళా సంక్షేమానికి పెద్దగా చర్యలు తీసుకోలేదు. అప్పట్లో మహిళలపై ఘోరమైన దాడులు, హత్యలు అనేకం జరిగాయి. వాటిని నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. వైపీపీ పాలనలోనూ దురాగతాలు జరిగాయి.

తాజా ఎన్నికలలో మహిళా ఓట్లు పొందేందుకు ఇటు వైసీపీ, అటు ఎన్డీఏ కూటమి కూడా ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పిస్తున్నాయి. మహిళల ఓట్ల కోసమే తపన పడుతున్నాయి కానీ చట్టసభలలో వారికి సముచిత స్థానం కల్పించదానికి ప్రధాన పార్టీలు చొరవ చూపడంలేదు. తాజా ఎన్నికల్లోనూ వైసీపీగానీ, ఎన్డీఏగానీ మహిళలకు పెద్దగా టికెట్లు ఇవ్వలేదు. అరకొరగా కేటాయించిన సీట్లలోనూ ఆయా పార్టీల నుంచి పురుషులను బరిలోకి దించడం విమర్శలకు దారి తీస్తోంది. ఉదాహరణకు మంగళగిరి నియోజకవర్గం. ఇక్కడ వైసీపీ తరపు మహిళా అభ్యర్థిపై టీడీపీ అభ్యర్థిగా నారా లోకేశ్ పోటీ చేస్తున్నారు. హిందూపురంలో వైసీపీ మహిళ అభ్యర్థిపై టీడీపీ అభ్యర్థిగా నందమూరి బాలకృష్ణ పోటీలో ఉన్నారు. పిఠాపురంలో వైసీపీ మహిళా అభ్యర్థి వంగా గీతపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్నారు. ఇంకా చాలా చోట్ల ఇదే తరహా పరిస్థితి ఉన్నది. మహిళా ఓటర్లను తమ వైపునకు తిప్పుకునేందుకు డబ్బు, బహుమతుల రూపంలో ప్రలోభాలకు గురిచేసేందుకు పార్టీలు యత్నిస్తున్నాయి. ఈ విషయాన్ని మహిళా ఓటర్లు గుర్తించి... దేశంలో రాజ్యాంగ పరిరక్షణ, లౌకిక వాదం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి అజెండాతో ఏర్పడిన ఇండియా కూటమిని ఆదరించాల్సిన అవసరముంది.

- విశాలాంధ్ర బ్యూరో-అమరావతి

వాడవాడలా బండికి ఆదరణ

- ఏలూరులో సీపీఐ ప్రచార జోరు
- నగరాభివృద్ధికి బండిని గెలిపిస్తామంటున్న ఓటరు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ఏలూరు శాసనసభ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు ఎన్నికల ప్రచారం ప్రజాభిమానులతో ఉత్సాహంగా ముందుకు సాగుతోంది. బండి విజయం కోసం సీపీఐ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ శ్రేణులు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తిరిగి కంకి కొడవలి గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సీపీఐలో గత 40 సంవత్సరాలుగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న బండి వెంకటేశ్వరరావును గెలిపించడం ద్వారా ఏలూరు నగరాభివృద్ధికి చట్టసభలలో ప్రజావాణి వినిపించే అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

నగరానికి చిరపరిచితులు..

ఇండియా కూటమి నుంచి ఏలూరు అసెంబ్లీ బరిలో ఉన్న కార్మిక నేత బండి వెంకటేశ్వరరావు నియోజకవర్గంలో అన్నిచోట్ల ఆయనకు పరిచయాలు ఎక్కువ. స్నేహితులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, సీపీఐ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు తనకున్న బలాలుగా బండి వెంకటేశ్వరరావు భావిస్తున్నారు. విభజన తర్వాత ఏపీకి బీజేపీ చేసిన అన్యాయాన్ని కూటమి పేరుతో బీజేపీ మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను బీజేపీతో అంటకాగుతున్న వైసీపీ, టీడీపీ, జనసేన వైఖరులను ప్రజల ముందుకు తీసుకు వెళుతున్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి ఇండియా కూటమి మాత్రమే దిక్సూచి అని ప్రచారం చేయడంలో అగ్రభాగాన ఉన్నారు. బండి వెంకటేశ్వరరావు కార్మికనేతగా, వ్యవసాయ కార్మిక సంఘం తోపాటు పలు ప్రజా సంఘాలకు బాధ్యులుగా ఉంటూ తాను శాసనసభ్యునిగా గెలుపొందితే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మరింత కృషి చేస్తానని ప్రచారంలో భరోసా కల్పిస్తున్నారు.

అన్ని వర్గాల నుంచి ఆదరణ

ఎన్నికల ప్రచారానికి రెండు రోజులు మాత్రమే ఉండడంతో బండి వెంకటేశ్వరరావు ప్రచారాన్ని ఉధృతం చేశారు. గత పాలకుల వైఫల్యాలను ఎత్తిచూపుతూ ఎన్డీయే కూటమి, నిరంకుశ వైసీపీ ప్రభుత్వాలు మరోసారి అధికారంలోకి వస్తే ఎదురయ్యే సవాళ్లను వివరిస్తున్నారు. ప్రజా సమస్యలను ప్రతిబింబించేందుకు చట్టసభలలో తన వంటి ప్రతినిధులు ఉండాలని, తనను గెలిపిస్తే ప్రజాసమస్యలపై ఎప్పటికప్పుడు సభలో నిలదీస్తానని హామీ ఇస్తున్నారు. బండికి అన్ని తరగతుల వారు ఆదరణ కనబరుస్తున్నారు. ప్రచారంలో నగరంలోని మహిళలు బండి వెంకటేశ్వరరావుకు హారతులు ఇచ్చి పూలమాలలతో స్వాగతం పలుకుతున్నారు.

అగ్రనేతల ప్రచారం...

బండి వెంకటేశ్వరరావు తరఫున ఇప్పటికే సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రోడ్ షోల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. నగరంలో చిరు వ్యాపారులు, మహిళలు, ఆటో కార్మికులు, బంగారు నగల వ్యాపారస్తులు, తటస్తులతో పాటు అన్ని తరగతుల ప్రజలను వారు కలిసి బండి వెంకటేశ్వరరావుకు కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి చట్టసభలకు పంపి ఏలూరు నగరం అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రచారంలో అనేక చోట్ల సభలు నిర్వహించి గత పది ఏళ్లలో బీజేపీ వివిధ సందర్భాలలో పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లులకు వైసీపీ, టీడీపీ బేషరతుగా మద్దతు పలకడం, మైనారిటీలు, క్రిస్టియన్ల పట్ల బీజేపీ అనుసరిస్తున్న విధానాలను అందరికీ అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని, దానితో అంట కాగుతున్న టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీల వైఖరులను నారాయణ, రామకృష్ణ ఆయా సభలలో వివరించారు. దీంతో ప్రజలు వివేచనతో ఇండియా కూటమి వైపు మొగ్గు చూపుతున్నారు. వీరి పర్యటన అనంతరం బండి ప్రచారం వేడెక్కింది. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారాన్ని సమీక్షిస్తున్నారు. ఏలూరు అసెంబ్లీ బరిలో ఎన్డీయే కూటమి తరుపున బడేటి రాధాకృష్ణయ్య (చంటి), వైసీపీ తరఫున ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని), బరిలో ఉన్నారు.

- విశాలాంధ్ర బ్యూరో ఏలూరు

మోదీకి ఓటుతో బుద్ధి చెప్పండి

- ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి
- ఎన్డీఏకి వైసీపీ వ్యతిరేకమని జగన్ ప్రకటించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర- విజయవాడ: కేంద్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధానాల అన్యాయం చేసిందని... ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా బీజేపీకి, మోదీకి గట్టిగా బుద్ధిచెప్పాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. విజయవాడ వన్‌టౌన్‌లోని లెనిన్ భవన్‌లో గురువారం విలేకర్ల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ...ప్రధాని మోదీ విజయవాడలో నిర్వహించిన రోడ్‌షో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. 2019లో తిట్టిన వారినే ఇప్పుడు పక్కన పెట్టుకుని మాట్లాడుతున్నారని చెప్పారు.ఎన్నికల సందర్భంగా రాష్ట్రానికి వచ్చి మాయమాటలు చెప్పి వెళ్లిపోవడం ఆయనకు అలవాటేనన్నారు. 2014లో రాష్ట్రంలో నిర్వహించిన ఎన్నికల సభల్లో మాట్లాడిన మోదీ... జాతీయ స్థాయిలో ఎన్డీఏ అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హెూదా, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రామాయపట్నం పోర్టు నిర్మాణం ఇతర విభజన హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 2019లో, 2024లో కూడా రాష్ట్రంలో మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏపీకి ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. 2014 నుంచి 2018 వరకు కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే ఉందన్నారు. 2018లో ఏపీకి ఇచ్చిన హామీలు నేరవేర్చక పోవటంలో ఎన్డీఏ నుంచి తాము బయటకు వచ్చిన చంద్రబాబు... కేంద్రంపై ధర్మపోరాట దీక్షలు చేశారన్నారు. మళ్లీ ఎన్డీఏలో చేరిన చంద్రబాబు ప్రజలకు క్షమాపణలు చేప్పాలని డిమాండ్ చేశారు. 2019లో ఎన్నికల ప్రచారం సందర్భంగా మోదీ... జాతీయ ప్రాజెక్టు పోలవరం నిర్మాణానికి ఇచ్చిన నిధులను చంద్రబాబు ఏటీఎంగా వాడుకోవటంతో పూర్తి చేయలేకపోయామని చెప్పటం జరిగిందన్నారు. ఇక జగన్‌మోహన్‌రెడ్డి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి అన్ని అంశాల్లో మద్దతునిచ్చామని చెప్పారు. బీజేపీ సహకారం లేకుండా ఒక్క గంట కూడా జగన్ పాలన చేయలేకపోయారని చెప్పారు. రాష్ట్రం అప్పులు పాలు కావటానికి, అమరావతి రాజధాని నిర్మాణం ఆగిపోవటానికి బీజేపీయే కారణం అన్నారు. మోదీని అడ్డంపెట్టుకుని జగన్ రాష్ట్రంలో అప్రజాస్వామిక, అరాచక పాలన చేశారని విమర్శించారు. తనకు ఊడిగం చేసిన జగన్‌ను ఇప్పుడు మోదీ విమర్శిస్తున్నారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రూ.15వేల కోట్లు ఇస్తే పోలవరాన్ని కట్టలేదని మోదీ చెపుతున్నారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని తెలిసి చంద్రబాబుతో మోదీ జత కలిశారని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏకు వైసీపీ వ్యతిరేకమని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. ఇప్పుడేమో సిగ్గులేకుండా ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే రెండేళ్లలో పోలవరాన్ని పూర్తి చేస్తామని నమ్మబలుకుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటి వరకు జరిగిన మూడు విడతల పోలింగ్‌లో బీజేపీకి ఎదురుగాలి వీచిందన్నారు.

ఉత్తర భారతదేశంలో బీజేపీ సీట్లు తగ్గుతున్నాయని, తమిళనాడు, కేరళ రాష్ట్రాలో ఖాతా కూడా తెరవదని చెప్పారు. ఏపీలో టీడీపీ, జనసేనను తమతో ఉంచుకోవటానికి మోదీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్పోరేట్ వ్యక్తి అయిన సుజనా చౌదరి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా పోటీ చేయటం సరికాదన్నారు. 22 డివిజన్‌లలో 22 ఎమ్మెల్యే కార్యాలయాలు పెట్టి పని చేస్తానని ప్రకటించిన సుజనా చౌదరి ఎమ్మెల్యేగా ఇక్కడ ఉండరని చెప్పారు. విజ్ఞులైన ప్రజలు ఆలోచన చేసి ఓట్లు వేయాలన్నారు. సుజనా చౌదరి డబ్బుల సంచులకు ఆశపడి విజయవాడ ప్రతిష్టను మంటగలపవద్దని విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి బలర్చిన అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలించాలని కోరారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ నుంచి సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావుకు 'కంకి-కొడవలి' గుర్తుపై, విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ సీపీఎం అభ్యర్థి సీహెచ్.బాబూరావుకు 'సుత్తి- కొడవలి- నక్షత్రం'గుర్తుపై, విజయవాడ తూర్పు నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి నాంచారయ్యకు, విజయవాడ పార్లమెంటుకు కాంగ్రెస్ అభ్యర్థి వల్లూరు భార్గవ్‌కు 'హస్తం' గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

డబ్బుతో ఓటును కొనలేరు: జి.కోటేశ్వరరావు

పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ తనకు కమ్యూనిస్టు నాయకునిగా ప్రజల నుంచి ఆదరణ ఉందని, గతంలో కార్పోరేటర్‌గా పని చేసిన ప్రజల మన్ననలు పొందానని చెప్పారు. ప్రజలు ఆలోచించి పని చేసే వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. గతంలో జైరాం రమేశ్, అశ్వినీదత్ వంటి వారు ఓట్ల కోసం డబ్బులు వెదజల్లితే ప్రజల తిరస్కరించారని గుర్తు చేశారు. బ్యాంకులకు డబ్బు ఎగ్గొట్టి ప్రజలకు పప్పుబెల్లాలు పంచితే ఓట్లు వేయరని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గంలో సీపీఐ తరపున పోటీ చేస్తున్న తనకు 'కంకి-కొడవలి' గుర్తుపై ఓట్లు వేసి గెలించాలని విజ్ఞప్తి చేశారు. బ్యాలెట్‌లో తన సీరియల్ నంబరు 5వద్ద బటన్‌నొక్కి ఓట్లు వేయాలని సూచించారు. పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్ దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో జన స్వామ్యానికి, ధన స్వామ్యానికి మధ్య పోటీ జరుగుతోందన్నారు. ప్రజలు ఆలోచించి ప్రజాసమస్యలపై పోరాడే వ్యక్తి జి.కోటేశ్వరరావుకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు పెన్మెత్స దుర్గాభవాని పాల్గొన్నారు.

డి.రాజాకు సీపీఐ నేతల ఘనస్వాగతం

విశాలాంధ్ర-గన్నవరం: విజయవాడలో జరిగే బహిరంగ సభకు హాజరయ్యేందుకు, ఇండియా కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించేందుకు ఢిల్లీ నుంచి వచ్చిన సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాకు గురువారం రాత్రి గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. స్వాగతం పలికిన వారిలో సీపీఐ రాష్ట కార్యవర్గదర్శి సభ్యులు అక్కినేని వనజ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముక్కమాల ఉమామహేశ్వరవు, కార్యవర్గ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, కాట్రగడ్డ రామచంద్ర జోషి, కట్టవరపు విజయరావు, చాగంటిపాటి వెంకటేశ్వరరావు ఉన్నారు.

కోటేశ్వరరావుకు విజయం చేకూర్చండి

మోదీ, జగన్‌ది అహంభావ పాలన: వనజ

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో జగన్ అహంభావపూరితపాలన సాగిస్తున్నారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. ఇండియా కూటమి బలపరిచిన పశ్చిమ అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి జీ కోటేశ్వరరావుకు విజయం చేకూర్చాలని కోరుతూ గురువారం కరపత్రాలతో ఇంటింట ప్రచారం నిర్వహించారు. వనజ మాట్లాడుతూ మోదీ, జగన్ అధికారంతో వ్యవస్థలను అడ్డం పెట్టుకొని పాలన సాగిస్తూ అదానీ అంబానీలకు, ఇతర కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు, గృహ పరిశ్రమల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. ప్రభుత్వ మద్దతు లేకపోవడం, జీఎస్టీ, పెద్ద నోట్ల రద్దు, కార్పొరేట్ సంస్థల పోటీని తట్టుకోలేక నష్టాల్లో కూరుకుపోయారని తెలిపారు. కేసుల భయంతోనే జగన్... కేంద్రంపై ఒత్తిడి చేయకుండా రాష్ట్ర అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. ఈ నేపథ్యంలో దేశ ప్రగతి ఇండియా కూటమితోనే సాధ్యమన్నారు. పశ్చిమ అభ్యర్థి కోటేశ్వరరావు కంకి కొడవలి, విజయవాడ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వల్లూరు భార్గవ్ హస్తం గుర్తుపై ఓట్లు వేసి వీరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భవానిపురంలో అభ్యర్థితో పాటు విజయవాడ ఐరన్ అండ్ హార్డ్‌వేర్ మర్చంట్ అధ్యక్షుడు గుర్రం రమణయ్య, ప్రధాన కార్యదర్శి కొనకొళ్ల చిన్న, వాసవి గుడి ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కమిటీ సభ్యులు ఐరన్ యార్డ్ కాంప్లెక్స్ నాలుగు ప్రధాన రోడ్లలో షాపు యజమాలను కలిసి కరపత్రాలు అందజేసి ఓట్లను అభ్యర్థించారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య, పంచదార్ల దుర్గాంబ, పి. రాణి, కే రమణరావు, టీ వెంకటేశ్వరరావు, కే రాజు, గురునాథం, కిషోర్, ఎస్.కె. నజీర్, ముఠా కార్మిక నాయకులు ఉన్నారు.

ఇండియా కూటమికి మద్దతివ్వండి

కార్మికవర్గానికి ఓబులేసు పిలుపు

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్): రాజ్యాంగాన్ని కాపాడుతూ లౌకికతత్వం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని ఇండియా కూటమి పార్టీలు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం హామీ ఇచ్చాయని, ఈ ఎన్నికల్లో కార్మికవర్గం మొత్తం ఆ కూటమి అభ్యర్థులను గెలిపించవలసిన చారిత్రక అవసరం ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు పిలుపునిచ్చారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ప్రధాన కార్మిక సంఘాల నాయకులు గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఓబులేసు మాట్లాడుతూ కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం అభ్యర్థుల గెలుపు కోసం కార్మికవర్గం కృషి చేయాల న్నారు. ఇండియా కూటమిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మోదీ నేతృత్వంలోని పదేళ్ల బీజేపీ పాలనలో దేశ ఐక్యతకు ప్రమాదం ఏర్పడిం దన్నారు. సామాన్యుల నడ్డివిరిచి బడా కార్పొరేట్లను భుజానికెత్తుకున్న నియంత ప్రధాని నరేంద్ర మోదీ నిజస్వరూపాన్ని ప్రజలు గ్రహించారని చెప్పారు. నిరుద్యోగం పెరగడం, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో పాటు నిత్యావసరాల వస్తువుల ధరలన్నీ ఆకాశాన్నంటాయన్నారు. పోలింగ్‌కు సమయం దగ్గర పడటంతో వివిధ రాజకీయ పార్టీలు విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయ న్నారు. కుడి, ఎడమ పక్కన పవన్ కల్యాణ్, చంద్రబాబును నిలబెట్టి మోదీ విజయవాడలో రోడ్‌షో నిర్వహించారని, దానివలన రాష్టానికి జరిగిన ప్రయోజనం ఏమిటని ఓబులేసు ప్రశ్నించారు. మరోపక్క తమ వల్లే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆగిందని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నా రని ఆరోపించారు. రాష్టానికి తీవ్ర అన్యాయం చేసిన మోదీ వల్లే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు చెబుతున్నారని, అలాగైతే ఎన్‌డీఏ ప్రభుత్వం నుంచి నాడు ఆయన ఎందుకు బయటకు వచ్చారని నిలదీశారు. పునర్విభజన చట్టం ప్రకారంగా రాష్టానికి రావలసిన ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ, పోలవరం ప్రాజెక్టు వంటి ఏ ఒక్క హామీ పరిష్కారం కాలేదన్నారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక సంఘాలన్నీ ఇండియా కూటమిని బలపర్చాలని కోరారు. ఇండియా కూటమిగా సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీలను తాము పూర్తిగా బలపరుస్తున్నామన్నారు. ఇండియా కూటమితోనే రాజ్యాంగానికి రక్షణ అన్నారు. రాజ్యాంగం లేకపోతే లౌకికతత్వం, ప్రజాస్వామ్యం, ఫెడరలిజం ఉండదన్నారు. బీజేపీ పాలనలో కార్మికవర్గానికి అనుకూలంగా ఒక్క నిర్ణయం తీసుకోలేదన్నారు. ఉన్న చట్టాలు రద్దుచేసి కార్పొరేట్లకు కట్టు బానిసలుగా చేశారన్నారు. ఇండియా కూటమి అభ్యర్థుల్ని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మికవర్గానికి, ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు పి.అజయ్‌కుమార్, డి.రమాదేవి పాల్గొన్నారు.

జగన్ విదేశీ పర్యటనకు అనుమతివ్వొద్దు

కోర్టులో సీబీఐ కౌంటర్...14కు తీర్పు వాయిదా

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ కోరింది. ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జగన్ ఈ నెల 6న నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు ప్రధాన న్యాయాధికారి టి.రఘురాం విచారణ చేపట్టారు. కుటుంబ పర్యటన నిమిత్తం ఇంగ్లండ్ (లండన్), స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ తదితర దేశాలకు వెళ్లేందుకు అనుమతివ్వాలని జగన్ తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. దేశం విడిచి వెళ్లరాదన్న బెయిల్ షరతులు సడలించాలని కోరారు. గతంలోనూ విదేశీ పర్యటనకు అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. వాదనలు విన్న న్యాయమూర్తి... కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. దీనిపై సీబీఐ నేడు కౌంటర్ దాఖలు చేసింది. ప్రస్తుతం కేసులు విచారణ దశలో ఉన్నందున నిందితులకు విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. రెండు వైపుల వాదనలు విన్న కోర్టు ఈ నెల 14వ తేదీకి తీర్పును వాయిదా వేసింది.

గుంటూరు ప్రజల వాణి పార్లమెంట్‌లో వినిపిస్తా

సీపీఐ ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర -పొన్నూరు: పొన్నూరు పట్టణంలో గురువారం ఇండియా కూటమి గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్, పొన్నూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జక్కా రవీంద్రనాథ్ ఆ పార్టీ నాయకులతో కలిసి భారీ రోడ్ షో నిర్వహించారు. ఇండియా కూటమి మేనిఫెస్టో కర పత్రాలను పంచుతూ తమ అభ్యర్థిత్వాలను బలపరిచి కంకి-కొడవలి, హస్తం గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరిగిన మూడు విడతల పోలింగ్‌లో ఎన్‌డీఏ కూటమి ఘోర పరాజయం పొందనున్నట్లు స్పష్టమయ్యిందన్నారు. ఎన్‌డీఏ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, దళితులు, అణగారిన వర్గాలు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, ఎన్‌డీఏ అభ్యర్థులకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలోని పొన్నూరు, చేబ్రోలు, పొన్నూరు రూరల్ మండలాలలో పది గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు, బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, జేబీ శ్రీధర్, ఆరేటి రామారావు, దేవరకొండ శ్రీను, సుగుణమ్మ, రమణ, శ్రీమన్నారాయణ, యాటగిరి కోటేశ్వరమ్మ, షేక్ పజ్జురునిసా, రాపూరి కోటేశ్వరమ్మ, పన్నెం తిరుపతయ్య, ఇండ్ల దుర్గ తదితరులు పాల్గొన్నారు.

'ఇండియా'ను గెలిపించండి

విశాలాంధ్ర -తాడికొండ: ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ రైతు సంఘం, సీపీఐ నాయకులు గురువారం కంతేరు, తాడికొండ, లాం, పొన్నెకల్లు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలను పంచారు. గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్‌కు కంకి-కొడవలి గుర్తుపై, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి మంచాల సుశీల్ రాజాకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, రైతు సంఘం నాయకులు గుర్రంకొండ సత్యానందం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బైరాపట్నం రామకృష్ణ, సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకర్ రావు, చెన్నకేశవులు పాల్గొన్నారు.

అవినీతి, నల్లధనంపై మీ చర్యలేమిటి?

- మోదీని ప్రశ్నించిన సీపీఐ నేత వినయ్ విశ్వం

న్యూఢిల్లీ: అవినీతి, నల్లధనం, అక్రమాలకు పాల్పడిన వారిపై ప్రభుత్వ వైఖరి ఏమిటని సీపీఐ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వినయ్ విశ్వం గురువారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ప్రశ్నించారు. ఈ మేరకు గురువారం ప్రధానికి ఒక లేఖ రాశారు. 'అవినీతి, నల్లధనానికి సంబంధించి తక్షణ ప్రజా ప్రాముఖ్యతను మీ దృష్టికి తీసుకువస్తున్నా. ఈ విషయాలు మీ దృష్టికి వచ్చినప్పటికీ, 'నేను తినను. ఎవరినీ తిననివ్వను' అని తరచూ చెప్పే మీ వైపు నుంచి అక్రమాలపై ఎటువంటి చర్యలు లేకపోవడం విచారకరం. ఈ నెల 8న తెలంగాణలోని కరీంనగర్‌లో ఎన్నికల సభలో మాట్లాడుతూ ఇద్దరు వ్యాపారవేత్తలు ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీకి 'టెంపో-లోడ్' నల్లధనాన్ని విరాళంగా ఇచ్చారని మీరు ఆరోపించారు. ఈ రెండు వ్యాపార సంస్థలు, అదానీ గ్రూప్, అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ వ్యాపార దుష్ప్రవర్తన కారణంగా గతంలో వివాదాలను రేకెత్తించాయి. మీరు వారి విమానాలను ఉపయోగిస్తున్నారనే రూపంలో మీకు వారితో ఉన్న సాన్నిహిత్యం కూడా వెలుగులోకి వచ్చింది. వారిద్దరికీ వివాదాస్పద పద్ధతిలో అనేక కాంట్రాక్టులు, ప్రాజెక్టులు లభించాయి. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అనే గ్రూప్ అదానీ గ్రూప్ చాలా తీవ్రమైన వ్యాపార అవకతవకలకు పాల్పడిందని ఆరోపించినప్పుడు బీజేపీ అదానీ గ్రూప్‌ను గట్టిగా సమర్థించింది. దేశంలోని సామాన్య ప్రజలకు చెందిన భారీ ప్రజాధనం తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం' ఉన్న నేపథ్యంలో అదానీ సమస్యను నేను పార్లమెంటులో లేవనెత్తినప్పుడు బీజేపీ ఎంపీలు నన్ను అడ్డుకున్నారు. ప్రభుత్వాధినేతగా మీరు ఎట్టకేలకు అదానీ, అంబానీల అక్రమాలు, లాబీయింగ్‌లు, నల్లధనం నిల్వలు, ఎన్నికలను ప్రభావితం చేసే ప్రయత్నాలను అంగీకరించడం సంతోషకరం. భారత ప్రధాని తప్ప మరెవరూ చేయని తీవ్రమైన ఆరోపణల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ), ఆదాయపు పన్ను విభాగం (ఐటీ) అధికారులను క్షుణ్ణంగా విచారించమని మిమ్మల్ని కోరుతున్నాను. ఈ తీవ్రమైన ఆరోపణలను విచారించడంలో విఫలమైతే మన దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అవినీతి, ఆశ్రిత పక్షపాతం వలె కనిపిస్తుంది. అవినీతి, నల్లధనం, కుటిల వాదంపై మీ వైపు నుంచి నిర్ణయాత్మక చర్య కోసం దేశం మొత్తం ఎదురుచూస్తోంది' అని అన్నారు.

విస్తృతంగా బందోబస్తు ఏర్పాట్లు

కలెక్టర్లు, ఎస్పీలకు సీఈవో మీనా ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: పోలింగ్ తేదీకి గడువు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలుగకుండా ఓటర్లు స్వేచ్ఛగా ఓటు వేసుకునేలా విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా ఆదేశించారు. ఈ నెల 13న రాష్ట్రంలో ఎన్నికలు జరుగనున్నందున ఎన్నికల నిర్వహణకు 72 గంటల ముందు చేయాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు విస్తరణ ప్రణాళిక అమలు అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, ఐజీలు, డీఐజీలు, సీపీలు, ఎస్పీలతో వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఆయన సమీక్షించారు. పోలింగ్ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచాలని, అవసరమైన అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు అమర్చాలని ఆదేశించారు. జిల్లాల వారీగా భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. సమావేశంలో డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఏపీఎస్పీ బెటాలియన్స్ అదనపు డీజీపీ అతుల్ సింగ్, అదనపు సీఈవోలు పి. కోటేశ్వరరావు, ఎంఎన్ హరెంధిర ప్రసాద్‌తో పాటు జిల్లాల ఎన్నికల అధికారులు, ఐజీలు, డీఐజీలు, సీపీలు, ఎస్పీలు పాల్గొన్నారు.

సీపీఐ నేత మేరుగు విజయకుమార్ మృతి

విశాలాంధ్ర-కంకిపాడు: సీపీఐ సీనియర్ నేత మేరుగు విజయకుమార్ (68) గురువారం ఉదయం ఆసుపత్రిలో మృతి చెందారు. విజయకుమార్‌కు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన ఈడుపుగల్లు సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, జర్నలిస్టుగా, కళాకారుడిగా సేవలందించారు. కృష్ణా జిల్లా ఈడుపుగల్లులో 1956లో జన్మించిన విజయకుమార్...తన తండ్రి స్ఫూర్తిగా కమ్యూనిస్టు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 20 ఏళ్ల వయసులోనే మైలవరంలోని కనిమెర్ల పర్వతాపురం భూపోరాటంలో పేదల తరపున పోరాటాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే మైనేని లక్ష్మణస్వామి, పాశం చిట్టెయ్య, మండవ వెంకటనారాయణ, వెలగపూడి ఆజాద్, సుంకర సత్యనారాయణ, దమ్ము సత్యనారాయణ, బొడ్డు దేవసుందరం వంటి దిగ్గజాలతో కలిసి ఉద్యమాల్లో పాల్గొన్నారు. 22వ ఏటనే కంకిపాడు మండలం ఈడుపుగల్లు వంటి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఈడుపుగల్లులో రెండు పర్యాయాలు సర్పంచ్‌గానూ, ఎంపీటీసీ సభ్యునిగాను ప్రజలకు నీతి నిజాయతీతో సేవందించారు. గ్రామంలోని జాతీయ రహదారి వెంబడి 400 కుటుంబాలకు బీసీ కాలనీతో పాటు కొత్తూరు, జర్నలిస్టు కాలనీలు ఆయన హయాంలోనే ఏర్పడ్డాయి. మద్దూరు లంక భూములు... పెత్తందారుల చేతుల్లో నుంచి పేదలకు పంపిణీ కోసం జరిగిన ఉద్యమంలో విజయకుమార్ కీలకభూమి పోషించారు. గ్రామాభివృద్ధిలో తనదైన ముద్రవేశారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు అందుకున్నారు. కేరళ, చండీగఢ్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీలలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) జాతీయ మహాసభలలో రాష్ట్ర ప్రతినిధిగా పాల్గొన్నారు. నల్గొండ, తిరుపతి, విజయవాడలలో జరిగిన సీపీఐ రాష్ట్ర మహాసభలకు ప్రతినిధిగా హాజరయ్యారు. తమ గ్రామమైన ఈడుపుగల్లును సీపీఐ కార్యకర్తలు, నాయకుల కార్ఖానాగా, సీపీఐ కంచుకోటలా తయారు చేశారు. కాగా, విజయకుమార్ మృతికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, జాతీయ కార్యవర్గసభ్యురాలు అక్కినేని వనజా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు, అక్కినేని చంద్రరావు తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

మణిపూర్ హింసాకాండపై 11 వేల అఫిడవిట్లు

న్యూఢిల్లీ: మణిపూర్ హింసాకాండపై ముగ్గురు సభ్యుల దర్యాప్తు కమిటీకి (సీఓఐ) 11,000 అఫిడవిట్లు వచ్చినట్లు సీనియర్ ప్రభుత్వ అధికారి గురువారం తెలిపారు. ఈ అఫిడవిట్లలో అధిక శాతం హింసాకాండలో ప్రభావితమైన బాధితుల నుండి వచ్చాయని అన్నారు. మరికొన్నింటిని కొండ, లోయ ప్రాంతాల్లోని పౌర సమాజ బృందాలు దాఖలు చేశాయని చెప్పారు. ఇప్పటి వరకు అందిన అన్ని అఫిడవిట్‌లను సీఓఐ పరిశీలించిందని, హింస ఇతర సంబంధిత సమస్యలకు సంబంధించిన ప్రశ్నలకు మణిపూర్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నుండి త్వరలో స్పందన కోరనుందని ఆ అధికారి తెలిపారు. నివేదికను ఖరారు చేసే ముందు ప్రైవేట్ వ్యక్తులు, ప్రభుత్వ అధికారులతో సహా సాక్షులను కూడా విచారించాలని సీఓఐ భావిస్తోందని అన్నారు. 'స్టేట్‌మెంట్, ఆరోపణలు, ఫిర్యాదులు' అఫిడవిట్ల రూపంలో సమర్పించాల్సిందిగా ఈ కమిటీ గతేడాది నవంబర్‌లో ప్రజలకు సూచించింది.

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : R.V. RAMARAO. RNI No. 1138/57, Postal: Regd. No.VJA: VJ/042/2024-26, Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.

Format C-1

(for candidate to publishi n News papers,TV)

This may be published in Newspapers and TV form the day following the last date for withdrawal of candidature and upto two days beforethe date of poll

Declaration about criminal cases

(As the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536of2011(PublicInterest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate: **CHINTHAMANENI PRABHAKAR** son of **KESAVARAO**, aged 54 years, Resident of **D.No.3-89, DUGGIRALA, PEDAVEGI MANDAL, ELURU DISTRICT, ANDHRA PRADESH**

Name of political party : **TELUGU DESAM PARTY**
(Independent candidates should write "Independent" here)

Nameof Election : **LEGISLATIVE ASSEMBLY 2024**
Name of Constituency : **DENDULURU - 64**

I, **CHINTHAMANENI PRABHAKAR** (name of candidate), acandi date for the above mention edelection, declare for publicin formation the following details about my criminal ante cedents:

(A) Pending criminal cases

Sl. No	Name of the Court	CaseNo. and dated	Status of case (s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	Judicial First Class Magistrate, Chintalapudi	Crime No. 71/2024 of Chintalapudi PS	Under Investi gation	Sec 384 IPC Punishment for extortion (384)
2	Judicial First Class Magistrate, Bhimadole	Crime No. 35/2024 of Denduluru PS	Under Investi gation	Sec 341, 224, 506 r/w 34 IPC, Sec.3 (I) (R) (S) of SC, ST POA Act Punishment for wrongful restrain (341), Resistance or Obstruction by a person to his lawful apprehension (224), punishment for criminal intimidation (506), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC), punishment for offences of atrocities [3 (1) (r) (s) and 3 (2) (va)]
3	Judicial First Class Magistrate, Bhimadole	Crime No. 31/2024 Denduluru P.S	Under Investig ation	Sec.324 r/w 34 IPC 3(1)(R), 3(1)(s), 3(2)(va), SC &ST POA Act. voluntarily causing hurt by dangerous weapons or means (324), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC), punishment for offences of atrocities [3 (1) (r) (s) and and 3 (2) (va)]
4	Judicial First Class Magistrate, Eluru	FIR No. 362/2023 of Eluru II Town PS	Under Investig ation	Sec 341, 283, 143, r/w 149 IPC Punishment for wrongful restrain (341), Danger or line obstruction in public way or of navigation (283), punishment (143), very member of unlawful assembly guilty of offence committed in prosecution of common object (149)
5	Judicial First Class Magistrate, Eluru	FIR No. 351/2023 of Eluru II Town PS	Under Investi gation	Sec 341, 283, 143 R/W 149 IPC Punishment for wrongful restrain (341), Danger or line obstruction in public way or of navigation (283), punishment (143), every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object (149)
6	Judicial First Class Magistrate, Bhimavaram	Crime No. 253/2023 of Bhimavaram I Town PS	Under Investi gation	Sec. 120 (B), 307, 332, 324, 143, 148,r/w 149 IPC punishment for criminal conspiracy (120b), attempt to murder (307), voluntarily causing hurt to deter public servant from his duty (332), voluntarily causing hurt by dangerous weapons or means (324), Punishment for Unlawful assembly (143), rioting, armed with deadly weapon (148), every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object (149)
7	Judicial First Class Magistrate, Bhimavaram	Crime No. 252/2023 of Bhimavaram I Town PS	Under Investi gation	Sec. 120 (B), 143, 148, 307, 114, r/w 149 IPC punishment for criminal conspiracy (120b), Punishment for Unlawful assembly (143), rioting, armed with deadly weapon (148), attempt to murder (307), Abettor present when offence is committed (114), every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object (149)
8	Judicial First Class Magistrate, Mangalagiri	Crime No. 19/2023 of CID PS, A.P. Amaravathi, Mangalagiri	Under Investi gation	Sec 120 (B), 409 r/w 34 IPC, Sec 13 (1) (d) r/w 13 (2)
9	I Addl. Judicial First Class Magistrate, Eluru	Crime No. 3/2023 of Pedavegi PS	Under Investi gation	Sec 107, 427, 323, 384, 506, R/W 34 IPC and Sec 3 (1) (r) (s) and 3 (2) (va) of SCs STs (POA) Amendment Act 2015 Abetment of thing (107), Mischief causing damage to the amount of fifty rupees (427), punishment for voluntarily causing hurt (323), punishment for extortion (384), punishment for criminal intimidation (506), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC), punishment for offences of atrocities [3 (1) (r) (s) and 3 (2) (va)]
10	II Addl. Judicial First Class Magistrate, Eluru	FIR No. 3/2023 of Eluru II Town PS	Under Investi gation	Sec 188 IPC 32 Police Act 1861 Disobedience to order duly promulgated by public servant (188), penalty for disobeying orders issued under last three sections etc., (32)
11	Judicial First Class Magistrate, Bhimadole	Crime No. 2/2023 of Denduluru PS	Under Investi gation	Sec 341, 224, 353, 143, 506 r/w 149 IPC Punishment for wrongful restrain (341), Resistance or Obstruction by a person to his lawful apprehension (224), Assault of criminal force to deter public servant from discharge of his duty (353), punishment (143), punishment for criminal intimidation (506), every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object (149)
12	Judicial First Class Magistrate, Gannavaram	FIR No. 534/2022 of Gannavaram PS	Under Investi gation	Sec 353, 336, 279, 188, 186, r/w 34 IPC and Sec 183, 184, MV Act Assault of criminal force to deter public servant from discharge of his duty (353), Endangering life or personal safety of others (336), rash driving or riding on public way (279), Disobedience to order duly promulgated by public servant (188), Obstruction public servant in discharge of public functions (186), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC), Driving at excessive speed (183 MV Act), Driving dangerously (184 MV Act)
13	Judicial First Class Magistrate, Sangareddy, Telangana State	Crime No. 444/2022 of Patancheruvu PS, Sangareddy District Telangana	Under Investi gation	Sec. 9(2) of TS Gaming Act, Sec. 34(A) of TS Excise Act Penalty for Gaming or Setting Birds or Animals to fight in a public street or place [9(2) of TS Gaming Act], Penalty for illegal import, manufacture,

		State		export, transport, collects or possesses or sells any intoxicant
14	I Addl. Judicial First Class Magistrate, Eluru	Crime No. 398/2022 of Pedavegi PS	Under Investi gation	Sec 341, 506 of IPC, Sec. 3 (I) (R) (S) SC, STs POA Act Punishment for wrongful restrain (341), punishment for criminal intimidation (506), punishment for offences of atrocities [3 (1) (r) (s) and 3 (2) (va)]
15	III Addl. Judicial First Class Magistrate, Eluru	Crime No. 380/2022 of Pedapadu PS	Under Investi gation	Sec 448, 323, 506 of IPC Punishment for house tress-pass (448), punishment for voluntarily causing hurt (323), punishment for criminal intimidation (506)
16	III Additional Junior Civil Judge cum Mobile Court, Eluru	CC 96/2024	Pending Trail	Sec 341, 323 IPC Punishment for wrongful restrain (341), punishment for voluntarily causing hurt (323)
17	Judicial First Class Magistrate, Chintalapudi	FIR No. 180/2022 of Chintalapudi PS	Under Investi gation	Sec 506, 509, 290 IPC and Sec 3 (1) (r) (s), 3 (2) (va) of SC ST Act punishment for criminal intimidation (506), Word, gesture or act intended to insult the modesty of a woman (509), Punishment for public nuisance in case not otherwise provided for (290), punishment for offences of atrocities [3 (1) (r) (s) and and 3 (2) (va)]
18	I Addl.Judicial First Class Magistrate, Eluru	Crime No. 165/2022 of Pedavegi PS	Under Investi gation	Sec 509 of IPC Word, gesture or act intended to insult the modesty of a woman (509),
19	III Additional Judicial First Class Magistrate Court, Eluru	CC No. 1086/2021,	Pending Trail	Sec. 143, 186, 353, r/w 149 IPC punishment (143), Obstruction public servant in discharge of public functions (186), Assault of criminal force to deter public servant from discharge of his duty (353), every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object (149)
20	III Addl. Judicial First Class Magistrate, Eluru	FIR No. 840/2021 of Eluru III Town PS	Actioned dropped	Sec. 151 of Cr.P.C Arrest to prevent the commission of cognizable offences (151 of Cr.P.C.)
21	Judicial First Class Magistrate, Chintalapudi	Crime No. 359/2021of Dharmajigudem PS	Under Investi gation	Sec 188, 341, 427 r/w 34 IPC, Sec. 3 of PDPP Act and Sec. 51(B) of Disaster Management Act Disobedience to order duly promulgated by public servant (188), Punishment for wrongful restrain (341), Mischief causing damage to the amount of fifty rupees (427), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC), Mischief causing damage to public property (3 of PDPP Act),
22	Judicial First Class Magistrate, Venkatagiri	FIR No. 295/2021 of Venkatagiri PS, Tirupathi District	Under Investi gation	Sec 341, 388, 269, 270, 271, r/w 149 IPC Punishment for wrongful restrain (341), Extortion by threat of accusation of an offence punishable with death or imprisonment for life etc. (388), negligent act likely to spread infection of disease dangerous to life (269), malignant act likely to spread infection of disease dangerous to life (270), disobedience to quarantine rule (271), every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object (149)
23	Judicial First Class Magistrate, Bhimadole	CC No. 476/2022 of Junior Civil Judge cum First Class Magistrate Bhimadolu	Pending Trail	Sec 143, 269, 271, 290, 341, 353, r/w 149 IPC & Sec 32 of Police Act and Sec. 51(a) Disaster Management Act punishment (143), negligent act likely to spread infection of disease Magistrate, dangerous to life (269), Bhimadole disobedience to quarantine rule (271), punishment for public nuisance incases not otherwise provided for (290),
				Punishment for wrongful restrain (341), Assault of criminal force to deter public servant from discharge of his duty (353), every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object (149), penalty for disobeying orders issued under last three sections etc., (32), punishment for obstruction and etc., [51(B)]
24	Hon'ble Principal Junior Civil Judge, Eluru	CC 413/2021	Pending Trail	Sec 143, 341, 324, 323, 354-A IPC punishment (143), Punishment for wrongful restrain (341), voluntarily causing hurt by dangerous weapons or means (324), punishment for voluntarily causing hurt (323), Sexual harassment and punishment for sexual harassment
25	Hon'ble Principal Junior Civil Judge, Eluru	CC 408/2021	Pending Trail	Sec 341, 188, 171(F), 279, 336, 143 r/w 34 IPC Punishment for wrongful restrain (341), Disobedience to order duly promulgated by public servant (188), punishment for undue influence or personation at an election (171F), rash driving or riding on public way (279), Endangering life or personal safety of others (336), punishment (143), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC)
26	III Addl. Judicial First Class Magistrate, Eluru	Crime No. 46/2021 of Eluru III Town PS	Actioned dropped	Sec. 110 (E) of Cr.P.C Habitually commits - involving a breach of peace (110 E Cr.P.C.)
27	III Addl. Judicial First Class Magistrate, Eluru	Crime No. 161/2020 of Pedapadu PS	Actioned dropped	Sec. 151 of Cr.P.C Arrest to prevent the commission of cognizable offences (151 of Cr.P.C.)
28	Additional Junior Civil Judge cum II Additional Judicial Magistrate of First Class, Eluru	CC 93/2021	Pending Trail	Sec 269, 341, r/w 149 IPC negligent act likely to spread infection of disease dangerous to life (269), Punishment for wrongful restrain (341), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC)
29	III Addl. Judicial First Class Magistrate, Eluru	Crime No. 129/2020 of Pedapadu PS	Pending Trail	Sec 143, 353, 341, 188, 269, 270, r/w 149 of IPC and Sec 51 (B) of Disaster Management Act 2005 Punishment (143), Assault of criminal force to deter public servant from discharge of his duty (353), Punishment for wrongful restrain (341), Disobedience to order duly promulgated by public servant (188), negligent act likely to spread infection of disease dangerous to life (269), malignant act likely to spread infection of disease dangerous to life (270), every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object (149), punishment for obstruction and etc., [51(B)]
30	III Addl. Judicial First Class Magistrate, Eluru	Crime No. 91/2020 of Eluru III Town PS	Actioned dropped	Sec. 110 (E) of Cr.P.C Habitually commits - involving a breach of peace (110 E Cr.P.C.)
31	IV Additional Junior Civil Judge cum AP Prohibition and Excise Court	CC 821/2021	Pending Trail	Sec 143, 341, 353 r/w 34 IPC punishment (143), Punishment for wrongful restrain (341), Assault of criminal force to deter public servant from discharge of his duty (353), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC)
32	III Addl. Judicial First Class Magistrate, Eluru	Crime No. 33/2020 of Town PS	Actioned dropped Eluru III	Sec. 151 of Cr.P.C Arrest to prevent the commission of cognizable offences (151 of Cr.P.C.)
33	III Addl. Judicial First Class	Crime No. 28/2020 of	Actioned dropped	Sec. 151 of Cr.P.C Arrest to prevent the commission of cognizable

	Magistrate, Eluru	Eluru III Town PS		offences (151 of Cr.P.C.)
34	III Addl. Judicial First Class Magistrate, Eluru	Crime No. 25/2020 of Eluru III Town PS	Actioned dropped	Sec. 151 of Cr.P.C Arrest to prevent the commission of cognizable offences (151 of Cr.P.C.)
35	III Addl. Judicial First Class Magistrate, Eluru	Crime No. 19/2020 of Eluru III Town PS	Actioned dropped	Sec. 151 of Cr.P.C Arrest to prevent the commission of cognizable offences (151 of Cr.P.C.)
36	Additional Junior Civil Judge cum II Additional Judicial Magistrate of First Class, Eluru	CC 732/2021	Pending Trail	Sec 341, 143, r/w 149, 188, 353, 336, 290 IPC, Sec 184 of MV Act and 30 police Act., Punishment for wrongful restrain (341), punishment (143), every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object (149), Disobedience to order duly promulgated by public servant (188), Assault of criminal force to deter public servant from discharge of his duty (353), Endangering life or personal safety of others (336), punishment for public nuisance (290)
37	VIII Additional District Judge cum SC, ST Court, Eluru	Spl SC 82/2020	Pending Trail	U/s. 353, 342, 506, 186, 120b, r/w 34 IPC and 3(2) v(a) SC ST Act Assault of criminal force to deter public servant from discharge of his duty (353), punishment of wrongful confinement (342), punishment for criminal intimidation (506), Obstruction public servant in discharge of public functions (186), punishment for criminal conspiracy (120b), punishment for offences of atrocities [3 (1) (f) and 3 (2) (va)]
38	VIII Additional District Judge cum SC, ST Court, Eluru	Spl SC 90/2020	Pending Trail	U/s. 341, 506, 195-A, 109 r/w 34 IPC and 3(2) v(a) SC ST Act Punishment for wrongful restrain (341), punishment for criminal intimidation (506), threatening any person to give false evidence (195-A), punishment of abatement if the act abetted is committed in consequence and where no express provision is made for its punishment (109), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC), punishment for offences of atrocities [3 (1) (f) and 3 (2) (va)]
39	III Addl. Judicial First Class Magistrate, Eluru	Crime No. 278/2019 of Eluru III Town PS	Actioned dropped	Sec. 151 of Cr.P.C Arrest to prevent the commission of cognizable offences (151 of Cr.P.C.)
40	IV Additional Junior Civil Judge cum AP Prohibition and Excise Court	CC 792/2021	Pending Trail	Sec 143, 341, 186, 506 (1), r/w 34 IPC punishment (143), Punishment for wrongful restrain (341), Obstruction public servant in discharge of public functions (186), punishment for criminal intimidation (506), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC)
41	VIII Additional District Judge cum SC, ST Court, Eluru	Spl SC 151/2020	Pending Trail	U/s. 447, 506 IPC and 3(1) (f) (s) SC ST Act Punishment for criminal trespass (447), punishment for criminal intimidation (506), punishment for offences of atrocities [3 (1) (f) and 3 (2) (va)]
42	VIII Additional District Judge cum SC, ST Court, Eluru	Spl SC 42/2021	Pending Trail	U/s. 447, 427, 506 IPC and 3(1) (f), 3(2) (va) SC ST Act Punishment for criminal trespass (447), Mischief causing damage to the amount of fifty rupees (427), punishment for criminal intimidation (506), punishment for offences of atrocities [3 (1) (f) and and 3 (2) (va)]
43	VIII Additional District Judge cum SC, ST Court, Eluru	Spl SC 154/2020	Pending Trail	U/s. 445, 323, 506 IPC and 3(1) (f) (s) SC ST Act House breaking (445), punishment for voluntarily causing hurt (323), punishment for criminal intimidation (506), punishment for offences of atrocities [3 (1) (f) and and 3 (2) (va)]
44	VIII Additional District Judge cum SC, ST Court, Eluru	Spl SC 37/2021	Pending Trail	U/s. 341, 323, 506 IPC and 3(1) (f), 3(2) (va) SC ST Act Punishment for wrongful restrain (341), punishment for voluntarily causing hurt (323), punishment for criminal intimidation (506), punishment for offences of atrocities [3 (1) (f) and and 3 (2) (va)]
45	VIII Additional District Judge cum SC, ST Court, Eluru	Spl SC 94/2020	Pending Trail	U/s. 143, 341, 506, 324, 223, 148, r/w 34 IPC and 3(1) (r), 3(1)(s), 3(2) v(a) SC ST Act punishment (143), Punishment for wrongful restrain (341), punishment for criminal intimidation (506), voluntarily causing hurt by dangerous weapons or means (324), Escape from confinement or custody negligently suffered by public servant (223), rioting, armed with deadly weapon (148) Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC), punishment for offences of atrocities [3 (1) (r) (s) and 3 (2) (va)]
46	VIII Additional District Judge cum SC, ST Court, Eluru	Spl SC 92/2020	Pending Trail	U/s. 506 IPC and 3(1) (l) (r), 3(2) v(a) SC ST Act punishment for criminal intimidation (506), punishment for offences of atrocities [3 (1) (r) (s) and 3 (2) (va)]
47	VIII Additional District Judge cum SC, ST Court, Eluru	Spl SC 93/2020	Pending Trail	U/s. 342, 364, 324, r/w 34 IPC and 3(1) (r)(s), 3(2) v(a) SC ST Act punishment of wrongful confinement (342), kidnapping abducting in order to murder (364), voluntarily causing hurt by dangerous weapons or means (324), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC), punishment for offences of atrocities [3 (1) (r) (s) and 3 (2) (va)]
48	IV Additional Junior Civil Judge cum Excise Court, Eluru	CC No. 865/2021	Pending Trail	Sec 420, 384, 431 r/w 34 IPC, Sec 3 of PDPP Act Cheating and dishonestly inducing delivery of property (420), punishment for extortion (384), Mischief by injury to public road, bridge, river or canal (431), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC), Mischief causing damage to public property (3 of PDPP Act),
49	VIII Additional District Judge cum SC, ST Court, Eluru	Spl SC 152/2020	Pending Trail	U/s. 323, 343, and 3(1) (R)(S) SC ST Act punishment for voluntarily causing hurt (323), Wrongful confinement for three or more days (343), punishment for offences of atrocities [3 (1) (r) (s) and 3 (2) (va)]
50	Judicial Magistrate of 1st Class (Excise), Eluru	CC No. 248/2018	Pending Trail	Sec 341, 363, 323, 324, 395, 109 r/w 34 IPC Punishment for wrongful restraint (341), punishment for kidnapping (363), punishment for voluntarily causing hurt (323), punishment for theft (379), voluntarily causing hurt by dangerous weapons or Means (324)
51	I Addl. Judicial First Class Magistrate, Eluru	Crime No. 238/2018 of Pedavegi PS	Under Investigation	Sec 447, 427, 353, 341, 371 r/w 34 IPC, Sec. 21 (1) MM Act of 1957 Sec. 3 (D) of PDPP Act of 1984 Punishment for criminal trespass (447), Mischief causing damage to the amount of fifty rupees (427), Assault of criminal force to deter public servant from discharge of his duty (353), Punishment for wrongful restrain (341), habitual dealing in slaves (371), Acts done by several persons in furtherance of

				common intention (r/w 34 IPC) Penalty for transport or store or cause to be transported or stored any minerals ([21(1) MM Act], Mischief causing damage to public property (3 of PDPP Act)
52	Special Judge for Trail of Cases MP's and MLA's Court, Vijayawada	CC No. 7/2024	Summons Stage	Sec 323, 504, 506 r/w 34 IPC Punishment for voluntarily causing hurt (323), Intentional insult with intend to provoke breach of the peace (504), Punishment for criminal intimidation (506)
53	Judicial Magistrate of 1st Class, Nuzvidu	139/2018	Crime No.	Closed Sec 186, 290 r/w 34 IPC Obstructing public servant in discharge of public functions (186) punishment for public nuisance (290)
54	Judicial Magistrate of 1st Class, Nuzvidu	138/18	Crime No.	Closed Sec 341, 323 r/w 34 IPC Punishment for wrongful restraint (371), Punishment for voluntarily causing hurt (323)
55	Judicial Magistrate of 1st Class, Bhimdaole	72/2017	Crime No. Investi gation	Under Sec 353, 506, 323 r/w 34 IPC Assault of Criminal force to deter public servant from discharge of his duty (353), Punishment for criminal intimidation (506), Punishment for voluntarily of causing hurt (323)
56	III Addl. Judicial First Class Magistrate, Eluru	Crime No. 266/2016 of Eluru III Town PS	Referred as False	Sec. 384, 323, 506 r/w 34 IPC Punishment for extortion (384), punishment for voluntarily causing hurt (323), punishment for criminal intimidation (506), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC),
57	VIII Additional District Judge cum SC, ST Court, Eluru	Spl SC 95/2020	Pending Trail	U/s. 341, 506, 509, r/w 34 IPC and 3(1)(r)(s), 3(2) v(a) SC ST Act Punishment for wrongful restrain (341), punishment for criminal intimidation (506), Word, gesture or act intended to insult the modesty of a woman (509), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC), punishment for offences of atrocities [3 (1) (r) (s) and 3 (2) (va)]
58	Judicial Magistrate of First Class (Excise), Eluru	Crime No. 81/16	Under Investi gation	Sec 447, 427 r/w 34 IPC Section 3(1), (RS), Sec 3(2)(1)(3), Sec 3(2)(5)(A) of SC ST PO Act Punishment for Criminal trespass (447), Mischief causing damages to the amount of fifty rupees, Intentionally insults or intimidation with intend to humiliate a member of SC, ST (SC, ST Act)
59	Judicial Magistrate of First Class (Excise), Eluru	Crime No 162/2015	Under Investi. gation	Sec 353, 332, 379 r/w 34 IPC Assault or Criminal force to deter public servant from discharge of his duty (353), Voluntarily causing hurt to deter public servant from his duty (332), Punishment for Theft (379)
60	Spl. Trail Court for the MP, MLAs Cases, Vijayawada	CC No. 14/2023	Exami nation	Sec. 447, 353, 427, r/w 34 IPC Punishment for criminal trespass (447), Assault of criminal force to deter public servant from discharge of his duty (353), Mischief causing damage to the amount of fifty rupees (427), Acts done by several persons in furtherance of common intention (r/w 34 IPC)
61	Judicial First Class Magistrate, Eluru	Crime No. 37/2016	Under Investig ation	Sec 447, 427, 323, 324 r/w 34 IPC Punishment for Criminal trespass (447), Mishchief causing damages to the amount of rupees fifty rupees (427), Voluntarily causing hurt (323) Voluntarily causing hurt by dangerous weapons (324)
62	Judicial First Class Magistrate, Nuzvidu	Crime No. 103/2015, Musunuru PS	Closed	Sec 332,353,379 r/w 34 IPC Voluntarily causing hurt to deter public servant from his duty(332) Assault or criminal force to deter public servant from discharge of her duty (323)

				Punishment for theft (379), Acts done by several persons in furtherance of common intention (34)
